ఆదివారం వార్త తొలి పేజీ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

23-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 173, పేజీలు : 10+2 వెల : 8.00


అమెరికాలో బియ్యం కొరత అల్లాడుతున్న భారతీయులు 5లో

చెరువులో పడిన బస్సు: 17 మంది దుర్మరణం

## తల నరికారు.. మొండెం వేలాడదీశారు

**మణిపూర్‌లో మరో ఘోరం-ఆలస్యంగా వెలుగు చూసిన విడియో**

**గ్రామంలో భారీబందోబస్తు ఉన్నా ఆగని విధ్వంసాలు, గృహ దహనాలు**

రెండు తెగలమధ్య ఇంకా సంకుల సమరం

మహిళల వివస్త్ర ఘటన కేసులో ఐదో వ్యక్తి అరెస్టు



**ఇంపాల్,జులై 22:** మణిపూర్‌లో గత మేనెల 4వ తేదీ జరిగిన మహిళల నగ్నపెరేడ్‌కు సంబంధించి ఐదో నిందితుడిని పోలీసులు అరెస్టుచేసారు. 19 ఏళ్లయువకుడిని మరొకడిని ఈ సందర్భంగా అదుపులోకి తీసుకుని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. అంతకుముందు నలుగురిని అరెస్టుచేసిన పోలీసులు తాజాగా శనివారం ఐదోవ్యక్తిని కూడా అరెస్టుచేసారు. వీరిని కోర్టుకు హాజరుపరచగా 11 రోజులు రిమాండ్ విధించారు. మేనెలలోనే మరికొన్ని మహిళలపై లైంగిక హింసజరిగినట్లు వెల్లడి అయింది. ముగ్గురు మహిళలను కిడ్నాప్‌చేసి ఇద్దరిని నగ్నంగా ఊరేగించినసంఘటన తర్వాత మణిపూర్ లోని తౌబాల్ జిల్లాలో 45 ఏళ్ల మహిళను కూడా ≫2

బెంగాల్‌లోనూ మణిపూర్ తరహా నగ్న పెరేడ్ 2లో

# రాష్ట్రంలో తగ్గుతున్న పేదరికం

**● నాలుగేళ్లలో 11.7% నుంచి 7.71%కి తగ్గుదల ● సంక్షేమ పథకాలే అందుకు కారణం**

**● జగనన్న సురక్షకు మంచి స్పందన ● 1,26,06,648 గృహాల సర్వేపూర్తి: సిఎం జగన్**



**విజయవాడ, జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో గత నాలుగేళ్లలో పేదరికం శాతం గణనీయంగా తగ్గినట్లు ఏపీ అధికార యంత్రాంగం స్పష్టం చేసింది.ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ అధికార సంస్థ నీతి ఆయోగ్ వెల్లడించింది.నీతి ఆయోగ్ తెలిపిన వివరాలను అనుసరించి అయిదేళ్ల కితం పేదరికం 11.77శాతం ఉంది.ఇప్పుడు 07.71శాతానికి తగ్గింది.అంటే సగానికిపైగా పేదరికం నిర్మూలనం జరిగింది నీతి ఆయోగ్ వివరించింది. సిఎం జగన్ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను పేదరిక నిర్మూలన దిశలోనే చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆ పథకాలు కార్యచరణలోకి తీసుకుని వచ్చే సందర్భంలో వెల్లడించారు.ట్విటరు ఖాతా ఆధారంగా నీతి ఆయోగ్ సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులను అభినందించారు.ప్రతి వర్గానికి కుటుంబానికి మంచి జరగాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మనంఆశిస్తున్నాం, ఆదిశలో మనం ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఇందుకు నీతి ఆయోగ్ సమాచారాన్ని వెల్లడిస్తుందన్నారు. గత నాలుగేళ్లకు పైగా మనం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాల అమలుతో పేద నిర్మూలన సాధ్యమైందన్నారు. ఈ విషయంలో మనం దూరదృష్టితో తీసు కుంటున్న నిర్ణయాలు కారణమన్నారు.మనం సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన ఏ లబ్దిదారునికి సంక్షేమం అందలేదనే మాట రాకూడదనే లక్ష్యంతో గడప, గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుంది.

ప్రజా ప్రతినిధులే నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్తున్నారు.ఇదే సందర్భంలో ప్రజలకు మరింతగా మెరుగైన రీతిలో సంక్షేమాన్ని అందించాలని జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టాం.ఈ కార్యక్రమానికి జగనన్న సురక్షను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.ఈ క్రమంలోనే ఈపథకానికి అనుసరణగా గ్రామ/వార్డు సచివాలయాల దగ్గర ప్రత్యేక జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తూ అవసరమైన ధృవపత్రాలు అందిస్తున్నామన్నారు.సంక్షేమ పథకాలు అందని వారికి వాటిని అందించేందుకు తీసుకుంటున్న చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమన్నారు. జగనన్న సురక్షతో, ప్రజలకు అవసరమైన పథకాలు,ఉపయుక్తమైన సర్టిఫికేట్లకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు ఈ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1,26,06 648 గృహాలు పూర్తి చేయబడ్డాయన్నారు. ఫలితంగా 71,03,658 ధృవీకరణ పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా పొందారు. సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సచివాలయంలోను ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోంది.

ఈ శిబిరాలు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒకవేదికగా పనిచేస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 15,000 శిబిరాలను నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 12,486 క్యాంపులను విజయవంతంగా నిర్వహించారు.ఒకే రోజు ఈ శిబిరాల ద్వారా 3,71,876 సేవలను అందించిన పరిస్థితి ఉంది.జగనన్న సురక్ష ద్వారా ఇవన్నీ మనం సాధిస్తున్న విజయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. జగనన్న ≫2

# 'యువగళం'తో జగన్‌కు చలిజ్వరం

**బాబాయిని చంపి గుండె పోటుగా చిత్రీకరించిన ఘనుడు జగన్**

**పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా**

**పొదిలి బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** యువగళం పాదయాత్ర దెబ్బకు సైకో జగన్‌మోహన్‌రెడ్డికి జ్వరం వచ్చిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో దర్శి రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సొంత బాబాయిని హతమార్చి గుండెపోటుగా చిత్రీకరించిన ఘనుడు జగన్ అని విమర్శించారు.బాబాయి ఆత్మ జగ్‌ను వెంటాడుతుందని చెప్పారు. అమ్మను, చెల్లెలను బయటకు నెట్టిన నీచుడు తన గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు.

అప్పుడెప్పుడో 20 సంవతసరాల క్రితం స్నేహితులతో కలిసి స్విమ్మింగ్ పోతే అదేదో తప్పు అయినట్లు జగన్ మాట్లాడుతున్నారన్నారు. స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ చేయకుండా సినిమా చూస్తారా అని వ్యంగంగా విమర్శించారు. నాపై పర్సనల్ ఎటాక్ చేయాలనుకుంటే నేను రెడి. జగన్ నువ్వు రెడీనా అంటూ ఛాలెంజ్ విసిరారు. జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు.నాలుగేళ్లలో కరెంట్ చార్జీలు 9 సార్లు,బస్సు



శనివారం పొదిలి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

చార్జీలు మూడు సార్లు పెంచి సామాన్యుల నడ్డి విరిచారన్నారు.పెట్రోల్,డీజల్,గ్యాస్ ధరలుసామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. ఇంటి పన్ను,చెత్త పన్ను,వాటర్ బాటల్‌పై పన్ను వేస్తూ ప్రజలను బాదుతున్నాడని విమర్శించారు. రాబోవు రోజుల్లో గాలిపై కూడా పన్ను వేస్తాడని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళకే 6లక్షల పించన్లు తొలగించారన్నారు. భారదేశ చరిత్రలో 100 సంక్షేమ పథకాలను కట్ చేసిన ఘనత సైకో జగన్‌కే దక్కుతుందన్నారు. యువత ఉద్యోగ, ఉపాది అవకా ≫2

## ఆర్టీసి బస్సును ఢీకొన్న లారీ

**కడప-రేణిగుంట జాతీయ రహదారిపై దుర్ఘటన**

**నలుగురు దుర్మరణం, 21 మందికి గాయాలు**



ప్రమాద దృశ్యం

**రాజంపేట అర్బన్, జులై 22 ప్రభాతవార్త :** కడప - రేణిగుంట జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. ప్రమాదంలో బస్సు ఒకవైపు పూర్తిగా దెబ్బతినగా సిమెంట్ తీసుకెళుతున్న కంటైనర్ జాతీయ రహదారిపై బోల్తాపడడంతో 2 గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడుకు సమీపంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో తిరుపతి ≫2



"నాడు,నేడు", "క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకాల ప్రదర్శనలను అభినందిస్తున్న ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

## నాడు, నేడు - క్లీన్ ఆంధ్రకు అంతర్జాతీయ ప్రశంసలు

**ఐక్యరాజ్యసమితి పరిధిలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల మెప్పుదల**

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "నాడు,నేడు" కార్యక్రమానికి అంతర్జాతీయ ప్రశంసలు లభించాయి. పురపాలక శాఖ ఆధ్వర్యంలో నాడు,నేడు పరిధిలో జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అద్భుతంగా ఉందని ఐక్యరాజ్యసమితి పరిధిలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యాలయం న్యూయార్క్‌లో జరుగుతున్న హైలెవల్ పొలిటికల్ ఫోరంలో ఐక్యరాజ్యసమితి స్పెషల్ కన్సల్టెన్టివ్ స్టేటస్ మెంబరు ఉన్నవ షకీన్‌కుమార్ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ≫2



ప్రకాశం బ్యారేజీ వద్ద వరద నీరు

## తెరుచుకున్న 'ప్రకాశం' గేట్లు

**ఎగువనుంచి భారీగా చేరుతున్న వరద**

**విజయవాడ.జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజ్ ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు క్రమంగా వచ్చి చేరుతుంది. దీంతో 10వరకు బ్యారేజీ గేట్లను ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు.ఆనకట్టకు భారీగా నీరు వస్తోన్నందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్నవానలకు వరద వచ్చి ప్రకాశం బ్యారేజీకి చేరుతుంది.ఈ దశలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇరిగేషన్ అధికారులు ఆనకట్ట గేట్లు కొన్ని ఎత్తివేసారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో వానలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణ ఉపనదులు పాలేరు, మున్నేరు, వైరా, కట్టలేరులకు భారీగా వరద చేరుతుంది.దీంతో ఆ నీరు కృష్ణానదికి చేరుతుంది. ప్రస్తుతం ఒక మోస్తరుగా వరద నీరు వచ్చి చేరుతుంది. నది తీర ప్రాంతాల వారిని, లోతట్టు ప్రాంత నివాశితులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ≫2

## ఆలయ నిర్వహణలో టిటిడి దిక్సూచి

**స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాల తరహాలో తిరుమలలో పారిశుద్ధ్యం**

**వారణాసిలో అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి**



టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తులకు దేవాలయాలు పవిత్రంగా ఉండాలని... చక్కటి పరిశుభ్రత పాటించాలని.. భక్తులకు మంచి దర్శనం వసతులు కల్పించడంపై ఆలయాల నిర్వాహకులు మరింత దృష్టి సారించాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో పారిశుధ్యం నిర్వహణ ప్రపంచంలోనే స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాల తరహాలో ఉందన్నారు. ఆలయ నిర్వహణకు సంబంధించి హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానాలు ప్రపంచానికే దిక్సూచిగా నిలుస్తోందని ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడురోజుల పాటు అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనం శనివారం ప్రారంభమైంది. 30దేశాలకు చెందిన వివిధ హిందూ దేవాలయాల నిర్వాహకులు హాజరైన ఈ సదస్సుకు టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయనిర్వాహకుల ధృడ నిశ్చయం, లక్ష్యం, చిత్తశుద్ధి, భక్తిదేవాలయాల పరిపాలన, అభివృద్ధికి ఖచ్చితంగా ఉపయోగపడతాయని అన్నారు.కోట్లాదిమంది భక్తుల హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చ లక్షలాదిమంది భక్తులకు టిటిడి కల్పిస్తున్న వసతులు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు,ఆలయ నిర్వహణకు సంబంధించిన పాలనా వ్యవస్థపై ఇఒ ధర్మారెడ్డి చేసిన అర్ధగంట సమయం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వాహకుల దృష్టిని ఆకర్షించింది.

**భక్తుల సేవలో ప్రపంచంలోనే టిటిడి మొదటిస్థానం:** దేశవిదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న యాత్రికులకు స్వామిదర్శనం, వసతి, తలనీలాలు, లడ్డూల తయారీ తదితర అంశాల్లో టిటిడి ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తోందన్నారు. సమర్థ నిర్వహణ వల్లనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఆలయం పవిత్రంగా ఉండాలని,భక్తులకు మంచి దర్శనం, చక్కటి వసతి కల్పించాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్య, వైద్యం, అన్నదానం, వేదసంస్కృతి పరిరక్షణ చేపట్టాలన్నారు.

టిటిడి ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని వివరించారు. పురాతన ఆలయాల పునరుద్ధరణకు, మత మార్పి డిలను అరికట్టేందుకు ఎస్సీ,ఎస్టీ, బిసి ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్ట్‌ను ప్రారంభించామని ఇఒ తెలిపారు. ఇప్పటి వరకు 170 పురాతన ఆలయాల పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందించామని, 300 ఆలయాల నిర్మాణం పూర్తయిందన్నారు. భక్తులు దాదాపు 900 కోట్ల రూపాయలు శ్రీవాణి ట్రస్టుకు విరాళాలందజేశా రన్నారు. ఇప్పటివరకు 330కోట్ల రూపాయలు ఖర్చుచేశామని ఇఒ వివరించారు. తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ప్రారంభించి, ఇప్పటివరకు 1,600కుపైగా గుండె శస్త్రచికిత్సలు విజయ వంతంగా నిర్వహించామన్నారు. ≫2

సుదీర్ఘకాలం పనిచేసిన మూడో సిఎంగా నవీన్ పట్నాయక్ 5లో

## అజారుద్దీన్‌కు కోర్టుధిక్కరణ నోటీసులు

**సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ**

**హైదరాబాద్, జులై 22 ప్రభాతవార్త :** టీమ్ ఇండియా టెస్ట్ క్రికెట్ మాజీ కెప్టెన్ మహ్మద్ అజహరుద్దిన్‌కు సుప్రీంకోర్టులో శనివారం ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు జారీచేసిన కోర్టు ధిక్కరణ నోటీసులు సవాల్ చేస్తూ అజహరుద్దిన్ దాఖలు చేసిన పిటీషన్ విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఇది కేవలం ధిక్కరణ నోటిసును వ్యతిరేకిస్తూ చేసిన అభ్యర్థన మాత్రమేనని, ఈ దశలో తాము పిటీషన్ విచారణకు స్వీకరించలేమని స్పష్టంచేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే లీగ్ మ్యాచ్‌లో పాల్గొనేందుకు తమను అనుమతించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేన్ 2021లో తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై అప్పట్లో విచారణ జరిపిన న్యాయస్థానం 2021-22 లీగ్ మ్యాచ్‌లకు నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎన్‌డిసిఏ మరో పిటిషన్ దాఖలు చేసింది. హెచ్‌సిఏకు అనుబంధంగా జట్టుగా ఉన్న తమను భవిష్యత్‌లో అన్ని సమావేశాలకు మ్యాచ్‌లకు టోర్నమెంట్‌లకు అనుమతించేలా హెచ్‌సిఏతో పాటు అప్పటి అధ్యక్షుడు అజహరుద్దీన్ బిసిసిఐకి ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించింది. దీనిపై గత ఏడాది విచారణ జరిపిన న్యాయస్థానం నల్లగొండ క్రికెట్ అసో ≫2



శనివారం న్యూఢిల్లీలో రోజ్‌గార్ మేళా కింద అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

# రాష్ట్రంలో తగ్గుతున్న పేదరికం

≫సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు(కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్స్‌క్షన్(భూకొనుగోలు అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్, వివాహ ధృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వరేడాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు.సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు..ఈ క్యాంపుల ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు..ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అందన్నారు. వాలంటీర్లు, గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష గురించి అవగాహన కల్పిస్తారన్నారు. సచివాలయాల వద్ద క్యాంపుల నిర్వహణకు గ్రామ సచివాలయానికి రూ.15వేల చొప్పున పట్టణ ప్రాంతాల్లో క్యాంపులు జరిగేవార్డు చచివాలయానికి రూ.25వేల చొప్పున కలెక్టర్లు విడుదల చేసారు.ఈ నిధులను గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసిందన్నారు.అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చిన విషయాన్ని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ఉద్యోగులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందాలన్నారు.



శనివారం సిమ్లాలో భారీ వర్షాలకు వరద బురదలో చిక్కుకున్న వాహనాలు

# తెలంగాణలో ఆరోగ్య మహిళకు విశేష స్పందన

## 20 వారాల్లో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్

### ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జూలై 22. ప్రభాతవార్త:** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. 20 వారాల్లో రాష్ట్రంలో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలోనే లక్షణాల ఆధారంగా వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గడచిన 20 మంగళవారాల్లో మొత్తం 1,85,492 మంది మహిళలు స్క్రీనింగ్ పూర్తి చేసుకొని సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేయడం జరిగిందన్నారు.

వారానికి సగటు ఓపీ 65 నమోదుకాగా.. క్లినిక్‌కు వచ్చిన 25 శాతం మంది మహిళలకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవం అయిన మార్చి 8న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్స్ ప్రారంభించగా, జూన్ 14 నుంచి మిగతా 9 జిల్లాల్లోని 172 కేంద్రాల్లో ప్రారంభమైంది. మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 272 ఆరోగ్య మహిళా క్లినిక్స్ సేవలందిస్తున్నాయి. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన క్లినిక్స్‌లో పూర్తిగా మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది ఉండి సేవలు అందిస్తారు. 8 రకాల వైద్య పరీక్షలను అందించడం జరుగుతుంది. వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేయడం, వైద్యం అందించడం జరుగుతంది. వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేయడం, వైద్యం అందించడంతోపాటు ఉన్నతస్థాయి వైద్యం అవసరం ఉన్న వారిని సమీపంలోని రిఫెరల్ సెంటర్ అయిన పెద్దాసుపత్రికి తీసుకెళ్లి వైద్యం, సేవలు అందేలా చూస్తున్నారు. మమ్మోగ్రాం, ఆల్ట్రాసౌండ్, కొలనోస్కోపీ, క్రియోథెరపీ, పాప్ స్మిమర్, బయాప్సీ వంటి పరీక్షలు అవసరమైన వారికి చేస్తున్నారు.

మహిళల సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మహిళ క్లినిక్స్ ప్రారంభించామని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్య బారిన పడుతుంటారని అన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకొని ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు చెప్పుకోవడం, ఇష్టం లేక కొందరు వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరు, వ్యయ ప్రయాసలు ఓర్చే పరిస్థితి లేక మరికొందరు ఇబ్బంది పడుతుంటారని అన్నారు.

ఇప్పుడు అలాంటి వారు ఆరోగ్య మహిళా కేంద్రాలలకు వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పొందుతున్నారని మంత్రి తెలిపారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని.. మహిళలందరూ ఆరోగ్య మహిళా క్లినిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు.

# 'ప్రకాశం' గేట్లు

≫అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎక్కడికి అక్కడ వరద ప్రభావంపడే ప్రాంతనివాశితులకు ప్రత్యామ్నయ సహాయకచర్యలను అధికారులు చేపట్టారు. ఇప్పటికైతే పరిస్థితి స్థిరంగా ఉంది.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సామాన్య వానల నుంచి మోస్తరు,భారీ వర్షాలు కురుస్తున్నాయి.విజయవాడతో సహా ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు,ప్రకాశం,ఏలూరు జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. పలు చోట్ల జల్లు వానలే అధికంగా కురుస్తున్నాయి.పలు జిల్లాల్లో అనేక చోట్ల వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షాల వల్ల పంటలకు ఎంతో మేలు జరగుతుందని రైతాంగం భావిస్తోంది.

# నోటీసులు

≫ సియేషన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో 2023 ప్రారంభంలో నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ హైకోర్టులో ధిక్కరణ పిటీషన్ దాఖలుచేసింది. దీంతో ఈ యేడాది ఏప్రిల్‌లో తెలంగాణ హైకోర్టు అజహ రుద్దీన్‌కు కోర్టుధిక్కరణ నోటిసులు జారీచేసింది. దీనిపై జూన్ 23న కోర్టుకు హాజరై తన స్పందన తెలియజేశారు. కోర్టు ఆదేశాలపై తానొక్కడే ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేనని తెలిపారు. సంతృప్తిచెందని హైకోర్టు ఆగస్టు4న మరోసారి కోర్టుకు హాజరు కావాలని నోటిసులుజారీచేసింది.

# అంతర్జాతీయ ప్రశంసలు

≫ప్రభుత్వ మున్సిపల్ శాఖ చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ చెత్త సేకరణ కోసం ఈ ఆటోస్ ఫోటోల ప్రదర్శనను పలువురు సందర్శించి "ఈ ఆటోస్" ద్వారా చెత్త సేకరించడం అందులో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తూ సేకరించడాన్ని వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు అభినందించారు. వైఎస్ జగన్మోహన రెడ్డి మహిళల ఉపాధి కోసం ఈ ఆటోలను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఒక్క రుపాయికే పేదలకు ఇల్లు కాన్సెప్ట్ బాగా నచ్చిందన్నారు. పర్మనెంట్ డిప్లమాటిక్ అకాడమిక్ రిప్రజెంటేటివ్ టు ద యునైటెడ్ నేషన్స్ నూయార్క్ బిల్ గ్రహం ఈ అంశంపై అభినందనలు తెలుపుతూ ఎపిలో చెత్త సేకరణతో పాటు మహిళలకు ఉపాధి కల్పించడం ఎంతో బాగుందన్నారు.ఈఆటోల విధానానికి జర్మన్ గవర్నమెంట్ కౌన్సిల్ ఫర్ సెస్టైనబుల్ డెవలప్మెంట్ ప్రతినిధులు చెత్త సేకరణ పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు."క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకం వల్ల ప్రజలకు మెరుగైన పరిశుభ్రత వాతావరణాన్ని అందిస్తున్నందుకు అభినందించారు.

# ఢీకొన్న లారీ

≫ నుంచి కడపకు వస్తున్న ఆర్‌టిసి బస్సును తిరుపతి వైపు వెళుతున్న సిమెంట్ లారీ ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే రాజంపేట మండలం వెంకటరాజంపేటకు చెందిన కె.శేషాద్రి శేఖర్ (55), ఓబులవారిపల్లె మండలం చిన్నఓరం పాడుకు చెందిన గుండ్రాళ్ల శ్రీనివాసులు(56), కడపకు చెందిన కమాల్‌బాషా(60), చిట్వేలి మండలం దొగ్గలపాడుకు చెందిన అమర్‌నాథ్‌లు మరణించారు. అమర్‌నాథ్ తీవ్ర గాయాలకు గురి కావడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు.

మృతదేహాలను రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అనంతరం సీరియస్‌గా ఉన్న వారిని కడప రిమ్స్, తిరుపతి రుయాకు తరలిం చినట్లు రాజంపేట అర్బన్ ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు తెలిపారు.

# టిటిడి దిక్సూచి

≫ **గొప్ప ధార్మికసంస్థ టిటిడి:**
టిటిడి ఆధ్వర్యంలో 71 ఆలయాలు, 11ట్రస్టులు, 14 ఆస్పత్రులు, 35 విద్యాసంస్థలు, 9 వేద పాఠశాలలు, నాలుగుగోశాలలు, 300 కల్యాణ మండపాలు ,10 ధార్మికసంస్థలు, నాలుగుభాషల్లో ఎస్వీబిసి, అనాధ పిల్లలకోసం బాలమందిరం, రెండు మ్యూజియంలు ఉన్నాయన్నారు. 2000లో శ్రీవారి సేవ ప్రారంభించారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగత్,సమ్మేళనం ఛైర్మన్ ప్రసాద్ మినేష్‌లాడ్, టెంపుల్స్ కనెక్ట్ వ్యవస్థాపకుడు గిరీష్‌కులకర్ణి, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి,ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

చివరగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగత్ కూడా శ్రీవాణి ట్రస్టు నిర్వహణపై టిటిడి ఇఒ ధర్మారెడ్డిని అభినందించారు.

# బెంగాల్‌లోను మణిపూర్ తరహా నగ్న పెరేడ్

**కోల్‌కత్తా, జులై 22:** మణిపూర్ తరహాలోనే ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి చెప్పులతో కొడుతున్న విడియో ఇపుడు బెంగాల్‌ను కుదిపేస్తోంది. ఈ విడియో బిజెపి ఐటిసెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ ట్వీట్‌చేస్తూ ప్రభుత్వంపై విమర్శలుచేసారు. అయితే అధికార టిఎంసి ప్రభుత్వం తిప్పికొట్టింది. ప్రజల దృష్టి మరల్చేందుకే బిజెపి కొత్త నాటకానికి తెరతీసిందని ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లో హింస కొనసాగుతోందని,మాల్దాలో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి దారుణంగా హింసించారని ఆరోపించారు. అక్కడే ఉన్న పోలీసులు చేష్టలుడిగి చూసారే తప్ప కనీసం అడ్డుకోలేదు. జులై 19న ఈ ఘటన జరిగిందని అమిత్ మాలవీయ ట్వీట్‌చేసారు. ఈ ఘటన తన రాష్ట్రంలో జరిగింది కాబట్టే మమతా బెనర్జీ స్పందించలేదని అన్నారు.అమిత్ మాలవీయ ఆరోపణలను రాష్ట్ర మంత్రి శశి పంజా ఖండించారు. మార్కెట్‌లో దొంగతనంచేసారన్న ఆరోపణలపై ఇద్దరుమహిళలపై స్థానికులు దాడిచేసారని చెప్పారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకోవడంతో వారు అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. బిజెపి కావాలనే ఈఘటనపై రాజకీయం చేస్తోందన్నారు. మాల్దాలోని బమన్‌గోలా మార్కెట్‌లో ఈఘటన చోటుచేసుకుంది. దొంగతనంచేసారన్న సాకుతో వారిపై ఈ దాడిజరిగిందని తెలిపారు. ఈఘటనను సుమోటోగా స్వీకరించి దర్యాప్తుచేస్తున్నామని ఈకేసులో ఇప్పటికే ఐదుగురినిఅదుపులోకి తీసుకున్నామనిచెప్పారు. దర్యాప్తుజరుగుతోందని త్వరలో అన్ని అంశాలు వెల్లడిస్తామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆధిర్‌రంజన్‌చౌదరి తీవ్రంగా ఖండాఇంచారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన బిజెపి అభ్యర్థినిని సైతం మణిపూర్‌తరహాలో దుస్తులు విప్పి ఊరేగించారంటూ బిజెపి ఎంపి లాకెట్‌ఛటర్జీ మీడియా మీట్‌లో కన్నీటిపర్యంతం అయ్యారు. ఆమరుసటిరోజే బెంగాల్‌లో ఈసంఘటన జరిగింది.

# మొండెం వేలాడదీశారు

≫వివస్త్రనుచేసి సజీవదహనంచేసినట్లు తేలింది. సోషల్‌మీడియాలో కాలిపోయిన మహిళ మృతదేహం వైరల్ అయింది. మే3వ తేదీనుంచి హింస బయలుదేరిన తర్వాత భారీ ఎత్తున మహిళలపై హింసజరిగినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన నిందితుల్లోప్రధాన నిందితుడుగా భావిస్తున్న దుండగుడి ఇంటిని స్థానికులు దగ్ధంచేసారు.గుజరాత్, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాల్లో మహిళా సంఘాలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలునిర్వహించాయి. ఇదిలా ఉంటే మణిపూర్‌లోనే మరొక వ్యక్తి తలను నరికి మొండెంను వెదరుతో చేసిన కంచెకు వేలాడదీసిన విడియో వెలుగులోకి వచ్చింది. దీనితో ఆప్రాంత స్థానికులు కోపోద్రిక్తులయి ప్రత్యర్థుల ఇళ్లను తగులబెట్టారు. భారీ ఎత్తున పోలీసు బలగాలున్నప్పటికీ తెగలమధ్య నలుగుతున్న వైరం ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. ప్రతిపక్ష నాయకుడు రాజ్యసభ సభ్యుడు కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్ మాట్లాడుతూ మణిపూర్‌ముఖ్యమంత్రిని తొలగించి రాష్ట్రపతి పాలన విధించడం ఒక్కటే మార్గమని వెల్లడించారు. కేరళ సిఎం పినరయి విజయన్ మాట్లాడుతూ మతశక్తుల విద్వేషపూరిత చర్యలే ఈ ఘాతుకానికి తెగబడుతున్నాయని ఆరోపించారు. మణిపూర్‌లో క్రైస్తవులే దాడులకు లోనవుతున్నారని, వారంతా ఇపుడు భయంతో ఇతరప్రాంతాలకు వలసపోతున్నారని పేర్కొన్నారు.

# 'యువగళం'తో జగన్‌కు చలిజ్వరం

≫శాలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కల్తీ విత్తనాలు, పురుగు మందులు,ఎరువుల వల్ల రైతులు ఏటా నష్ట పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజల కన్నీరు తుడిచే భాధ్యత తెలుగుదేశం తీసుకుందన్నారు.మార్కాపురం మాజీ ఎమ్మెల్యే తన ఆరోగ్యం బాగా లేకున్నా మొక్కవోని దీక్షతో యువగళం పాదయాత్రను జయప్రదం చేశారని కొనియాడారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1500 కోట్లతో నారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యే అయిన కేపి నాగార్జునరెడ్డి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తెచ్చేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలుగొండ ప్రాజక్టును పూర్తి చేసి త్రాగు,సాగు నీటి వసతి కల్పిస్తామని హామీనిచ్చారు.

**నయ్యుం గ్యాంగ్ లీడర్ ఎమ్మెల్యే కేపి...**

మార్కాపురంలో దొంగలు పడ్డారని,ఆ దొంగల గ్యాంగ్ పేరు చోటా నయూం గ్యాంగ్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.ఛోటా నయుం గ్యాంగ్ హెడ్ మార్కాపురం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డని తమ్ముడు క్రిష్ణమోహన్‌రెడ్డి,మామ ఉడుముల శ్రీనివాసరెడ్డి,బావమర్ది ఉడుముల అశోక్‌రెడ్డి, పాండురంగారెడ్డిలు గ్యాంగ్ సభ్యులని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్ రాష్ట్రంలోనే అతి పెద్ద భూకుంభకోణానికి పాల్పడిందన్నారు.

మార్కాపురం మెడికల్ కాలేజి చుట్టు ప్రక్కల 378 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేశారన్నారు.దాని విలువ అక్షరాల 800 కోట్లని చెప్పారు.ఈ స్కామ్‌లో జగన్‌కు కూడా వాటా ఉందన్నారు.మెడికల్ కాలేజి అక్కడే వస్తుందని ముందు చోటా నయూం గ్యాంకు ఎలా ఈకైందని ప్రశ్నించారు.దీంతో పాటు రామచంరదాపురంలో 5 ఎకరాలు,పెద్ద యాచవరంలో 45 ఎకరాలు, రాజు పాలెంలో 6 ఎకరాలు, మార్కాపురం పట్టణంలో 11 ఎకరాలు, చింతకుంటలో 105 ఎకరాలు,గజ్జలకొండలో 19 ఎకరాల భూమిని ఈ గ్యాంగ్ కొట్టేసిందన్నారు.ఆఖరికి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి చెందిన భూమిని కాజేశారని విమర్శించారు. మార్కాపురంలో ప్రజలు, వ్యాపారులు జిఎస్టీతో పాటు కుందురు,ఉడుముల ట్యాక్స్ కట్టాలని పేర్కొన్నారు. పొదిలిలో చర్చికి సంబంధించిన స్థలంలో ఉడుముల శ్రీనివాసరెడ్డి ఏకంగా ఆసుపత్రి కట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ జరిపించి ఆ భూమిని పేదలకు పంచుతామని లోకేష్ ప్రకటించారు.

## వారం - వర్జ్యం

**23-7-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పంచమి ఉ.07-32; ఉత్తర సా.04-42
వర్జ్యం తె.01-44 ల 03-27
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు అధికం.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. సహనం అవసరం.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**తుల:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**మకరం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**మీనం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. అకారణంగా ఆందోళన చెందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 984152
2nd Prize Rs.7000/- 22462
3rd Prize Rs.3500/-
01519 43217 52165 59764 59820
76590 79812 83627 90288 91064
4th Prize Rs.200/-
1931 3056 3153 3994 4037 4428 6767
8249 8701 9445
5th Prize Rs.100/-
2171 3461 3505 3761 5645 6945 7424
7850 8285 9827
6th Prize Rs.50/-
0199 1802 2503 3884 6001 7225 8303
0239 1820 2545 3944 6284 7307 8440
0395 1872 2660 4076 6323 7339 8523
0452 1892 2718 4113 6569 7366 9037
0486 1985 2723 4182 6594 7396 9072
0520 2077 3168 4267 6634 7463 9083
0727 2104 3199 4268 6747 7580 9102
1026 2108 3236 4307 6760 7641 9431
1027 2119 3286 4529 6765 7696 9900
1050 2164 3317 4574 6832 7720 9972
1286 2193 3350 4724 6843 7998
1479 2277 3533 5267 7018 8004
1511 2308 3735 5579 7142 8142
1658 2329 3762 5949 7158 8194
1704 2366 3786 5953 7182 8273

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 445399
2nd Prize Rs.7000/- 54593
3rd Prize Rs.3500/-
00527 05148 07346 44594 45466
50892 53234 62743 82853 95852
4th Prize Rs.200/-
1397 2000 2421 3571 4021 4363 6600
7241 8763 9997
5th Prize Rs.100/-
1390 1973 2946 3620 6380 7840 8124
8917 9214 9809
6th Prize Rs.50/-
0112 0853 1964 3847 5662 7177 9048
0136 0870 2070 3916 5748 7270 9073
0143 0983 2236 3997 5822 7400 9158
0220 1188 2291 4074 6289 7639 9186
0346 1231 2543 4142 6424 7660 9248
0360 1264 2977 4573 6425 7791 9400
0395 1382 3053 4609 6519 7964 9529
0421 1452 3265 4796 6583 8002 9860
0477 1557 3287 4811 6603 8029 9865
0482 1599 3417 4951 6739 8152 9885
0553 1714 3427 5060 6817 8186
0581 1718 3442 5313 6989 8454
0591 1802 3483 5368 7042 8843
0685 1803 3561 5556 7062 8897
0728 1805 3636 5605 7095 9047

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 815285
2nd Prize Rs.7000/- 71540
3rd Prize Rs.3500/-
05689 16824 19353 21367 41857
52265 57650 85250 90456 94101
4th Prize Rs.200/-
0325 0783 2424 5736 6020 6977 7549
7713 8206 8543
5th Prize Rs.100/-
2862 3436 4678 4894 5014 5157 5670
7832 7880 9602
6th Prize Rs.50/-
0037 1145 2961 4033 5489 7308 9155
0342 1294 3003 4168 5577 7396 9289
0410 1305 3038 4196 5767 7747 9442
0584 1374 3140 4359 5846 7922 9495
0741 1487 3176 4539 5991 8021 9580
0749 1595 3477 4673 6542 8085 9721
0758 1879 3492 4689 6554 8368 9838
0788 2059 3699 4751 6555 8392 9875
0948 2075 3703 4852 6691 8402 9910
1000 2282 3754 4914 6743 8429 9962
1035 2386 3819 4983 6763 8516
1042 2583 3835 4992 6780 8631
1090 2585 3858 5228 6899 8797
1116 2656 3910 5256 6939 8923
1127 2681 3991 5354 6940 8971

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 132427
2nd Prize Rs.7000/- 18258
3rd Prize Rs.3500/-
07006 15286 16980 20014 23738
45078 49155 78596 84650 89312
4th Prize Rs.200/-
0865 1539 1693 2677 3579 4849 4975
6229 8569 9824
5th Prize Rs.100/-
0627 2393 2527 2687 3180 3248 4357
5514 8048 8936
6th Prize Rs.50/-
0092 2523 4064 5328 6291 7486 8960
0150 2706 4084 5358 6473 7726 9002
0203 2770 4398 5360 6585 7946 9055
0284 2839 4406 5476 6594 7985 9385
0313 3100 4781 5544 6600 8036 9444
0347 3205 4909 5570 6612 8119 9492
0395 3235 4921 5599 6774 8165 9627
0416 3310 4931 5695 6775 8289 9703
1373 3335 4987 5755 6981 8318 9761
1543 3388 5015 5811 7022 8511 9856
1821 3425 5032 5838 7043 8635
1924 3458 5038 5857 7109 8663
2110 3485 5053 6134 7235 8807
2263 3510 5163 6243 7295 8892
2508 3897 5214 6262 7425 8946

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 582256
2nd Prize Rs.7000/- 92974
3rd Prize Rs.3500/-
20632 23934 48431 49621 62180
62730 64909 65562 67256 82085
4th Prize Rs.200/-
0931 1823 2302 2787 4651 4683 4859
8576 9082 9371
5th Prize Rs.100/-
1419 2612 3904 4036 4721 5034 5769
6693 7391 8419
6th Prize Rs.50/-
0046 1837 3617 5285 6198 7911 9010
0270 2010 3639 5300 6221 7981 9034
0403 2018 3742 5319 6383 8050 9100
0496 2161 3922 5329 7028 8074 9222
0527 2402 4092 5331 7036 8191 9249
0604 2466 4169 5358 7265 8253 9341
0731 2674 4188 5417 7274 8336 9375
0774 2733 4296 5688 7293 8380 9377
0791 2735 4331 5689 7330 8659 9683
1032 2800 4384 5751 7408 8716 9903
1202 2935 4396 5871 7477 8732
1382 3007 4489 5944 7494 8891
1391 3187 5010 6151 7528 8951
1713 3313 5036 6165 7835 8986
1821 3337 5220 6181 7854 8993

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 356214
2nd Prize Rs.7000/- 90961
3rd Prize Rs.3500/-
01419 10820 15899 21821 45180
47816 50991 67745 73664 94389
4th Prize Rs.200/-
0430 2186 2680 3585 3751 3807 3854
4262 6399 9341
5th Prize Rs.100/-
0120 1341 1943 3072 3486 3583 3592
4302 7381 8457
6th Prize Rs.50/-
0047 1785 2814 4168 6030 6998 8658
0370 1798 2846 4486 6056 7075 8675
0394 1811 2893 4611 6228 7081 8831
0472 1864 3061 4672 6307 7245 8975
0585 1865 3122 4826 6367 7357 9239
0780 1912 3152 5029 6376 7459 9240
0996 2053 3182 5110 6426 7466 9508
1111 2212 3358 5197 6445 7502 9636
1125 2259 3446 5384 6600 7511 9775
1128 2355 3532 5565 6740 7636 9908
1379 2358 3620 5737 6763 8056
1383 2415 3801 5740 6883 8084
1550 2418 3815 5838 6919 8314
1552 2627 3887 5958 6920 8368
1696 2634 4038 6029 6966 8502

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 999183
2nd Prize Rs.7000/- 36515
3rd Prize Rs.3500/-
18155 30372 35532 58505 72077
74984 84483 90004 90641 93939
4th Prize Rs.200/-
2128 3443 3668 3779 3832 6100 6666
6989 7094 8823
5th Prize Rs.100/-
0508 0900 1000 1349 2202 2716 3203
3487 6902 7407
6th Prize Rs.50/-
0064 1217 3177 4309 5814 7199 9178
0149 1374 3280 4329 5830 7341 9244
0177 1455 3360 4330 5862 7564 9277
0187 1569 3467 4551 6510 7830 9286
0307 1585 3598 4661 6533 7919 9326
0356 1715 3726 4688 6606 7925 9342
0390 1787 3778 4732 6608 8331 9512
0428 1826 3871 4769 6636 8353 9613
0562 1847 3894 5067 6652 8367 9916
0738 2097 3944 5167 6661 8403 9997
0754 2196 4181 5268 6774 8640
0836 2506 4189 5306 6987 8646
0879 2518 4254 5347 7050 9069
1068 2773 4295 5676 7123 9089
1211 2929 4308 5749 7145 9124

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 781977
2nd Prize Rs.7000/- 96900
3rd Prize Rs.3500/-
04195 18877 19345 34010 51991
55975 60890 70489 86609 96687
4th Prize Rs.200/-
0471 2649 2959 3125 4268 4310 4830
5007 5779 7613
5th Prize Rs.100/-
1334 1764 2008 2414 3909 5627 7067
8229 9712 9908
6th Prize Rs.50/-
0020 1716 3668 5106 6335 7717 8779
0276 1737 3735 5151 6357 7735 9320
0282 1768 3819 5174 6556 7845 9478
0291 1933 3832 5232 6831 7856 9543
0699 2112 3846 5241 7019 7931 9598
0749 2194 3897 5295 7124 8057 9650
0811 2638 3984 5652 7405 8090 9790
0875 2821 4013 5764 7437 8182 9836
1031 2879 4204 5784 7486 8203 9862
1089 2971 4308 5789 7495 8357 9922
1149 3072 4462 5920 7498 8360
1347 3227 4546 6039 7595 8490
1437 3382 4721 6041 7626 8643
1602 3469 4825 6086 7695 8705
1678 3517 4902 6328 7700 8741

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 237435
2nd Prize Rs.7000/- 26594
3rd Prize Rs.3500/-
02218 16642 19857 25283 29701
46859 50444 51067 52003 82748
4th Prize Rs.200/-
0633 2036 3136 3152 3498 4292 5050
8529 8679 9429
5th Prize Rs.100/-
0170 1227 2859 4238 5828 5873 6412
7163 8257 8907
6th Prize Rs.50/-
0185 1758 2983 4327 6352 7433 8943
0214 1957 2996 4419 6356 7570 8952
0258 2033 3195 4621 6410 7632 9156
0276 2064 3287 4738 6718 7660 9158
0358 2074 3462 4775 6730 7667 9185
0576 2120 3500 4817 6756 7856 9222
0641 2227 3544 5018 6863 7861 9314
0648 2293 3583 5038 6949 7896 9431
0652 2318 3732 5230 7135 7958 9698
0766 2363 3747 5343 7154 8028 9788
0781 2428 3777 5613 7274 8118
0938 2477 3894 5618 7297 8296
1034 2506 3945 5950 7304 8448
1098 2806 4142 6000 7345 8694
1579 2964 4242 6325 7366 8915

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 945594
2nd Prize Rs.7000/- 57215
3rd Prize Rs.3500/-
13658 30441 32286 34262 36730
45077 68706 74398 87552 93406
4th Prize Rs.200/-
2100 2222 2904 3488 4121 4729 6022
7181 8687 8724
5th Prize Rs.100/-
0034 0116 0337 1822 3424 4127 6797
7099 7405 9143
6th Prize Rs.50/-
0013 2304 3263 4769 6056 8073 9182
0093 2346 3472 4785 6255 8126 9231
0505 2375 3492 4792 6334 8258 9239
0592 2406 3532 4795 6387 8265 9343
0865 2451 3567 5219 6396 8390 9484
0902 2468 3673 5230 6498 8448 9519
0972 2483 3685 5236 6751 8601 9590
1203 2510 3770 5271 6904 8608 9728
1260 2554 3989 5294 7251 8624 9742
1490 2665 4049 5533 7366 8649 9879
1639 2674 4065 5563 7427 8760
1643 2797 4228 5643 7729 8791
1756 2810 4297 5826 7892 8912
1772 3155 4319 5899 7928 9134
2011 3224 4737 5976 7939 9153

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 816340
2nd Prize Rs.7000/- 38944
3rd Prize Rs.3500/-
16979 27414 38640 49807 51805
62433 62691 73239 84585 95707
4th Prize Rs.200/-
1030 2640 2923 5292 6991 7048 7405
7521 9189 9663
5th Prize Rs.100/-
0687 3118 3247 3517 3897 4161 6046
6723 6814 7283
6th Prize Rs.50/-
0044 1192 2730 4406 5398 6642 8794
0095 1242 2775 4464 5402 6748 8869
0221 1450 2794 4493 5428 6752 8904
0250 1609 2857 4511 5460 6822 9002
0327 1844 3082 4651 5761 7389 9064
0361 1880 3157 4935 6084 7399 9256
0448 1906 3178 5035 6180 7431 9406
0557 1971 3321 5045 6294 7483 9768
0570 2000 3644 5058 6295 7520 9808
0647 2045 3689 5110 6345 7708 9875
0760 2153 3781 5116 6366 8071
0851 2347 3865 5195 6405 8200
0890 2427 3881 5262 6538 8368
0984 2449 4188 5265 6596 8571
1121 2633 4221 5396 6612 8594

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 126823
2nd Prize Rs.7000/- 59969
3rd Prize Rs.3500/-
15216 26227 37476 37872 48688
59351 61615 72493 83120 94558
4th Prize Rs.200/-
0591 0849 0950 2622 4298 5616 6025
6475 9148 9647
5th Prize Rs.100/-
0713 1058 1698 1792 5643 6601 7501
8275 9671 9979
6th Prize Rs.50/-
0059 1479 3061 4645 6325 7278 8784
0174 1493 3099 4759 6350 7664 9121
0247 1503 3131 4876 6359 7716 9290
0314 1540 3248 4986 6483 7756 9407
0328 1707 3502 5006 6499 7808 9536
0415 1757 3507 5075 6503 8143 9576
0486 1930 3599 5283 6508 8330 9680
0497 2287 3609 5527 6512 8361 9751
0538 2296 3668 5553 6543 8387 9757
0776 2306 3767 5634 6636 8430 9996
0814 2308 3900 5683 6693 8455
1041 2329 3940 5763 6729 8501
1140 2332 3983 5884 6802 8512
1337 2404 4436 5946 6819 8541
1423 2423 4557 6306 6841 8565

# కలియుగ దైవానికి శ్రీకాళహస్తి కూరగాయలు



పూడి గ్రామంలో గోఆధారిత వ్యవసాయంతో పండించిన సొరకాయలు

## గోఆధారిత వ్యవసాయం

**తొట్టంబేడు, జులై 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిదివ్యక్షేత్రం వ్యవసాయ క్షేత్రంగా రాణిస్తుంది. ఈ నేపథ్యంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి ఇక్కడ జీవనది స్వర్ణ ముఖి తీరాన గోఆధారితంగా పండించిన కూరగాయలను అందిస్తున్నారు. మూడేళ్లుగా శ్రీకాళహస్తికి సమీపంలోని పూడి గ్రామంలో ఇద్దరు రైతులు జలంగంభాస్కర్‌నాయుడు, జలగంశ్యాంలు తమకున్న 30ఎకరాల్లో పండించిన సొరకాయలు, గుమ్మడి, దోస తదితరులు గోఆధారిత వ్యవసాయం సాగిస్తూ సొరకాయ, దోసకాయ, గుమ్మడికాయలను పండిస్తున్నారు. అయితే వారు పండించిన పంటలను స్థానికంగా విక్రయించుకుంటున్నారు. గో ఆధారిత ఎరువులతో పండించిన పంటలు రుచికరంగా ఉంటున్నాయని బాగా గిరాకి ఉంది.

**కలియుగ దేవుని భక్తులకు కూరగాయలు:**
శ్రీకాళహస్తికి సమీపంలోని తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో పండిస్తున్న గోఆధారిత కూరగాయలను మొదటి సారి తిరుమలేశుని దర్శనానికి వచ్చే భక్తులకు అందిస్తున్న ఉచిత భోజనంలో అందించనున్నారు. తిరుమలేశుని సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఉపయోగించే కూరగాయలను ప్రస్తుతం సుమారు 300 కిలో మీటర్ల దూరంలోని చెన్నై పరిసరాల్లోంచి తెప్పిస్తున్నారు. ఈ సందర్భంగా 'గోఆధారిత కూరగాయలను పండిస్తున్న'ఇద్దరు రైతులు జలగం భాస్కర్‌నాయుడు, జలగంశ్యాంలు వారి పొలంలో గో ఆధారిత మార్గంలో పండించేందుకు టిటిడి నిర్వాహకులు ఇఒ ధర్మారెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ వైవి సుబ్బారెడ్డిలు చర్చించారు. నెలకు పది టన్నుల కూరగాయలు సరఫరా చేయాలని కోరారు. అందుకు దాతలు సహకరిస్తారని వివరించారు. ఈ నేపథ్యంలో పూడి గ్రామ రైతులు అంగీకరించారు. 30ఎకరాలలో దోస, గుమ్మడి, సొర కాయలను పండించారు.

**మొదటి పంట సమర్పణ:**
టిటిడితో చేసుకున్న ఒప్పందం మేరకు 'గోఆధారిత పంటగా' పండించిన కూరగాయలను రైతులు మొదటి సారి శనివారం వెంకటేశ్వరస్వామికి ఇష్టమైన రోజు తరలించారు. ప్రస్తుతం వాడుతున్న కూరగాయలు ఎరువులు, మందులతో పండించినవి. కానీ పూడిరైతులు గోఆధారితంతో పండించారు. ఇందులోఎలాంటి విషపదార్థాల్లేవు. రాబోవు రోజుల్లో తిరుమలేశుని భక్తులకు అందిస్తున్న భోజనంలో గో ఆదారిత పంటలనే ఉపయోగించాలని ఇందుకు రైతులను ప్రోత్సహించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు సమాచారం. ఇక రైతులకుకూడా వరి, వేరుశేనగ పంటలు పండించి పొందే లాభంకన్నా ఎక్కువగానే వస్తుందని తెలిసింది. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ తొలిసారిగా పండించిన కూరగాయాలను దేవదేవుడైన వెంకటేశ్వరునికి పంపిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ రైతులను పలువురు అభినందించారు.

# ప్రయోగానికి సిద్ధమైన పిఎస్ఎల్‌వి సి-56

## పిఐఎఫ్ నుంచి లాంచ్ ప్యాడ్‌కు తరలిన రాకెట్



**శ్రీహరికోట (తడ), జులై 22 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో మరో రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ నెల 30న ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి సి-56ను ప్రయోగ వేదికకు తరలించారు. షార్‌లో నూతనంగా నిర్మించిన పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) భవనం నుంచి మొదటి ప్రయోగ వేదికకు రాకెట్‌ను తీసుకొచ్చారు. ప్రస్తుతం ఫస్ట్ లాంచ్ ప్యాడ్ మీద నాలుగు దశల పిఎస్ఎల్‌వి సిద్ధంగా ఉంది. దీని పైభాగాన ఏడు సింగపూర్ ఉపగ్రహాలను అమర్చి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇది పక్కా కమర్షియల్ ప్రయోగం. అటు సింగపూర్ శాస్త్రవేత్తలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోటలోనే ఉండి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తు న్నారు. డిఎస్-ఎస్ఎఆర్ ప్రధాన ఉపగ్రహం కాగా, మరో మూడు ఉపగ్రహాలు, ఇంకో మూడు నానో ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోని 535 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. సింగపూర్ దేశానికి సంబంధించిన అంతరిక్ష కక్ష్యను చేరుకోవడానికి అనుకూలమైన సమయం ఉదయం పూట కావడంతో రాకెట్ ప్రయోగాన్ని ఉదయం 6.30 గంటలకు జరపనున్నారు.

TIRUPATI SMART CITY CORPORATION LIMITED
TIRUPATI (A.P)
e-TENDER NOTICE
Ref. Number: TSCCL/NIT/65
Dated: 22-07-2023

NOTICE INVITING TENDER

Tirupati Smart City Corporation Limited, Tirupati Invites Online bids from interested and eligible bidders to participatte for e-procurement vide IFB No.01/23-24/Smart Ciry/ To Dated: 22-07-2023. Bidders are advised to visit e-procurement market place at https://tender.apeprocurement.gov.in from 27-07-2023 to download the tender document and detailed Instructions. For any assistance regarding participation in the e-tender contact, Superintending Engineer, e-mail: tscctirupati@gmail.com. The duly completed documents have to submit tender on online and the only be considered.
All other details including any extension, clarifications, amendments, corrigendum, addendum etc., will be uploaded on the above mentioned website only and shall not be published in any other sources.
The TSCCL reserves the right to accept or reject any or all Tender offeres in part or full without assiging any reasons thereof.
Sd/- Smt.D.Haritha., I.A.S.,
Managing Director, Tirupati Smart City Corporation Limited, Tirupati

### అభివృద్ధిని చూసే తెలంగాణ ప్రజలు
## బిఆర్ఎస్‌కు ఓటేస్తారు
### తెలంగాణ ఎమ్మెల్యే చంద్రపటేల్

**తిరుమల, జులై 22 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు బిఆర్ఎస్‌కు ఓట్లేస్తారని ఎమ్మెల్యే చంద్రపటేల్ తెలిపారు. తెలంగాణా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చామన్నారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు.

# శనీశ్వరుని అభిషేకాలతో కిక్కిరిసిన ఆలయం

## ప్రత్యేక అలంకరణలో అభయవెంకటేశ్వరస్వామి



**శ్రీకాళహస్తి, జులై 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామ స్మరణతో పునీతమైంది. అంతేకాకశనివారం కావటంతో శనీశ్వరుని ఆలయంవద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసారు. శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళకళ లాడింది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు శనీశ్వరాభిషేకాలు 89 జరిగినట్లు సమాచారం. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 63 మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 20, రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు జరిగినట్లు ఆలయాధికారులు తెలిపారు. నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి పూజలకు, అభిషేకాలకు విశేష స్పందన వస్తుండగా ఇక్కడకువ స్తున్న భక్తులు దళారుల చేత మోసపోతున్నారు. కార్‌పార్కింగ్ వద్దనే విచ్చల విడిగా వ్యాపారం సాగుతుంది, గేట్ల వద్ద నే దళారులు దోచుకుంటుంటే పట్టించుకునే దిక్కులేదు. ఓ వైపు దళారులు మరో వైపు లాడ్జిల యజమానులు 'ప్యాకేజిలు' ఖరారుచేసుకొని దోచుకుంటుంటే 'మనోడేకదా'అనే విధంగా పాలకులు మారారు. సుమారు ఏడాదిగా శ్రీకాళహస్తీశ్వరాలయం ఇన్‌చార్జి ఇఒ పాలనలో సాగుతుంటే పాలకులు పట్టించుకోవటం లేదంటే ఇందులో ఆంతర్యమేమిటో ముక్కంటీశునికే ఎరుక.

దక్షిణ భారత దేశంలో ఎక్కడా శనీశ్వరునికి విగ్రహం లేదు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహంఉంది. ఇక్కడ ప్రతి శనివారం శనీశ్వరునికి షోడషాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి శనీశ్వరునికి షోడషాభిషేకాలు జరిపారు. ముఖ్యంగా తైలాభిషేకంను భక్తులు విశేషంగా నిర్వహించుకుంటున్నారు. కాగా ఇక్కడ వెలసిన అభయవెంకటేశ్వరుని ప్రాభవం పెరుగుతుంది. ఇక్కడ పూజారులు నిర్వహిస్తున్న ప్రత్యేక ఆలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. అయితే ఇక్కడ అభిషేకాల సందర్భంగా భక్తులుకూర్చొని తిలకించటానికి తగినంత స్థలం లేదు. ఆలయాధికారులు ఈ అసౌకర్యాన్ని గుర్తించి ప్రత్యామ్నాయం చేపట్టాల్సి ఉంది.

### శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి
## జస్టిస్ శ్యామ్‌సుందర్



**తిరుమల, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శ్యామ్‌సుందర్ శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జిల్లా అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

## వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖామంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



శనివారం రాయచోటిలో జరిగిన సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

**రాయచోటి, జులై 22 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని స్పందన హాలులో శనివారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా సమక్షా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదట గత సమావేశంలో వివిధ అంశాల్లో పేర్కొన్న సమస్యలపై శాఖాపరంగా తీసుకొన్న చర్యలు, గృహ నిర్మాణం, నాడు నేడు, ఐసిడిఎస్, వ్యవసాయ అనుబంధశాఖలు, వైద్యఆరోగ్యం, ఆరోగ్యశ్రీ, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిలో భాగంగా జగనన్న శాశ్వత భూ రక్షా పథకం, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించనున్నారు.

**సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేద్దాం :**
జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ప్రారంభంలో కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో 2022 మే మరియు నవంబరు మాసంలో రెండు సార్లు జిల్లా సమీక్షా సమావేశాలు జరిగాయని, ప్రస్తుతం ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన మూడవ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరుగుతోందన్నారు. జిల్లాలో ఎంపితో పాటు అందరూ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్ అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సమావేశంలో ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తీసుకున్న చర్యలు కార్యాచరణ నివేదికను సభ్యులకు అందజేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో అందరం కృషి చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత, ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయ కర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పి. ద్వారకానాథ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మేడా మల్లిఖార్జున రెడ్డి, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, భాస్కర్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల వేగవంతానికి
### అన్ని నియోజకవర్గాల్లో
## సమీక్షలు
### ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



**విజయనగరం, జులై 22 ప్రభాతవార :** రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అన్ని నియోజకవర్గాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవేంతం చేసేందుకు, ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నియోజకవర్గాలపై సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో విజయనగరం నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతున్నామని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజలు ముంగిటలోకే పాలన అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా ఎమ్మెల్యేల ద్వారా సమస్యలు తెలుసుకుని, వాటిని జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడు తున్నామని తెలిపారు.

# రూ.28 కోట్లు విలువైన కాఫీ పిక్కలు కొనుగోలు

## జిసిసి ఛైర్మన్ శోభ స్వాతిరాణి



జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ శోభస్వాతిరాణి

**రాజవొమ్మంగి, జులై 22, ప్రభాతవార్త:** ఈఏడాది జిసిసి ద్వారా రూ.28 కోట్లు విలువైన వెయ్యి టన్నుల కాఫీ పిక్కలను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని జిసిసి ఛైర్మన్ శోభస్వాతిరాణి అన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే నిర్మించనున్న జిసిసి పెట్రోల్ బంక్ స్థలాన్ని ఆమె పరిశీలించారు. మండల వైఎస్సార్సీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతిలు ఛైర్మన్ స్వాతిరాణి, సొసైటీ డైరెక్టర్ తెల్లం చిన్నాలరావులను శాలువాలు కప్పి సత్కరించారు. ఈప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధికి విశేషకృషి చేస్తున్నారని, మంత్రి, ఛైర్మన్ ఇలా గిరిజనులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చారన్నారు. మండల లెవిల్ సివిల్ సప్లయిస్ స్టాక్ గోడౌన్‌కు భవనం, రాజవొమ్మంగిలో గ్యాస్ గోడౌన్‌ను ఏర్పాటు చేయించాలని కోరారు. అనంతరం రాజవొమ్మంగిలో జిసిసి సూపర్‌బజార్‌ను పరిశీలించారు. జిసిసి ఉత్పత్తుల బోర్డు ఏర్పాటు, జిసిసి వస్తువులుల్లో కెమికల్ వినియోగించరని అవగాహన కల్పించాలని సేల్స్ ఉమెన్ మాతయ్యమ్మకు సూచించారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈప్రభుత్వంలో 500 మంది జిసిసి ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. 200 మందికి కారుణ్యనియామకాలు ద్వారా భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాఫీ పిక్కలు కిలో రూ.180లు ఉండగా ప్రస్తుతం కిలో రూ.285లు వంతున కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ సేల్స్‌మెన్ల జీతాలు కూడా రూ.12వేలు నుండి రూ.23 వేలకు పెరుగుదల జరిగిందన్నారు. కాఫీ పిక్కలు పౌడర్ చేయడానికి బెంగుళూరు పంపించడం జరిగేదన్నారు. ఇప్పుడు కొయ్యూరు మండలం డౌనూరులో పౌడర్ యూనిట్ ప్రారంబించడానికి రూ.5కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసారన్నారు. విశాఖ బీమిలి సమీపంలో కోల్డ్ స్టోరేజ్ గోడౌన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బుట్టాయిగూడెంలో పెట్రోల్ బంక్, కారం పౌడర్ తయారీ యూనిట్‌ను ప్రారంబించడం జరుగుతుందన్నారు. మారేడుమిల్లి నుండి 10 వేల కొండచీపుర్లును మార్కెట్‌కు జిసిసి ద్వారా తరలించామన్నారు. జిసిసి రూ.500 కోట్లు టర్నోవర్ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ తెల్లం చిన్నారావు, జిసిసి డియం. పార్వతీశ్వరరావు, మేనేజర్ విజయలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, శింగిరెడ్డి రవి, వీరమళ్ళ చిన్న, జిసిసి ఉద్యోగులు ఆర్.శ్రీనివాసరావు, గౌరమ్మ, కలింకోట బుచ్చిరాజు, మాతయ్యమ్మ, వీరభద్రరావు, జెడ్డంగి ఎస్ఐ సత్తిబాబు పాల్గొన్నారు.

## సామాన్యభక్తులు మరింతగా తిరుమలకు రండి !

### రానున్న రెండునెలల రూ.300 దర్శన టిక్కెట్లు అదనపు కోటా 25న విడుదల

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేశవిదేశాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజు రోజుకూ అనూహ్యంగా పెరిగిపోతుండటంతో అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సామాన్యభక్తులకు దర్శనం టిక్కెట్లను మరిన్ని విడుదల చేస్తున్నారు. రోజువారీగా 90వేల మంది వరకు భక్తులకు గోవిందుని దర్శనం చేయి స్తుండగా ఇందులో రోజువారీగా 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 30వేలు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు 15వేలు, సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు 25వేలు, ఆర్జిత సేవలు, వర్చువల్ సేవలు, వృద్ధులు, దివ్యాంగులు, విఐపి బ్రేక్ దర్శనాలు మొత్తం మరో పదివేల వరకు టిక్కెట్లు విడుదల చేస్తుండటంతో సామాన్యభక్తులు మరింతమంది ఎలాంటి టోకెన్లు లేకుండా 40వేల మంది వరకు నేరుగా తిరుమలకు చేరుకుని సాధా రణ సర్వదర్శనంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండి దర్శనంచేసుకుంటు న్నారు.

భారత ప్రభుత్వం
రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మరియు హైవేల మంత్రిత్వశాఖ
బహిరంగ ప్రకటన

Rc.No.G1A/1598/2021 తేదీ:20.07.2023

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (NTR జిల్లా) కి.మీ. 255.414 నుండి కి.మీ. 257.277 వరకు నాగ్‌పూర్-విజయవాడ కారిడార్ క్రింద 163G గ్రీన్‌ఫీల్డ్ ఎలైన్‌మెంట్ యొక్క ఖమ్మం-విజయవాడ సెక్షన్ యొక్క NH చట్టం, 1956 నాలుగు రహదారుల యొక్క సెక్షన్ 3-G క్రింద జారీ చేయబడినది.)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NTR జిల్లాలో (జిల్లా కలెక్టర్ కార్యాలయం, NTR జిల్లా) (ఖమ్మం-విజయవాడ సెక్షన్) కి.మీ. 255.414 నుండి కి.మీ. 257.277 వరకు NH 163G యొక్క (నాలుగు రహదారుల వెడల్పు చేయుట వగైరా నిర్మాణం కొరకు గెజిట్ ఆఫ్ ఇండియా అసాధారణ పార్ట్-II సెక్షన్ 3, సబ్ సెక్షన్- (ii) 29.07.2022 తేదీ, ప్రచురింపబడిన S.O.No.3364 (E) ప్రకటన ప్రకారం నేషనల్ హైవేల చట్టం 1956, యొక్క సెక్షన్ 3D క్రింద అన్ని ఆటంకాలు తొలగి భారత కేంద్ర ప్రభుత్వానికి దాఖలైన కట్టడాలు మరియు చెట్లు వగైరాలతో కలిపి షెడ్యూల్‌లో పేర్కొన్న భూములు.
అటువంటి సదరు భూములపై ఆసక్తి కలిగి వున్న వ్యక్తులందరూ ఒరిజినల్ డాక్యుమెంట్లతో మరియు పట్టాదారు పాస్ పుస్తకాలు/టైటిల్ డీడ్స్ లేదా వారి భూములకు సంబంధించిన ఏ ఇతర డాక్యుమెంట్ల భూసంబంధిత ఆమోదింపబడిన ప్లాన్‌లు, పన్ను అసెస్‌మెంట్‌లు, పన్ను రశీదులు వగైరా జిరాక్స్ కాపీలతో ఏజెంట్ ద్వారా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా లేదా స్వయంగా హాజరుకావలసినదిగా కోరడమైనది. మరియు ఆ భూమిలో ఏమైనా కట్టడాలు వుంటే వాటి స్వభావం, వ్యక్తపరుస్తూ, NTR జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు (భూసేకరణ) అధీకృత అథారిటీ ఎదుట ఆ భూములపై మీ ఆసక్తి వ్యక్తపరుస్తూ దిగువ పేర్కొన్న నం.5, 6, & 7 కాలమ్‌లలో చూపిన తేదీలలో సదరు భూములపై వారి ఆసక్తి స్వభావాన్ని తెలియపరచవలసినదిగా కోరడమైనది..

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NTR జిల్లాలో 255.414 కి.మీ. నుండి 257.277 కి.మీ. వరకు వ్యాప్తి చెందిన భూభాగంలో NH -163G పరిధిలో కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి యొక్క సంక్షిప్త వివరణ

| క్ర. నం. | జిల్లా పేరు | మండలం పేరు | గ్రామం పేరు | ప్రదేశం | తేదీ | సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | NTR | గంపల గూడెం | తునికిపాడు | పింగళి వెంకయ్య మీటింగ్‌హాల్, కలెక్టరేట్ కార్యాలయం, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ | 25.07.2023 | 10:30 AM |

| క్రమ సంఖ్య | సర్వే/ ప్లాట్ నంబర్ | భూమి రకం | భూమి యొక్క స్వభావం | ఏరియా (చదరపు మీటర్లలో) | భూ యజమాని పేరు/ ఆసక్తిగల వ్యక్తులు | కట్టడాల సమాచారం |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1 | 116/1B | పట్టా | మెట్ట | 4208.731 | పాటిబండ్ల కుమారి | సుబాబుల్ పంట వున్న చెట్ల సంఖ్య: 1950 |
| 2 | 116/2A 2 | పట్టా | మెట్ట | 930.777 | పుతుంబాక హనుమంత రావు | సుబాబుల్ పంట వున్న పొలం చెట్ల సంఖ్య: 420 |
| | | | మెట్ట | 849.839 | వినుకొండ హైమావతి | లేవు |
| 3 | 115/2 | పట్టా | మెట్ట | 3399.359 | ముచింతల అనసూర్య | లేవు |
| | | | మెట్ట | 3156.548 | వాసిరెడ్డి అరుణ | లేవు |
| 4 | 119/1B | పట్టా | మెట్ట | 687.965 | ముచింతల కృష్ణ | లేవు |
| | | | మెట్ట | 3116.079 | ముచింతల నరసింహారావు | లేవు |
| | | | మెట్ట | 2063.897 | ధరనికోట నాగేశ్వరరావు | లేవు |
| | | | మెట్ట | 1821.085 | బత్తినేని కృష్ణ | లేవు |
| | | | మెట్ట | 1294.994 | ముచింతల వెంకటేశ్వర్లు | లేవు |
| 5 | 119/3B | పట్టా | మెట్ట | 80.937 | బోగినబోయిన వీరాస్వామి | లేవు |
| 6 | 120/1B | పట్టా | మెట్ట | 242.811 | చంద్రగిరి శ్రీలక్ష్మి | లేవు |
| 7 | 120/2B | పట్టా | మెట్ట | 80.937 | మర్రి శ్రీనివాస్‌రావు | లేవు |
| | | | మెట్ట | 566.559 | ఆంగడల బసవ నారాయణ | లేవు |
| 8 | 121/2B | పట్టా | మెట్ట | 526.091 | జోనెబోయిన రామకృష్ణ | లేవు |
| 9 | 155/2 | పట్టా | మెట్ట | 242.811 | చిర్ర కుమారి | లేవు |
| | | | మెట్ట | 1618.743 | చిర్ర రామకృష్ణ | లేవు |
| | | | మెట్ట | 1821.085 | చిర్ర రుక్మిణి | వేప చెట్టు-1 |
| | | | మెట్ట | 3237.485 | చిర్ర రామలక్ష్మి | లేవు |
| | | | మెట్ట | 364.217 | చిర్ర రమాదేవి | లేవు |
| 10 | 156/2 | పట్టా | మెట్ట | 283.279 | చిర్ర రుక్మిణి | లేవు |
| | | | మెట్ట | 1294.994 | చిర్ర రామకృష్ణ | లేవు |
| | | | మెట్ట | 566.559 | చిర్ర కుమారి | లేవు |
| 11 | 176/1C 2 | పట్టా | మెట్ట | 283.279 | సూర్యదేవర ద్వారక | లేవు |
| 12 | 176/2B | పట్టా | మెట్ట | 3965.919 | సూర్యదేవర వీరభద్రం | లేవు |
| | మొత్తం: | | | 36704.98 | | |

[F. No. NHAI/PIU-Kmm/K-V/DPA/LA/3a (2)/2019/3D]
రాజేష్ గుప్త
డైరెక్టర్

దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.పలు రాష్ట్రాల్లో నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దేశంలో మూడోవంతు భాగంగా సాధారణ వర్షపాతం ఉండగా,34 ప్రదేశాల్లో తక్కువ వానలు పడ్డాయి.ఇక 32శాతం భూ భాగంలో అసాధారణ స్థాయిలో వర్షపాతం నమోదైంది. మధ్య భారతదేశంలో వచ్చేనాలుగు రోజులు భారీవర్షాలు కురియనుండగా, పశ్చిమ భారతదేశంలోని కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలు, గుజరాత్‌లలో వచ్చే నాలుగు రోజుల్లో భారీనుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి.దక్షిణ భారతదేశం, ఈశాన్య భారతదేశంలో భారీవర్షాలు,తూర్పు భారతదేశంలో భారీనుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. అలాగే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ఉరుములు,మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది.ప్రధానంగా ఆసిఫాబాద్,మంచిర్యాల,భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే వీలుంది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి.ఎపిలోని ఉమ్మడిపశ్చిమగోదావరి,తూర్పుగోదావరి,విజయనగరం,శ్రీకాకుళం,విశాఖపట్నం, కృష్ణా, నెల్లూరు తదితర జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 26వ తేదీవరకూ కొన్నిప్రాంతాల్లో భారీవర్షాలు, మరికొన్ని చోట్ల ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలో నెల రోజుల వర్షం ఒక్క రోజే గురువారం 34.5 మిలీన మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది.మరోపక్క బంగాళాఖాతంలో అల్పపీడనం,నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో కుండపోతగా వర్షాలు పడుతున్నాయి.తెలంగాణలో లోతట్టు ప్రాంతాలు,కాలనీలు,ఇళ్లు జలదిగ్బంధంలోకొట్టుమిట్టాడుతుండగా, పలుచోట్ల ఇళ్లు కూలిపోయాయి. బస్టాండ్లు,దుకాణాలు, పాఠశాలలు, ఆసుపత్రి ఆవరణలు చెరువులను తలపిస్తున్నాయి.

# భారీ వర్షాలతో జల దిగ్బంధం

**సిహెచ్ వి వి రఘుబాబు**

దేశంలో కొన్ని రాష్ట్రాల్లో భారీ వర్షపాతం కొనసాగుతుంటే, మరి కొన్నిచోట్ల అసాధారణ స్థాయిలో పొడి వాతావరణం నెలకొంది. ఉత్తర, నైరుతి ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతుంటే, దక్షిణ ప్రాంతంలో పొడి వాతావరణం నెలకొన్నాయి. తెలంగాణలో పూర్తిగాను, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలతోపాటు, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. తెలంగాణలో జూన్ నెలలో 51 శాతం వర్షపాతం లోటు ఉంటే అది ఈ వారంలో కురిసిన వర్షాలతో సాధారణ వర్షపాతాన్ని మించి ఎక్కువ నమోదైంది. అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం జూన్ నుండి ఇప్పటికీ 24 శాతం లోటుతోనే ఉంది. ఇక రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, త్రిపుర, తదితర రాష్ట్రాలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశాతీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాలోని పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.దీనికి తగినట్లుగా ఈ నెల 24వ తేదీన వాయువ్యం, దానిని ఆనుకునిఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడం ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమార్థ గోళంలో సంభవించే భౌగోళిక పరిణామాలు అతి చురుగ్గా ఉండటం, వాటికి రుతుపవనాలు తోడవ్వడంతో ఉత్తరాదిని భారీవర్షాలు ముంచెత్తుతున్నాయి. ఉత్తర భారత దేశంలో కుండపోత వర్షాలు కొనసాగుతుండటంతో ఇప్పటి వరకూ దాదాపు 120మంది మరణించారు. గతవారం వర్షం ప్రారంభమైనప్పటి నుండి హిమాచల్‌ప్రదేశ్‌లోనే దాదాపు 82 మంది ప్రాణాలు కోల్పోగా, 92మంది గాయపడ్డారు. కుండపోత వర్షాల కారణంగా రాష్ట్రంలో 79 ఇళ్లు ధ్వంసం కాగా, మరో 333ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరదల కారణంగా రాష్ట్రానికి దాదాపు 1,050కోట్ల రూపాయల మేరనష్టం వాటిల్లింది. పంజాబ్, హర్యానాలలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కారణంగా 20 మంది ప్రాణాలుకోల్పోయారు. ఈ రాష్ట్రాలను వర్షాలు అతలాకుతలం చేవాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తీవ్రత తగ్గుముఖం పట్టినా, పలు ప్రాంతాలు ఇంకా వరదలోనే ఉన్నాయి. పొరుగునే ఉన్న ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటంతో 9మంది యాత్రికులు మరణించగా, 13 మంది గాయడ్డారు. వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశా తీరంలో ఏర్పడిన అల్పపీడనం వచ్చే రెండు రోజుల్లో ఒడిశాలోని పశ్చిమ, వాయువ్య దిశగా కదలనుంది.ఈనెల 24వ తేదీన వాయువ్యం,దానిని ఆనుకుని ఉన్నన పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడం ఏర్పడే అవకాశం ఉంది. ఉత్తర భారత దేశంలో వర్ష బీభత్సం



కొనసాగుతోంది. పలురాష్ట్రాల్లోనభారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగ ఉత్తరాఖండ్ గంగోత్రి-యమునోత్రి నేషనల్ హైవేపై భారీగా కొండచరియలు విరిగి పడుతున్నాయి. దీంతో జాతీయ రహదారి మూతపడింది. మనేరి, మెల్గుగాడ్, సయాంజ్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రమాదరకంగ ఉంది. మరోవైపు యమునానదీ ప్రవాహం నిలకడగా ప్రమాదరకరస్థాయికి ఎగువనే కొనసాగుతోంది.ఢిల్లీలో దాదాపు 26వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఢిల్లీలో యమునానది 205.55 మీటర్ల ప్రమాద స్థాయిని అధిగమించి నదిఒడ్డున ఉన్న పలు లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. నీటి మట్టం ప్రమాదరకంగా 207.49 మీటర్ల మార్కును తాకింది. ఇది 1978లో నమోదైన అత్యధిక రికార్డును అధిగమించింది. మరోవైపు ఆగ్రాలో యమునా నది 45ఏళ్ల తొలిసారి తాజ్‌మహల్ గోడలను తాకింది. ఈ కట్టడం చుట్టుపక్కల ఉన్న తోటలు పూర్తిగా నీట మునిగాయి. ముంబాయిలో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. మహారాష్ట్ర, కర్ణాటక లోని బెళగావిలో భారీ వర్షాల కారణంగా ఆనకట్టలు వేగంగా నిండుతున్నాయి. ముఖ్యంగా కృష్ణానది, దాని ఉపనదుల్లో భారీగా నీరు చేరుతోంది. కర్ణాటకలోని ఉడిపి, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ జిల్లాల్లో ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. అస్సాంలో పలు నదులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయి.భూటాన్ నుండి ఈ రాష్ట్రంలోని బక్సా, బార్పేట జిల్లాల నుండి ప్రవహించే బెకి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక జూన్ నుండి ఈ నెల రెండో వారం వరకూ 51 శాతం లోటు వర్షపాతం నెలకొన్న తెలంగాణలో వారం రోజుల్లోఎడతెరిపిలేని వర్షాలతో దాన్ని అధికమించి సాధారణం కంటే ఎక్కువనమోదైంది. వర్షాకాలం ప్రారంభమైన జూన్ నుండి ఇప్పటి వరకూ 282.9 మిల్లీమీటర్ల సాధరణ వర్షపాతానికిగాను 20 శాతం ఎక్కువగా 349 మల్లీ మీటర్లు నమోదైంది. అయితే రాష్ట్రంలోని ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం 21 శాతం చొప్పున స్వల్పలోటు నెలకొంది. రాష్ట్రంలోనే సంగారెడ్డి,మెదక్, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే అత్యధికంగా 70నుండి 82 శాతం వర్షపాతం నమోదైంది. కాగా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జన జీవనం అస్తవ్యస్థం అయింది. రాష్ట్ర వ్యాప్తంగా వాగులు, వంకలు ఉరకలెత్తి ప్రవహిస్తుండగా, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో పలు గ్రామాలను వాగులు చుట్టుముట్టాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు, ఛత్తీస్‌గఢ్‌లో పడుతున్న వానలతో రాష్ట్రంలోని ఏజెన్సీ గ్రామాల్లో మారుమూలలగా ఉన్న కొండ వాగులు విరుచుకు పడుతున్నాయి. దీంతో గిరిజన ప్రాంతాలు బాహ్య ప్రపంచానికి దూరమయ్యాయి. హైదరాబాద్‌తో సహా వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మురుగు నీటి కాల్వలు సైతం పొంగిపొర్లుతూ జనావాసాలను ముంచెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇక్కట్ల గురవుతున్నారు. వివిధ చోట్ల పలు ఇళ్లు కూలిపోయాయి. వరద తాకిడికి రోడ్లు కల్వర్టులు, వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో పలు జిల్లాల్లోని సాధారణ ప్రాంతాలతో పాటు, ఏజెన్సీ ఏరియాలకు సంబంధాలు కట్ అయ్యాయి. రాష్ట్రంలోని పలు చోట్ల ఇళ్లు కూలాయి. చెట్లు, విద్యుత్ స్థంభాలు పడిపోవడంతో కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక హైదరాబాద్‌లో అయితే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో అన్ని శాఖలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటికే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి. 40 మంది బృందం సిద్ధంగా ఉంచారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 426 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, 157 స్టాటిక్ టీంలను ఏర్పాటు చేయడంతో పాటు, నగరంలో ఉన్న 339 నీటి నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాల్లో 21.8 నుండి 52.6 శాతం వరకూ లోటు వర్షపాతం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ఇప్పటి వరకూ 207.4 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికిగాను 157.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. ప్రధానంగా రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో 52.6 శాతం, విశాఖపట్నంలో 28.4 శాతం, కాకినాడలో 24.4 శాతం, కోనసీమలో 40.1 శాతం, పశ్చిమ గోదావరిలో 40.7 శాతం, ఎన్టీఆర్‌లో 27.3 శాతం, పల్నాడులో 25.5 శాతం, నెల్లూరులో 47.8 శాతం, కర్నూలులో 21 శాతం, నంద్యాలలో 21.8 శాతం, అనంతపురంలో 24.1 శాతం, సత్యసాయిలో 33.2 శాతం, వైఎస్సార్‌లో 48.5 శాతం, అన్నమయ్యలో 45.4 శాతం, చిత్తూరు జిల్లాలో 23.6 శాతం చొప్పున లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో సాధారణ వర్షపాతం రికార్డయింది. ●

---

మణిపూర్

# సిగ్గు..సిగ్గు!

**ఎ.వి.వి ప్రసాద్**

తెగల మధ్య రగులుతున్న సెగలు మానవత్వానికే తలవంపులు తెస్తున్నాయి. అటు కుకీ, ఇటు మైతీ. ఈ రెండు తెగల సంకుల సమరంలో మణిపూర్ మండిపోతోంది. అయినా దేశమంతా చోద్యంచూస్తోంది. కొందరు వ్యక్తులు ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడమేమిటి? అసలు పరిస్థితి అంత వరకు రానివ్వడమేమిటి? దాదాపు మూడు నెలలుగా పరిస్థితులు ఎంతో క్షీణించినా, ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నా ఏవో మీడియా ప్రకటనలు చేయడం మినహా ఎవరు పట్టించుకొంటున్నారు? నిజానికి మైతీ తెగవారు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. వారిని గిరిజనుల్లో చేర్చే అంశం పరిశీలించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంతో గత మే నెలలో ఒక్కసారిగా జాతుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. అవి గాలివానలా మారి ఒకరినొకరు చంపుకొనడాలు, ఒకరి ఇల్లు మరొకరు తగలబెట్టడాలు దాకా వెళ్లాయి. అత్యాచారాలు మితిమీరిపోయాయి. మొత్తం రాష్ట్రమంతా అగ్నిగుండంలా మారింది. ఇంతవరకు వచ్చినా, ప్రభుత్వాలు పరిష్కారం కనుగొనలేకపోతున్నాయి. గత బుధవారం (19 జులై) వెలుగులోకి వచ్చిన ఓ విడియో అగ్నిలో మరింత ఆజ్యం పోసింది. ఆ విడియోలో కనిపించిన దృశ్యాలు నిజంగానే అమానుషం.జాతి మొత్తం సిగ్గుపడే దృశ్యాలవి. మణిపూర్‌లోని కాంగ్‌పోక్‌పీ అనే జిల్లాలో జరిగిన ఆ సంఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఆలస్యానికి కారణం ప్రజలకి ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడం. ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మూడు నెలలుగా కొనసాగుతున్న జాతుల ఘర్షణలో ఎన్నెన్నో అమానవీయ ఘటనలు. మెజారిటీ మైతీలకు, మైనారిటీలైన కుకీ, నాగా, మరికొన్ని జాతులకు మధ్య అవిచ్ఛిన్నంగా ఘర్షణలు చెలరేగడానికి కారణాలు చాలా ఉన్నా, ప్రధానంగా చెప్పవలసింది ఆ తీర్పునే. హైకోర్టు ఇచ్చిన తీర్పును కొందరు వక్రీకరించడంతో గిరిజన తెగల్లో ఆగ్రహజ్వాలలు పెల్లుబికాయి. కాంగ్‌పోక్‌పీ జిల్లాలో రెండు తెగల మధ్య మే3వ తేదీన రగిలిన హింస క్రమంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. ఒక తెగవారు మరోతెగపై నిర్దాక్షిణ్యంగా దాడులు జరిపారు.ముఖ్యంగా మహిళలు, పిల్లలు లక్ష్యంగా ఆ దాడులను కొనసాగించడంతో అది కొద్దిరోజుల్లోనే రాష్ట్రమంతా వ్యాపించింది. బిప.యనోమ్ అనే గ్రామంలోని కొందరు గిరిజనులు వలసపోతుండగా ఓ పెద్దగుంపు ఆ గ్రామంలోకి ప్రవేశించి ఇళ్లను దగ్ధం చేయడం అప్పట్లో తీవ్ర సంచలనం కలిగించింది. కనీసం అప్పుడైనా రాష్ట్రప్రభుత్వం తగినజాగ్రత్తలు తీసుకొని ఉంటే హింసాకాండ ఇంత తీవ్రరూపం దాల్చేది కాదు.ఓఇద్దరు, ముగ్గురు ఆ ఘటనల్లో మరణించారు కూడా. ఒక తెగవారు మరోతెగకు చెందిన కొందరు మహిళలపై అత్యాచారాలు జరిపి ఆ ఊరేగింపు జరపడం అప్పట్లో బయట ప్రపంచానికి తెలియలేదు. ఇంటర్నెట్‌పై విధించిన నిషేధం ఎత్తివేయడంతో ఆ విడియో ఇప్పుడు వెలుగులోకి వచ్చి ఆ దారుణాలను బహిర్గతంచేసింది. ఇది ఒకచిన్నవిడియో మాత్రమే. దాన్నిబట్టి చూస్తే గత మూడు నెలలుగా ఇంకెన్ని ఘోరాలు జరుగుతున్నాయో అర్థమవుతుంది. కుకీలతో సమానంగా మైతీలకు గిరిజన హోదా ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదేమో! అనిపిస్తుంది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ హింసాత్మక ఘటనలపై నిర్లక్ష్యంగా మాట్లాడడం, 'అటువంటి ఘటనలు మామూలే' అన్నట్లుగా వ్యాఖ్యానించడం మరింతగా అశాంతి పెరగడానికి కారణమవుతోందని చెప్పవచ్చు. ఆదివాసీ యువతులు ప్రాణరక్షణ కోసం పారిపోతుండగా పోలీసులే వారిని మరోవర్గం వారికి పట్టుకొని అప్పగించారనే ఆరోపణలు కూడా అతిదారుణం.ఇటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాతనైనా ముఖ్యమంత్రి తగిన విధంగా స్పందించకపోవడం చూస్తే మణిపూర్‌లో అసలు ప్రభుత్వమన్నది ఉన్నదా?అనే సందేహంకూడా కలుగుతుంది.అసలు మణిపూర్‌లో ఏంజరుగుతోంది? అనే ప్రశ్నకు సరైనసమాధానమే అందడం లేదు. నిజంగా రెండు తెగలమధ్య పోరాటమేనా? లేక అంతకంటె రాజకీయం ఏదైనానడుస్తున్నదా? అనేసందేహం కూడా కలుగుతుంది. ఆదివాసీల భూములను హస్తగతం చేసుకొనడానికి రాజకీయ నేతలే ఇటువంటి అశాంతి వాతావరణం సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏదైతేనేం! సాధారణ గిరిజనులు అత్యాచారాలకు గురవుతున్నారు.ప్రాణాలు కోల్పోతున్నారన్నది మాత్రంనిజం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లుతెరచి ఈ దారుణ మారణ కాండను ఆపవలసి ఉంది. సమస్యకు మందువేయకుండా సైనికులను పంపితే మాత్రంప్రయోజనం ఏం ఉంటుంది. మరికొన్ని ప్రాణాలు గాలిలో కలవడంతప్ప! మొదట రెండుతెగల మధ్యపోరుగా మొదలైనా,తర్వాత మతం రంగు కూడా పులుముకొంటోంది. ఒకవర్గం ప్రార్థనా మందిరాలు ధ్వంసంకావడం చూస్తే, వాటివెనుకచాలా రాజకీయంనడుస్తున్నదనే అభిప్రాయమే కలుగుతుంది. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలపై సుప్రీంకోర్టు తక్షణమేస్పందిస్తూ కేసును సుమోటోగా స్వీకరించి 'మీరు తగినచర్యలు తీసుకొంటారా,లేక మమ్మల్నే రంగంలోకి దిగమంటారా' అని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించింది.ప్రధాని మోడీకూడా దోషులను కఠినంగా శిక్షిస్తామంటూ ప్రకటన చేశారు. విపక్షాలు కూడా పార్లమెంటులో ధ్వజమెత్తాయి. ఇప్పుడు దేశంలోనే కాదు, ప్రపంచం అందరిదృష్టి కూడా మణిపూర్ పైనే ఉంది. 2003నాటి హింసాకాండలో 120మంది మరణిస్తే,ఇప్పుడు 200దాటారు.అందుకే అటుకుకీ, ఇటుమైతీలు ఇద్దరికి న్యాయం జరిగేలా కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవలసిఉంది.ఇప్పటికేచాలాఆలస్యమైంది.ఇంకా ఆలస్యంచేస్తే మణిపూర్‌లో మంటలే మిగులుతాయి.ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే ఏప్రభుత్వానికి ఇది మంచిదికాదన్నది గ్రహించాలి. ●



హింసాకాండ

---

బ్రిటన్

# రిషి గ్రాఫ్‌కు ఉప ఎన్నికలు బ్రేక్!

**గన్ని మోహన్**

బ్రిటన్‌లోని మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండుస్థానాలు లేబర్‌పార్టీ విజయం సాధించుకోవడంతో అధికారంలోని కన్సర్వేటివ్‌లకు కొంత ఝలక్ ఇచ్చినట్లయింది. ప్రజల్లో అధికారంలో ఉన్న టోరీపార్టీపట్ల విశ్వాసం సన్నగిల్లుతోందా? ఇదే విజయాలు వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటుఎన్నికల్లో కన్సర్వేటివ్ ఓటుబ్యాంకుపై ప్రభావం పడుతుందా అన్నది ఇపుడు అధికార పార్టీలో నలుగుతున్న చర్చ. ఒకవిధంగా చెప్పాలంటే ప్రధాని రిషిసునక్‌కు ఇదొక తలనొప్పి సమస్యేనని చెప్పాలి.రాజకీయంగా బలపడాలంటే సునక్ పార్టీ ఓటుబ్యాంకును ముందు పరిరక్షించుకోవాలి. మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడంద్వారా కన్సర్వేటివ్స్‌కు తిరుగులేదని చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపైనే ఉంది. ఇప్పటికే ముగ్గురుప్రధానులు మారి అస్తవ్యస్త రాజకీయ వ్యవస్థతో నడుస్తున్న బ్రిటన్‌లో ప్రధానిగా రిషి సునక్ వచ్చినప్పటినుంచి ఆర్థిక సుస్థిరత, రాజకీయ సుస్థిరత ఏర్పడుతుందని అందరూ భావించారు. అందుకు తగినట్లుగానే సునక్ తన శక్తిమేరకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బ్రెగ్జిట్ తర్వాత స్వతంత్ర బ్రిటన్‌కు సొంత ఆర్థికవ్యవస్థ, విదేశాలతోను, అటు యూరోప్‌తోను కొత్తసంబంధాలు పటిష్టం చేసుకోవడం, పెట్టుబడులు,వాణిజ్యపరంగానే కాకుండా కొత్త దౌత్యబంధాలు పెంచుకోవాల్సిన గురుతరబాధ్యత పడింది. డేవిడ్ కామెరూన్, థెరిస్సామే, ఆతర్వాత బోరిస్ జాన్సన్ తర్వాతమరలా లిజ్‌ట్రస్‌లు ప్రధానులుగా పనిచేసారు. రాజకీయ అనిశ్చితితో కొనసాగిన బ్రిటన్‌లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ ఇపుడు తనసమర్థతను చాటిచెప్పే సమయంవచ్చింది. తనదైన సంస్కరణలతో వచ్చే ఎన్నికలకు బాటలువేయాలి. అందుకోసంఇప్పటి నుంచే పనిచేయాల్సిన తరుణంలో ఈఉప ఎన్నికలు కొత్త సునక్ ప్రతిష్టను దెబ్బతీసాయనే చెప్పాలి. మూడింట మూడుకూడా ఇతర పక్షాలకుపోకుండా బోరిస్ జాన్సన్‌సీటును కైవసంచేసుకుని టోరీపార్టీ కొంత వైట్ వాష్‌నుంచి నిలదొక్కుకోగలిగింది.ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ముఖ్యంగా బోరిస్‌జాన్సన్ రాజీనామాచేసిన ఉక్స్‌బ్రిడ్స్ స్థానం. ప్రతిపక్ష లేబర్ అభ్యర్థి గెలవాలంటే 7.5శాతంఓట్లు సాధించాలి. అయితే తనపార్టీకి 15 శాతం ఓట్లు లభించడంతో టోరీ అభ్యర్థిగెలిచారు. అదే సమయంలో లేబర్‌పార్టీ సెల్బీ ఐన్‌స్టీ స్థానాన్ని 23.7శాతం ఓట్లతో చేజిక్కించుకుంది. గతంలో కన్సర్వేటివ్స్ చేతిలో ఉన్న ఈ స్థానం ఇపుడు లేబర్‌పార్టీకి వెళ్లిపోయింది. గతంలో జరిగిన ఉపఎన్నికల్లో లేబర్ పార్టీ గెలిచిన సందర్భాలు లేవు. అటువంటిది ఈసారి లేబర్‌పార్టీ అభ్యర్థి గెలిచారు. ఇక సోమర్టన్ అండ్ ఫ్రోమ్ స్థానంలో లిబరల్ డెమొక్రాట్లు 29శాతం ఓట్లు సాధించి గెలిచారు.ఈ ఎన్నికలను బట్టిచూస్తే కన్సర్వేటివ్‌పార్టీకి మిశ్రమ ఫలితాలు వచ్చినట్లే భావించాలి. ఇప్పటివరకూ జరిగిన ఉపఎన్నికల్లో నార్త్ షాప్‌షైర్, టివర్టన్,హోనిటన్ స్థానాల్లో జరిగిన ఉపఎన్నికల్లో కూడా లిబరల్ డెమొక్రాట్లు గెలుపొంది తమ పట్టునిలుపుకున్నారు. ఈ ఉపఎన్నికతో ప్రధాన ప్రతిపక్షం లేబర్ పార్టీకి అధికారపక్షం స్థానం ఇచ్చినట్లయింది. ఇదే టోరీ ఎంపిలు జీర్ణించుకోలేకపోతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇదే తీరు కొనసాగితే అధికార కన్సర్వేటివ్స్‌కు మరింత కష్టకాలం ఎదురవుతుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.అదే సమయంలో ప్రధానిగా రిషిసునక్‌కు సైతం గట్టిపోటీ ఎదురవుతుంది. అంతేకాకుండా ఓటుబ్యాంకును పరిరక్షించుకోవడం సునక్‌కు అతిపెద్ద సవాలుగా మారుతుంది. తాజాగా ఉపఎన్నికల్లో స్థానిక సమస్యలే ప్రభావంచూపించాయి. లండన్‌మేయర్ సాదిక్‌ఖాన్ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలే దోహదంచేసాయి. మేయర్ తన ప్రతిపాదనల్లో లండన్‌లోని తక్కువ ఉద్గారాల జోన్‌పరిధిని రాజధాని ఔటర్‌వరకూ విస్తరించడం వంటివి కన్సర్వేటివ్స్‌కు మేలుచేసాయి. ఇక సెల్బీ, సోమర్టన్ ఎన్నికల్లో సోమర్టన్‌లో 30శాతం కన్సర్వేటివ్‌పార్టీకి ఓటుబ్యాంకు గండిపడింది. సెల్బీలో అయితే 26 పాయింట్ల తేడా కనిపిస్తోంది. అయితే అంతమాత్రాన టోరీపార్టీకి కష్టకాలం ఉంటుందని చెప్పలేమని కూడా రాజకీయ నిపుణులు చెపుతున్నారు. వాస్తవానికి గత రెండేళ్లలోజరిగిన ఉప ఎన్నికల్లో ఓటర్లు కన్సర్వేటివ్స్ పట్ల అసంతృప్తితో ఉన్నారు. అందువల్లనే ప్రతిపక్షం వైపు మొగ్గుచూపించారు. స్థానిక సమస్యలే ఈ ఉప ఎన్నికల్లో కీలకం అయినట్లు చెప్పాలి.ఉక్స్‌బ్రిడ్, సెల్బీ స్థానాల్లో లిబరల్ డెమొక్రాట్ ఓట్లు భారీగా తగ్గాయి. సోమర్టన్‌లో లేబర్‌పార్టీ ఐదోస్థానానికి పడిపోవడం కన్సర్వేటివ్స్‌కు కొంత కలిసొచ్చింది.ఉక్స్‌బ్రిడ్జ్‌లో లేబర్ అభ్యర్థి సర్‌కౌఐర్ స్టార్మర్ ఎన్నికల వ్యూహం పని చేయలేదనే చెప్పాలి.ఇక లిబరల్ డెమొక్రాట్లకుమాత్రం నాలుగో ఉపఎన్నిక కూడా తమకే దక్కడంతో పార్టీ చీఫ్ సర్ ఎడ్ డేవీ సంతోషంతో ఉన్నారు. అయితే జాతీయ ఎన్నికల్లో మాత్రం లేబర్‌పార్టీ భారీస్థాయిలో ఎంపిలను దక్కించుకుంటున్నది. లిబరల్ డెమొక్రాట్లకు ఆశించినంతగా ఓటుబ్యాంకు పెరగడంలేదు. మొత్తం ఉపఎన్నికల్లో ఒకే ఒక్కస్థానం గెలుచుకోవడంతో టోరీ నాయకుడికి ఇపుడు కొత్తవ్యూహాలుఅవసరమయ్యాయి. పౌరసేవలు సతమతం, ఆర్థికవృద్ధిలో మందగమనం, జీవన ప్రమాణాలు పడిపోవడంవంటి వాటిని రిషి సునక్ సమర్థవంతంగా ఎదుర్కొనాల్సి ఉంటుంది. సంస్కరణలు, కొత్త విధానాలతో ప్రజలను ఆకట్టుకోగలుగుతామని టోరీ నేతలు భావించడం కూడా కొంత కష్టమే అయినప్పటికీ సంక్షేమ తాయిలాలు అమలు చేయకపోతే బ్రిటన్‌లోకూడా కన్సర్వేటివ్స్‌కు వచ్చే ఎన్నికల్లో కొంత కష్టకాలం తప్పదన్నది నిర్వివాదాంశం. తన అద్వితీయ ఆర్థిక సంస్కరణలతోను, కొవిడ్ ప్యాకేజిలతోను పేరుతెచ్చుకున్న రిషిసునక్ ఈ గ్రేస్ పీరియడ్‌ను దాటుకుని రావాలి. పార్టీగేట్ కుంభకోణంతో రాజీనామా చేసిన బోరిస్ వల్ల కన్సర్వేటివ్స్‌కు వచ్చిన అపప్రదను తొలగించే బాధ్యత కూడా రిషిసునక్ దేనని నిష్కర్షగా చెప్పాల్సిందే. ●



రిషిసునక్

---

# అసైన్డ్ చట్ట సవరణ సమంజసమేనా?

**బొల్లిముంత సాంబశివరావు**

వైసీపీ ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు చేసి భూముల లబ్ధిదారులకు అన్ని చట్టబద్ధత కలిగిన హక్కులు కల్పిస్తామని, దీనివలన భూముల క్రయవిక్రయాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని మంత్రివర్గ అవసరానికి అసైన్డ్‌దారులు భూములు అమ్ముకోవచ్చని పేర్కొంది. చట్ట సవరణ పేదలకు ఉపకారమా లేక అపకారమా! చట్టబద్ధత కల్పించడం అసైన్డ్ భూములు అమ్ముకోవడానికా, అసలు అసైన్డ్ చట్టం ఏమి చెబుతున్నది అన్నది మరోసారి చూద్దాం.ఆంధ్రప్రదేశ్‌లోని పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో పోరాటం ద్వారా బంజరు భూములు ఆక్రమించుకుని సాగుచేశారు. పట్టాల కోసం మిలిటెంట్ ఆందోళన చేశారు. ఇంకా దేశంలోని అనేక ప్రాంతాల్లో భూ పోరాటాలు ముందుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఆందోళనల ఫలితంగా,వారి స్వాధీనంలో ఉన్న భూములకు మరికొన్ని ప్రభుత్వ భూములకు, ప్రభుత్వం డిఫాపట్టాలు ఇవ్వడం జరిగింది.వీటినే అసైన్డ్‌పట్టా భూములంటారు. పట్టాలు ఇచ్చిన పాలకులు, భూముల సేద్యానికి కావాల్సిన ఆర్థిక సహాయం, నీటిపారుదల సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో సేద్యానికి ఆర్థిక వనరులు లేని పేదలు వాటిని సాగు చేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో కుటుంబ అవసరాల కోసం కొందరు లోపాయికారిగా వారి పట్టాలను భూస్వాముల, పెత్తందార్లకి ఇచ్చి,వారిచ్చిన డబ్బులు తీసుకుని భూములు కోల్పోయారు. ఆ విధంగా 25లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనాయి. అన్యాక్రాంతమైన భూములు అత్యధికం భూస్వాముల, సంపన్న వర్గాల చేతుల్లోకి వెళ్లగా, కొద్దిమంది పేద రైతులు కూడా కష్టపడి కూడబెట్టుకొన్న డబ్బులలో భూములు పొందటం జరిగింది. పేదల అసైన్డ్ భూములు కోల్పోవటంపై పాలకులపై తీవ్ర విమర్శలు చెలరేగడంతో పాటు కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వాన సాగిన నక్సల్‌బరి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటాల ప్రభావంతో పేదల భూ పోరాటాలు తిరిగి ఉధృతం కావడంతో భయపడి 9/1977 అసైన్డ్ చట్టాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం జరిగింది. ఈ చట్టంప్రకారం అసైన్డ్ భూములు అమ్మటం, కొనడంనేరం. భూమి అన్యాక్రాంతమైతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి భూమికోల్పోయిన వానికి ఇవ్వాలి లేదా ఆ అవకాశం లేకపోతే అర్హత కలిగిన మరో వ్యక్తికి ఇవ్వాలి. కాని ఈ చట్టం అలంకారప్రాయంగానే ఉండిపోయింది. అన్యాక్రాంత భూముల స్వాధీనం చేసుకోవడంలో పాలకులు విఫలమయ్యారు. పాలకులు చట్టాన్ని నీరుగార్చే విధా నాలు అనుసరించారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని అసైన్డ్ భూములను సంపన్న వర్గాలకు కట్టపెట్టడానికి సిద్ధమయ్యారు. 2004 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్‌పార్టీ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. పేదలకు మిగులు భూములు పంచుతానని చెప్పి రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పంపిణీ యోగ్యమైన భూ వివరాల సేకరణ కోసం కోనేరు రంగారావు నేతృత్వంలో భూ కమి షన్‌వేశారు. పంపిణీ యోగ్యమైన భూముల వివరాలతో కమిషన్ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టి పేదల భూములను స్వాధీనం చేసుకునేందుకు 2005లో 9/77 అసైన్డ్ చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. చట్టంలోని సెక్షన్ నాలుగులో సవరణలు చేశారు. అసైన్డ్ భూములు ఆక్రమించుకొన్న వారు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ఉద్యానవనాలు నిర్మించుకుంటే, ఈ సవరణ వాటిని రెగ్యులర్ చేస్తుంది. పేదల భూములు అన్యాక్రాంతమైతే, ఆ భూములను తిరిగి లబ్ధిదారులకు ఇవ్వాలన్నదాన్ని ఈ సవరణ నిరాకరిస్తుంది. తన ఇష్టమైన పద్ధతుల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని వినియోగించవచ్చని సవరణ పేర్కొంది. 2014 లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అసైన్డ్ భూముల క్రయవిక్రయాలకు చట్టంలో సవరణలు ప్రతిపాదించినా ఆచరణలో మిన్నకుండిపోయారు. ఎపిలో 63,19,184 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు తెలుపుతున్నాయి. ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా చేసేందుకు చేసిన 9/77 అసైన్డ్ చట్టానికి ప్రతిపాదించిన సవరణలు 12.7.23న జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. చట్టసవరణ ద్వారా 20 సంవత్సరాలుగా అసైన్డ్ భూమి కలిగిన ఒరిజనల్ దరఖాస్తు దారునికి లేదా అతని వారసులకు మాత్రమే భూమిపై చట్టబద్ధ హక్కులు లభిస్తాయి. ఈ సవరణ సుదీర్ఘ కాలంగా అసైన్డ్ భూముల



క్రయవిక్రయాలకు ఉన్న అడ్డును తొలగించింది. 1954 నుండి 1977 వరకు, ఆ తర్వాత ఇటువంటి భూములతోపాటు చుక్కల భూములకు సంబంధించి కూడా ఈ సవరణ వర్తింప చేశారు. క్రయవిక్రయాలకు చట్టంలో అవకాశం లేనప్పుడే పెద్ద ఎత్తున భూములు అన్యాక్రాతమైనాయి. నేటి వ్యవసాయ సంక్షోభం రీత్యా చట్టసవరణ వలన అసైన్డ్ భూములు పేదల నుండి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అసైన్డ్ భూముల లబ్ధిదారులకు చట్టబద్ధత హక్కులు కల్పించడం మంచిదే కాని, ఆదివారు భూములు కోల్పోయే విధంగా ఉండకూడదు. అన్యాక్రాంతమైన భూములపై అసలు లబ్ధిదారులకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం సంపన్న వర్గాలపరమైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోగలుగుతుందా, పేదలు కొనుక్కున్న భూముల సమస్యను ఎలా పరిష్కరిస్తుంది. చట్టసవరణ తర్వాత పేదల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మనది ఇప్పటికీ వ్యవసాయక దేశమే. నూటికి 68శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వ్యవసాయానికి ఆధారమైన భూమి ఇప్పటికీ కొద్దిమంది వద్దే అత్యధికంగా ఉంది. పాలకులు తెచ్చిన భూ సంస్కరణల చట్టాల వలన భూ సంబంధాల్లో వచ్చిన పెద్దమార్పు ఏమీ లేదు. 2020జాతీయ శాంపిల్ ప్రకారం 84.2శాతం ఉన్న చిన్న, సన్నకారు రైతాంగం రెండు హెక్టార్ల కన్నా తక్కువ భూమి కలిగి ఉన్నారు. 13.8 శాతం ఉన్న పెద్ద రైతాంగం పంటభూమిలో 47.3శాతం కలిగి ఉన్నారు. భారత దేశంలో 4.9 శాతం ఉన్న భూస్వాములు 32 శాతం భూమిని తమ ఆధీనంలో పెట్టుకున్నారు. 2018 జాతీయ శాంపిల్ సర్వే దేశంలో ఒక పెద్ద రైతు, ఒక సన్నకారు రైతు కంటే 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. గ్రామీణ కుటుంబాల్లో 56.4 శాతం మందికి అసలు భూమే లేదు. దేశంలో పేదలకు భూ పంపిణీ చేయకుండా పారిశ్రామిక, దేశాభివృద్ధి జరగదు.పేదలకు పంచడానికి భూములే లేవని పాలక ప్రభుత్వాలు చెప్పే మాటలు ప్రజ లను మోసం చేయడమే. లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయడానికి యోగ్యమైనవిగా ఉన్నాయి. 1973 భూ సంస్కరణల చట్టం ప్రకారం రాష్ట్రంలో 16,62,881 ఎకరాల మిగులు భూమిగా ప్రభుత్వం ప్రకటించి, దాన్ని 8,62,991 ఎకరాలకు ఎందుకు కుదించింది. ఈ భూమిలో కూడా 5,10,989 ఎకరాలను మాత్రమే స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేసింది. ఈ భూములు కూడా పేదల సాగులో ఉన్న భూములే. ఇంకా పంపిణీ చేయవలసినవి 2,29,338 ఎకరాలు ఉన్నాయి. మొదట ప్రకటించిన దాని ప్రకారం అయితే 11 లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ప్రస్తుత మార్పులను గమనించి భూసంస్కరణల సీలింగ్‌ను తగ్గిస్తే ఎన్నోలక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేయవచ్చు. కాఫీ,తేయాకు, పరిశ్రమల పేరుతో బడాపారిశ్రామికవేత్తల వద్ద ఉన్న లక్షలాది ఎకరాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి.ఇవికాక 60 లక్షలపైగా ఉన్న అసైన్డ్ భూముల్లో 25 లక్షల ఎకరాలపైగా భూములు అన్యాక్రాంతమైన భూములను పంపిణీ చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల రికార్డుల ప్రకారం ఆరులక్షల ఎకరాల దేవాలయ భూములున్నాయి. వీటిని పేదలకు పంపిణీ చేస్తే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతోపాటు ఆహార ఉత్పత్తులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది.ఇప్పటికే 41వేల ఎకరాలు ఆక్రమణలకు గురైనాయి. వాటిని స్వాధీనం చేసుకోవాలి.4,45,511 ఎకరాలు వక్ఫ్‌భూములు ఉన్నాయి. వీటిల్లో 31వేల ఎకరాలు అన్యాక్రాంతమైనాయి. వీటినికూడా స్వాధీనం చేసుకుని మొత్తం భూములను గ్రామీణ పేదలకు పంపిణీచేయాలి. కోనేరు రంగారావు భూ కమిషన్ నివేదికప్రకారం రాష్ట్రంలోని ప్రతిగ్రామీణ పేద కుటుంబానికి ఒక ఎకరం భూమిపంపిణీ చేయవచ్చు.దేవాలయాలకు చర్చిలకు, మసీదుల నిర్వహణ బాధ్యతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలి. దేశంలో భూసంస్కరణలు సక్రమంగా అమలు జరగకపోవడానికి, ఇప్పటికీ కొద్దిమంది వద్దే భూమి కేంద్రీకరణ జరగడానికి, సగానికిపైగా గ్రామీణ కుటుంబాలకు సాగు భూమి లేకపోవడానికి ఇప్పటివరకు పాలించిన పాలిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వర్గ స్వభావమే కారణం. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం, తిరిగి అసైన్డ్ భూ ములు అన్యాక్రాంతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలి. ●

విజయవాడ వార్త



# బిఎల్‌విలు డోర్ టు డోర్ వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించండి

విజయవాడ కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త: బిఎల్‌విలు డోర్ టు డోర్ వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ ఇనకర్ పుండ్కర్ ఆదేశించారు. సెంట్రల్ నియోజక వర్గ పరిధి లోని 27వ డివిజన్ పరిధిలో దుర్గాపురం లోని ఫౌండర్ వీధిలో డోర్ నెం. 24-26-7లో బిఎల్‌ఓ యాప్, బిఎల్‌ఓ విజయ్ నిర్వహిస్తున్న ఓటర్‌ల జాబితా పరిశీలనను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజక వర్గంలో ఇప్పటి వరకు 2 లక్షల 59 వేల 841 మంది ఓటర్లు ఉండగా 257 మంది బిఎల్‌వోలు



క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ 024లో బాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జులై 21 నుండి ఆగస్టు 21 వరకు బూత్ స్థాయి అధికారులు డోర్ టు డోర్ వెరిఫికేషన ద్వారా ఓటర్ జాబితాను పరిశీలిస్తున్నారన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన పోలింగ్ బూత్‌లో తగిన కారణాలను పరిశీలించి ఓటింగ్ శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలనిఆ సూచించామన్నారు. బిల్‌ఓలు, జోటర్ జాబితా పరిశీలనలో జాబితాలో డబుల్ ఎంట్రీలు, నకిలీ ఓటర్ల గుర్తింపు, మరణించిన వారి ఓటర్ల తొలగింపు, 100 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించడం, డోర్ నెంబరు లేకపోయినా, ఒకే డోర్ నెంబర్లు అధిక సంఖ్యలో ఉన్న ఓటర్ల పరిశీలన, సర్వీస్ ఓటర్లు, ఎన్ఆర్ ఓటర్ల వివరాలు సరిచేయడం, దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి ఓటర్లను వారి అనుమతితో ఏ నియోజక వర్గంలో ఉంచాలో తెలుసుకొని జాబితాలో ఉంచడం ఒక బూత్‌లో 1500 ఓటర్లను మించి గుర్తిస్తే కొత్త బూత్‌కు సిఫారస్ చేయడం, ఫొటో ఓటర్ గుర్తింపు కార్డులలో మార్పులు చేర్పులు తప్పుఒప్పులు సరిచేయడం ప్రధానంగా నిర్వహించాలన్నారు. బిల్‌ఓకు ఓటర్ల జాబితం పరిశీలనను ఎఇఆర్‌వోలు అయిన సంబంధిత మండల తహశీల్ధార్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించామన్నారు. ఈ పరిశీలనలో ఎస్ఇ రామ్మోహనరావు, శానిటరీ ఇనస్పెక్టర్లు, బిల్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ ప్రాసెసింగ్‌తో వేగంగా రుణాల మంజూరు

విజయవాడ, జులై 22, ప్రభాతవార్త : గోద్రేజ్ గ్రూప్ ఆర్థిక సేవల విభాగమైన గోద్రేజ్ క్యాపిటల్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అన్ సెక్యూర్డ్ బిజినెస్ లోన్‌లను అందించనున్నట్లు ప్రకటించింది. వ్యాపార నిర్వాహణలో సవాళ్లను గుర్తిస్తూ వినూత్నమైన, సౌకర్యవంతమైన రీపేమెంట్ అవకాశాలను అందించడం ద్వారా నగదు ప్రవాహ నిర్వాహణ యొక్క వారి ప్రత్యేక అవసరాలను తీర్చే ఫైనాన్సింగ్ ఎంపికలను అందించాలనే లక్ష్యం పెట్టుకొని పూర్తిడిజిటల్ ప్రాసెస్‌తో వేగవంతం మంజూరు చేసి రుణాలు ఒదించడం, 60 నెలల వరకు చెలి ంచే అవకాశంతో సకాలంలో తిరిగి చెల్లింపులపై పరిశ్రమలో మొదటగా రివార్డ్ ప్రోగ్రామ్‌తో సహా అనేక ఇతర ప్రయోజనాలు అందిస్తోందని సంస్థ క్యాపిటల్ చీఫ్ ఈవో మనీష్ షా తెలిపారు.

# డ్రైనేజి సమస్యలను పరిష్కరిస్తాం

## మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త: 27వ డివిజన్ పరిధిలో గుర్తించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజికి సంబంధించి రోడ్ కంటే పల్లంగా ఉన్న మ్యాన్ హోల్స్‌ను ఎత్తు పెంచడం, పాడైన మూతల మార్పిడి వంటి పనులను, అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శనివారం ఆయన 27వ డివిజన్ పరిధి, దుర్గాపురం లోని బొప్పన రాఘవేంద్రరావు రోడ్. ఫౌండర్ వీధిలో సుమారు రూ. 5.5 లక్షల అంచనాలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను, పారిశుద్ధ్య నిర్వహణ తీరును క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయా పరిసర ప్రాంతాల్లోని సైడ్ డ్రెయిన్ ద్వారా మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, పాడైన డ్రెయిన్లకు తగిన మరమ్మత్తులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నగరంలోని అన్ని డివిజన్లలో అనేక అభివృద్ధి



పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటుందన్నారు. నియోజక వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ సిద్దంగా ఉందన్నారు. ఈ పర్యటనలో ఎస్ఇ రామ్మోహనరావు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే 'మొండితోక' జన్మదిన వేడుకలు

కంచికచర్ల, జులై 22, ప్రభాతవార్త : కంచికచర్ల పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వాహణలో భాగంగా కేక్ కట్ చేసి భాణా సంచా కాల్చారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మలక్ బషీర్



ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల సునీత, శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చేయూత మహిలా మార్ట్ అధ్యక్ష కార్యదర్శులు రోజారమణి పుల్లమ్మ ఆద్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రణీతా కాలనీ ఎంపిపి స్కూల్లో వేమా సురేష్ బాబు, వేముల గోపి, శివనాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్ధులకు పెన్నులు పుస్తకాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జునరావు, సొసైటీ చైర్ పర్సన్ కాలవ పెద్దబాబు, మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ ఉద్యోగుల క్రికెట్ పోటీలు

విజయవాడ, జూలై 22, ప్రభాతవార్త: కెనరా బ్యాంక్ ప్రీమియర్ లీగ్ జాతీయస్థాయి క్రికెట్ (పురుషులు) ఉద్యోగుల పోటీలను జనరల్ మేనేజర్ ఆరంభించారు. విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ మైదానంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులకు ప్రీమియర్ లీగ్‌లో



పాల్గొన్నారు. తొలిరోజున విజయవాడ సర్కిల్ వెర్సెస్ కాకినాడలో విజయవాడ సర్కిల్ విజయకేతనం ఎగురవేసింది.. అదేవిధంగా విశాఖపట్నం 2ఆర్వో వర్సెస్ కర్నూలు ఆర్వోలో విశాఖ జట్టు విజయం సాధించింది.. నెల్లూరు ఆర్వో వర్సెస్ విశాఖ ఆర్వో పోటీలో నెల్లూరు ఆర్వో విజయకేతనం ఎగురవేసింది.. కాగా ఒంగోలు ఆర్వో వర్సెస్ విజయవాడ ఆర్వో పోటీలో విజయవాడ ఆర్వో విజయం సాధించింది. కెనరా బ్యాంక్ విజయవాడ సర్కిల్ పి. రవివర్మ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

# నేడు 'అవగాహన'లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, జూలై 22, ప్రభాతవార్త : అవగాహన సంస్థ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారం మలబద్దకం, మలద్వార సమస్యలపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. జూలై 23 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభలో ప్రధానవక్తగా డాక్టర్ గోపిచంద్ త్రిపురనేని పాల్గొంటారన్నారు. ఆరోగ్యసభలో పెద్దపేగు క్యాన్సర్, మొలలు, ఫిషర్, లూటీలు, మలబద్దకం పెద్దపేగు చొచ్చుకురావడం వంటి సమస్యలపై అవగాహన కలుగచేస్తారని, సందేహాలు నివృత్తిచేస్తారని తెలిపారు.

# అమెజాన్ ఇండియా ప్రైమ్‌డే

విజయవాడ, జులై 22, ప్రభాతవార్త : అమెజాన్ ఇండియా ప్రకటించిన ప్రైమ్ డే 7వ ఎడిషన్ అతి పెద్ద ప్రైమ్ డే 2023 గొప్ప డీల్స్, కొత్త విడుదలలు, బ్లాక్ బస్టర్ వినోదం ద్వారా ఆనందాన్ని కనుగొనడానికి ప్రైమ్ సభ్యులకు వీలు కల్పించింది. అతి పెద్ద ఆదాలు చేయడానికి వేలాది సెల్లర్స్, బ్రాండ్స్ బ్యాంక్ భాగస్వాములు ఈ ప్రైమ్‌డేకి ఒకేచోట చేరారు. అత్యధిక సంఖ్యలో అదే రోజు డెలివరీస్‌తో ఈ ప్రైమ్ డేకి ప్రైమ్ సభ్యులు అత్యంత వేగవంతమైన డెలివరీస్ అందించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 14 శాతం ఎక్కువ ప్రైమ్ సభ్యులు పెరిగారు.

# దళిత ఆదివాసి మహిళలతో ముఖాముఖీ

విజయవాడ, జూలై 22, ప్రభాతవార్త: డిబిఆర్సీ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో దళిత ఆదివాసి మహిళలకు ప్రభుత్వ అధికారులకు ముఖాముఖీ నిర్వహించారు.. బిబిఆర్సీ రీజనల్ కోఆర్డినేటర్ రామి రమాదేవి పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డిడిఏ నాగరాజు, ఎఫ్‌డిఓపి అఖిల, బిసి వెల్ఫేర్ సూపరింటెండెంట్ రాజకుమారి, సోషల్ వెల్ఫేర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు. డిడి ఫిషనరీ నాగరాజు



మాట్లాడుతూ, చాపల వృత్తిపైన ఆధారపడిన వారి మహిళలను గుర్తించి ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు ఇస్తామని, చాపలు యజమానులకు లైసెన్సులు , సొసైటీ ఫార్మ్‌చేస్తామని ఎక్కువగా యానాది చెంచు కుటుంబాల్లో చాపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నవారికి లైసెన్సులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ డిఎన్టీ మహిళలు 100 మందికిపైగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డిబిఆర్సీ హేమలత, మల్లేశ్వరి ఏకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# 'రాధాకృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం'

గుంటూరు కల్చరల్, జూలై 22, ప్రభాతవార్త : స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ రూపశిల్పి, మహాప్రస్థానాల దార్శనికుడు, స్వధర్మ సేవా సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ గుమ్మడి రాధాకృష్ణమూర్తి స్మారక 'సేవా జ్యోతి' గ్రంథావిష్కరణ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుపతయ్య మాట్లాడుతూ స్వర్గీయ రాధాకృష్ణమూర్తి ఆధ్యాత్మిక సామాజిక, సాహిత్య కార్యక్రమాలు చిరస్మరణీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన స్వధర్మ సేవా సంస్థ అధ్యక్షులు కొర్రపాటి రామారావు మాట్లాడుతూ స్వర్గీయ రాధాకృష్ణమూర్తి వెంకటేశ్వరస్వామి దేవస్థానం, అన్నమయ్య గ్రంథాలయం, మహాప్రస్థానాల ఏర్పాటు వర్తమాన భవిష్యత్తు తరాలకు ఆదర్శప్రాయమని తెలియజేశారు. పుస్తక సంపాదకుడు మోదుగుల రవికృష్ణ సభా నిర్వహణ గావించగా కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, భారత ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ, ఆత్మీయ అతిథి గుమ్మడి రమేష్‌చంద్ర, కీర్తిశేషులు రాధాకృష్ణమూర్తి సతీమణి విజయలక్ష్మి, డాక్టర్ ఎర్ర నాగేశ్వరరావు, పావులూరి శ్రీనివాసరావు, గొంది చంద్రమౌళి, కార్యదర్శి తూనుగుంట్ల సుందర రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'ఎట్టకేలకు రోడ్డు కల్వర్టు నిర్మాణానికి మోక్షం'

మేడికొండూరు, జూలై 22, ప్రభాతవార్త : 15సంవత్సరాలుగా రోడ్డు కొండవీటి వాగుపై కల్వర్టు లేక ఇబ్బంది పడుతున్న డోకిపర్రు విశదల గ్రామస్తులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హేనీక్రిస్టీనా, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త సురేష్ ఈ సమస్యపై చర్చించారు. కత్తెర సురేష్‌కుమార్ సూచన మేరకు జడ్పీ నిధుల నుండి రూ. 20లక్షలను జడ్పీ చైర్మన్ మంజూరు చేశారు. ఈ మేరకు శనివారం కత్తెర హెనీక్రిస్టీనా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ రోడ్డు కొండవీటి వాగుపై కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎన్నాళ్ళ నుంచో ఎదురుచూస్తున్న రోడ్డుకు మోక్షం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# 'ఫిజియోథెరపీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు'

గుంటూరు, జూలై 22, ప్రభాతవార్త : ఫిజియోథెరపీ చికిత్సలకు ప్రాముఖ్యత పెరిగిన నేపధ్యంలో విద్యార్థులకు దేశ విదేశాల్లో ఉపాది అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు శ్రీరామచంద్ర చిన్నపిల్లల ఆస్పత్రి అధినేత డాక్టర్ తిమ్మాపురం చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. హారిక ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హారిక ఫిజియోథెరపీ కళాశాల ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ టిసి రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ షేక్ మహీనా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ, అధ్యాపకులు డాక్టర్ శామ్యూల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ పుష్పలత, షేక్ మస్తానమ్మ పాల్గొన్నారు.

# సాహిత్య విధూషిమణి 'డాక్టర్ కోగంటి శ్రీరంగనాయకి '

గుంటూరు కల్చరల్, జూలై 22, ప్రభాతవార్త : గుంటూరు నగర సాహిత్య రంగ మహిళా విధూషిమణి డాక్టర్ కోగంటి శ్రీరంగ నాయకి అని ఉపన్యాస భారతి మంచికంటి సత్యవతి పేర్కొన్నారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై డాక్టర్ శ్రీ రంగనాయకి సంకలనం చేసిన "శ్రీ గోదా స్తుతి మాలిక" గ్రంథావిష్కరణ సభ ఘనంగా జరిగింది. బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల చేత గ్రంథావిష్కరణ అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న సత్యవతి మాట్లాడుతూ గోదా తిరుప్పావై సత్యవ్రతాన్ని తమ ప్రవచనాల ద్వారా ఖ్యాతి గడించి "తిరుప్పావై అమృత వర్షిణి"గా కీర్తి గడించారని కొనియాడారు. "ఉపన్యాస భూషణ" శ్రీమాన్ గుదిమెళ్ళ కూర్మనాథ స్వామి సభకు అధ్యక్షత వహించగా "ఉపన్యాస భారతి" డాక్టర్ దివి నరసింహ దీక్షిత్ పుస్తక సమీక్ష గావించారు.

# నేడు హజరత్ బాబా ఫరీదుద్దీన్ జెండా గంధ మహోత్సవం

ఎ కొండూరు, జులై 22, ప్రభాతవార్త : హుజూర్ హజరత్ బాబా ఫరీదుద్దీన్ గంజె షకర్ సర్కార్ వారి జెండా గంధ మహోత్సవాన్ని నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో ఈ నెల 23న ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ శనివారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గత 65 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తు ఈ ఆద్యాత్మిక దార్మిక కార్యక్రమాలకు కులమతాల కతీతంగా వేలాదిగా పాల్గొనే అతావుల్లా బాబా భక్తులకు మహాదివ్య అన్నప్రసాదం వితరణ



గావిస్తున్నట్లు, ఉభయ తెలుగు రాష్ట్రాలు భారతదేశం నలుమూలల నుండి అతావుల్లా బాబా వారి భక్తులు పాల్గొని బాబా వారి దివ్య ఆశీస్సులు పొందాలని పీఠాధిపతి ఖాజామొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్ జాఫర్ సాదిక్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు, ఏరువ వెంకటేశ్వరరావు, కంబాల బసివి రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'గిరిజన మహిళలపై అత్యాచారం జుగుప్సాకరం'

ఎ కొండూరు, జులై 22, ప్రభాతవార్త :మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను వివస్త్రలను చేసి హత్యాచారం చేయడం జుగుప్సాకరమైన చర్య అని ఈ చర్యలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా తమ పదవులకు వెంటనే రాజీనామా చేసి భారతదేశ పరువు ప్రతిష్టలను కాపాడాలని, విజయవాడ - తిరువూరు జాతీయ రహదారిపై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు సెంటర్‌లో మహిలా సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన ఆందోళన



నిర్వహించారు. మండల మహిళా సంఘం కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి పాల్గొని మాట్లాడుతూ బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేదని, ఊరిలో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేసి సుమారు 2 నెలలు కావస్తున్నా మానవ మృగాలను అరెస్ట్ చేసి శిక్షించకపోవడం బిజెపి మతోన్మాద శక్తుల ఆటవిక వికృత చేష్టలకు పరాకాష్ట అని, ఇకనైనా దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఉమాదేవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ నిరసన ఆందోళన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శనగల రావు కృష్ణారెడ్డి, ఆళ్ల అమ్మిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పానెం ఆనందరావు, సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, ఎస్ యోహాన్, విజయలక్ష్మి, మరియమ్మ తదితర మహిలలు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం అభివృద్ధి : సీఎం అభిమతం : జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టినా

మేడికొండూరు, జూలై 22, ప్రభాతవార్త : ప్రతి కుటుంబం అభివృద్ది చెందాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ తెలిపారు. మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు అన్నింటిని అమలు చేశారని చెప్పనివి కూడా కొన్ని చేశారని అన్నారు. రైతులు, వితంతువులు, వికలాంగులు, వృద్ధులు, విద్యార్థులు ఎవరికి కావలసిన సంక్షేమాని వారికి సచివాలయాల వాలంటీర్ల ద్వారా అందించారని గుర్తుచేశారు. ఏ ఒక్కరికి సంక్షేమం దూరం కాకూడదని అందని వారికి కూడా జగనన్న సురక్ష ద్వారా వెతికి మరి సంక్షేమం అందించారని తెలియజేశారు. పేదవాడి సంక్షేమం, బాధల గురించి పట్టించుకున్న ఏకైక నాయకుడు జగన్మోహనరెడ్డి అని తెలిపారు. చంద్రబాబు నాయుడు తన పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. 15ఏళ్ళుగా రోడ్డు కల్వర్టు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఎవరూ పట్టించుకోలేదని ఈ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే జెడ్పి నిధుల నుంచి రూ. 20లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు ,

# పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్ళి పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం మాదే

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, జులై 22, ప్రభాత వార్త :** వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు ఇంటికి వెళ్ళి తలుపుతట్టి పెన్షన్ అందించే వ్యవస్థను తీసుకువచ్చిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ముగింపు సందర్భంగా 35వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పెన్షన్ వయస్సు నిబంధన 65సంవత్సరాలు ఉండేదని, అధికారంలోకి రాగానే 60సంవత్సరాలకు తగ్గించి అధనంగా 36వేల మందికి పెన్షన్



అందేలా చర్యలు తీసుకున్న గొప్ప మనస్సున్న వ్యక్తి వైఎస్ జగన్మోహనరెడ్డి అని రానున్న జనవరి నుండి వారి పెన్షన్ మొత్తం రూ.250లు పెంచుతున్నామని అన్నారు. ఇంత వరకు పట్టణంలో 9,318మందికి 11రకాల సర్టిఫికెట్లను జగనన్న సురక్ష ద్వారా అందించామన్నారు. గడప వద్దకే వెళ్ళి అవసరమైన సర్టిపికెట్లకు దరఖాస్తు చేసుకునే విధంగా అప్లికేషన్లు కూడా ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం తమదే అన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో మేలు చేస్తున్న తమ ప్రభుత్వాన్ని మళ్ళీ ఆశీర్వదించాలన్నారు. ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ సేవా దృక్పదంతో పనిచేసే వాలంటీర్లను విమర్శించడం తగదని ప్రతిపక్షాలకు హితవు పలికారు. 35వ వార్డు కౌన్సిలర్ గొడవర్తి హరేరామ్ మాట్లాడుతూ తన వార్డులో పాఠశాలకు నాడు నేడు క్రింద అదనపు గదులు, అంగన్‌వాడీ భవన నిర్మాణం, పలు అభివృద్ధి పనులను సంక్షేమాన్ని కేటాయించిన ఎమ్మెల్యే శివకుమార్‌కు దన్యవాదాలు తెలిపారు. అదే విధంగా 348మందికి వివిధ రకాల సర్టిపికెట్లను ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కమీషనర్ ఎం.జస్వంతరావు, సహాయ కమీషనర్ అనూష, ఎపిఎస్ఐడిసి డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్

**తెనాలి, జులై 22, ప్రభాత వార్త :** వర్షాలు ముమ్మరంగా కురుస్తున్న ప్రస్తుత తరుణంలో దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా డెంగ్యూ వంటి జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నందున పట్టణ ప్రజలు తమ నివాస ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని దోమకాటు నుండి రక్షణ ఏర్పర్చుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ హెల్త్ విభాగం మలేరియా, ఫైలేరియా యూనిట్ల ఆద్వర్యంలో డెంగ్యూ మాసోత్సవాల సందర్భంగా డెంగ్యూ వ్యాధిపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ద్వారా దోమ యొక్క లార్వాను తిని గాంబూసియా చేపలను దోమల గుడ్లు పెట్టు ప్రదేశాలైన కాళీ కొబ్బరి బొండాలు, కాళీ ప్లాస్టిక్ బాటిళ్ళు, సీసాలు, టైర్లు వాటిల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఆవాసాలుగా చేసుకుంటాయన్నారు. అనంతరం డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే ఆడ ఎడీస్ దోమ కాటు ద్వారా ఒకరి నుంచి మరొకరికి



వ్యాధి వ్యాప్తి చెందుతుందని ఈ దోమలు మంచినీటిలో గ్రుడ్లు పెడతామని ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ జ్వరంలో ప్లేట్లెట్లు యొక్క సంఖ్య తగ్గి జ్వరం కారణంగా మరణాలు సంబవించే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ హెల్త్ అధికారి డాక్టర్ నిర్మలా హెలెన్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి వర్షాలు పడుతున్న కారణంగా ఇంటి లోపల, ఇంటి బయట నీటి నిల్వలు ఏర్పడుటకు అవకాశం ఉన్నందున ప్రజలు వారంలో ఒకటి, రెండు సార్లు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలను తొలగించుకోవాలని, కూలర్లలో నీటిని పూర్తిగా పారపోసి పొడిగా ఉంచుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌లపై మూతలు పెట్టుకోవాలని, వాడేసిన కొబ్బరి బొండాళ్ళు, పనికి రాని టైర్లు, ఇంటి పరిసర ప్రాంతాల్లో లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే సమీపంలోని ఆరోగ్య కార్యకర్తలను, లేదా ఆషా కార్యకర్తలను ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించడం ద్వారా వ్యాది నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడమే కాక ఉచిత వైద్య సహాయం పొందవచ్చునన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఉమాకాంత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జులై మాసాన్ని డెంగ్యూ నివారణ మాసోత్సవంగా జరుపుకుంటున్నారని దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో డెంగ్యూ వ్యాది యొక్క లక్షణలు దోమల ద్వారా ఎలా వ్యాప్తి చెందుతాయి, దోమలు ఎక్కడ గుడ్లు పెడతాయని, వాటి సంతతిని ఎలా అభివృద్ధి చేసుకుంటామని అనే అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా డెంగ్యూ వ్యాది సోకుండా చూడటమే మాసోత్సవం లక్ష్యం అన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# టూటౌన్ పరిధిలో గంజాయి విక్రయ దారులు అరెస్టు

## డిఎస్పీ బి.జనార్ధనరావు

**తెనాలి, జులై 22, ప్రభాత వార్త :** యువతను మాదక ద్రవ్యాలకు చేరువ చేసి తద్వారా సొమ్ము చేసుకునే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గంజాయి పీల్చేవారే గంజాయి విక్రయాలకు తెగబడుతూ మరి కొంత మందిని గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తున్నారని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని ఇదే క్రమంలో టూటౌన్ పరిధిలో గంజాయి విక్రయ దారులను




అదుపులోకి తీసుకోవడం జరిగిందని డిఎస్పీ బి.జనార్ధనరావు అన్నారు. శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంజాయి విక్రయ దారుల వివరాలను వెల్లడించారు. కొలకలూరు గ్రామంలోని కొనేటిపురం గ్రామానికి చెందిన ఐలా శ్రీను, ఐతానగర్‌కు చెందిన గంజి లూర్దురాజు, నాజరుపేటకు చెందిన బత్తిన అజయ్‌కుమార్, బిసి కాలనీకి చెందిన కూతాడి గోపి అనే వ్యక్తులు ఐతానగర్ స్మశాన వాటికలో గంజాయి విక్రయానికి చిన్న పొట్లాలు తయారు చేసుకుంటున్న క్రమంలో టూటౌన్ సిఐ వెంకట్రావు తమకు లభించిన సమాచారం మేరకు తమ సిబ్బందితో వెళ్ళి ఆ నలుగురిని అదుపులోకి వారి వద్ద నుండి రూ.1.400గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ రూ.16వేలుగా నిర్ధారించామన్నారు. అరకు నుంచి కేజీ 5వేలకు గంజాయి కొనుగోలు చేసి ముద్దాయిలు కొంత వారు వినియోగించుకుని కొంత విక్రయించడం ద్వారా మరి కొంత మందిని గంజాయి మత్తుకు బానిసలుగా చేస్తున్నారని ఇటువంటి వారి పట్ల ప్రజలు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంతో చాకచక్యంగా గంజాయి విక్రయ దారులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సీనియర్ సిటిజన్స్ ప్రయోజనాల కోసమే కో ఆపరేటివ్ సొసైటీ

## సొసైటీ ఛైర్మన్ పి.ఆర్.వి.ఎస్.రాజు

**తెనాలి, జులై 22, ప్రభాత వార్త :**

విశ్రాంత ఉద్యోగులకు బ్యాంకు సర్వీసులు అందించాలనే సదాశయంతో స్థాపించబడినది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ అని పి.ఆర్.వి.ఎస్.రాజు అన్నారు. స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో శనివారం సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ తెనాలి శాఖ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి.ఆర్.వి.ఎస్.రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎన్నో కో ఆపరేటివ్ సొసైటీలు దివాళా తీస్తున్నాయంటే సొసైటీ సొమ్మును వారి సొంత ఆస్థిగా వాడుకోవడం, మోసపూరితంగా సొసైటీలను




స్థాపించి ప్రజల సొమ్మును కాజేయడం వలనే సమాజంలో కో ఆపరేటివ్ సొసైటీల పట్ల నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. ఇందుకు భిన్నంగా సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీకి మంచి పేరుందన్నారు. తెనాలి శాఖ మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాల్లో వెయ్యి మంది సభ్యులతో 30కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రూ.24కోట్లు కాగా, ఈ సంవత్సరం 30కోట్లుకు చేరిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90వేల సభ్యులతో 3వేల కోట్లకు పైగా వ్యాపారం లావాదేవీలతో సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ విశ్రాంత ఉద్యోగులకు విలువైన సేవలు అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో డివిఎస్ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# అతివేగం ప్రమాదకరం

## నిర్దిష్ట వేగంతో ప్రమాణించండి-సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోండి

**బాపట్ల. జులై22, ప్రభాతవార్త :** అతివేగం ప్రమాదకరం, నిర్దిష్ట వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో నో యాక్సిడెంట్‌డే సందర్భంగా శనివారం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌లో నో యాక్సిడెంట్‌డేను సమర్ధవంతంగానిర్వహిస్తున్నామన్నారు. యాక్సిడెంట్ ప్రోన్, బ్లాక్‌స్పాట్స్ ఏరియాలలో వాహనాల వేగాన్ని నిరోదించడానికి ఇసుకతో నింపిన డ్రమ్స్ఏర్పాటుచేసి వాటికి రేడియం స్టిక ర్స్ అతికించామన్నారు. రోడ్డు భద్రత నియమాలు గురించి ,సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రత పాటించని



వాహనదారులకు చలానాలు విదించటం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు కట్టడి చేయడానికి పోలీస్ శాఖ పరంగా పటిష్ట చర్యలుతీసుకుంటున్నామని, రోడ్డు భ ద్రత నియమాలు గురించి వాహన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు. వాహన చోదకులు మితిమీరినవేగంతో ,నిర్లక్ష్యంగా నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ నిర్దిష్ట వేగంతో ప్రయాణించడం వలన రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరువచ్చునన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలను త్వరిత గతిన అందించడానికే జనన్న సురక్ష

**పొన్నూరు.. జులై22, ప్రభాతవార్త :**

అర్హులనై ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పధకాలను అందించాలనే లక్ష్యంతోనే జగన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి నాయకులు వడ్రాణం రవిసుధాకర్ అన్నారు. మండల పరిదిలోని వడ్డిముక్కల



గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైసిపి నాయకులు వడ్రాణం రవి సుధాకర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష లో బాగంగా అర్హులైన వారు పధకాలు తీసుకోకుండా ఉన్నారో అటువంటి వారికి ఎక్కడా కూడా ఎవ్వరికి అన్యాయం జరగకుండా ఉండే విధంగా చూడదాలనే ఉద్దేశ్యమే ఈ జగనన్న సురక్ష అన్నారు. అనంతరం లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలనుఅందించారు. ఈ కార్యక్రమంలో డిపూ ్యటీ తహశీల్దార్ ఎన్ వాసు, ఎంపిడివో ఏ.శ్రీనివాసరావు, ఏపిఎం సచివాలయ సిబ్బ ంది. వాలంటీర్లు, పార్టీ కన్వీనర్ షేక్ సర్దార్ సలోమి,, గృహసారదులు, నాయకులు ఇప్పె రాంబాబు, పలచొళ్ళ చిట్టిబాబు వీరయ్య, లిల్లీ బాబు, టైలర్ రఫీ, దోమ బుల్లియ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ,

# జై భీమ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బడుగు భరత్

**బాపట్ల. జులై22, ప్రభాతవార్త :**

జై భీమ్ భారత్ పార్టీ తరుపున బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధిగా బాపట్ల కు చెందిన యువ నాయకులు బడుగు భరత్‌ను పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ శనివారం ప్రకటించారు. బాపట్ల ప్రాంతానికి చెందిన బడుగు భరత్ ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ పేద ప్రజల సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందిన వ్యక్తిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పేద ప్రజల అభ్యన్నతే ధే ్యయంగా పనిచేస్తూ అట్టడుగు అణగారిన వర్గాలకు చేరువయిన భరత్‌ను పార్టీ అధ్యక్షులు శాసన సభ్యునిగా నియమిస్తూ విజయవాడలో జరిగిన సమావేశంలో నియామక పత్రాని ్న అందించారు. ఈసందర్భంగా



భరత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ తరుపున బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధిగా తనను ప్రకటించిన పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# ముగిసిన భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార పర్వం

**తెనాలి, జులై 22, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజలను వంచన చేస్తూ మోసపూరితంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా మాట్లాడుతూ దిగజారుడు బాషతో ప్రతిపక్షాలను విమర్శించే తీరు విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక 7వ వార్డులో భవిష్యత్ గ్యారెంటీ చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన చర్చా వేదికలో మాజీ మంత్రి



ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ జగన్ పాలనలో ఏ సామాజిక వర్గానికి ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని, పేద, మధ్య తరగతి వర్గాలు జీవన విధానం అధ్వానంగా తయారైందని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభం బాట పట్టించిన ముఖ్యమంత్రి జగన్ ఇంటికి వెళ్ళే సమయం దగ్గర పడుతుందన్నారు. రానున్న రోజుల్లో చంద్రన్న పాలన ద్వారా అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరిగేలా కార్యచరణ ఉంటుందన్నారు. మహానాడులో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్ళడం ప్రధాన లక్ష్యంగా తెలుగుదేశం శ్రేణులు పని చేస్తున్నాయని ముఖ్యంగా మహిళలకు, యువతకు ప్రాధాన్యత కల్పించే అంశాల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. వార్డు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, ప్రముఖ న్యాయవాది యస్.రామారావు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నార్ధకంగా మారిన ఖరీఫ్ సాగు

**కొల్లిపర, జులై 22, ప్రభాత వార్త :** అస్థవ్యస్థంగా మారిన ప్రభుత్వ విధానాలతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్ధకంగా మారిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపరలో భీమవరపు వేణుగోపాల్‌రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో ఆలపాటి మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుంచి పంట కాల్వల మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంతో కొద్దిపాటి వర్షాలతో ఖరీఫ్, రబీ పంటలు మునిగిపోయి రైతులను నష్టపరిచే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో ఖరీఫ్ రబీ సాగుకు ముందే మురుగు, పంట కాల్వల మరమ్మత్తుల కోసం జనవరిలోనే బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఏప్రియల్, మే నెలల మాసాల్లో పూడిక తీత పనులు జరిగేవన్నారు. ప్రభుత్వ అసమర్ధత కారణంగా ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. సాగు, మురుగునీటి కాల్వల మరమ్మత్తులు చేపట్టకపోవడం వర్షాలు కారణంగా 60శాతం మంది రైతులకు నష్టం



జరుగుతుందన్నారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు తెలియజేశారు. పంట మురుగు కాల్వల మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వెదపెట్టిన వరి పంట మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైతు భరోసా కేంద్రాల వలన ఏ ఒక్క రైతుకు న్యాయం జరగడం లేదన్నారు. ఎరువులు కృత్తిమ కొరతతో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో మరుగు పంట కాల్వల మరమ్మత్తుల కోసం రూ.65లక్షలు కేటాయించి మూడు రోజుల్లో అభివృద్ధి పనులను ముగించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు భీమవరపు చినకోటిరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టిడిపి నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, యోగానంద ఛటర్జీ, భీమవరపు లంకా కోటిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైయిన్లలో పూడిక తీయించండి

**చెరుకుపల్లి, జూలై 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చెరుకుపల్లి కాపుల బజారులో మురుగనీటి సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి వర్షం పడినా మురుగనీటి కాలవలు పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగనీటి కాలవల పూడికతీత తొలగించమని స్థానికులు పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాములవారి గుడి సమీపంలో మురుగనీటి సమస్యతో ఆలయానికి వచ్చే భక్తులుకూడా తీవ్ర అసౌకర్యానికి గురువుతున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు తక్షణమే స్పందించి కాలవల్లో పూడిక తొలగించి మురుగనీటి పారుదల జరిగేలా చూడాలని స్థానికులు, మహిళలు, భక్తులు, విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజలు సప్తాహంలో పాల్గొనాలి

**చెరుకుపల్లి, జూలై 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చెరుకుపల్లి కాపుల బజారులో శ్రీరామమందిరంలో సప్తాహం కార్యక్రమాని ్న శనివారం అత్యంతవైభవంగా భక్తులు ప్రారంభించారు. భజన సమాజం అధ్యక్షురాలు మారిశెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ అవంతి సరస్వతి స్వామిజీ అఖండ హరనామసంకీర్తన ఉదయం 8 గంటల నుంచి నిర్వహించటంతో గ్రామంలోని సభ్యులు విశేషంగా పాల్గొన్నారు. శనివారం నుంచి ఈనెల 29 వరకు నిర్వహించనున్న సప్తాహం కార్యక్రమంలో చెరుకుపల్లి పరిసర ప్రాంతాల నుంచి భజన భక్త సమాజంవారు ఈ సప్తాహం కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి నిరంతరం హనుమాన్‌చాలీసా, హరిరామకీర్తనలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఎల్లెల రజనీకాంత్ తెలిపారు.

# ఒన్‌టౌన్ పరిధిలో దారి దోపిడి దొంగ అరెస్టు

**తెనాలి, జులై 22, ప్రభాత వార్త :** వ్యసనాలకు బానిసలై అనేక నేరాల్లో శిక్షలు అనుభవించి బయటకు వచ్చి కూడా అదే నేర ప్రవృత్తిని కొనసాగిస్తూ దారిదోపిడికి పాల్పడిన కోలారత్నరాజు అనే ముద్దాయిని అదుపులోకి తీసుకున్నట్లు ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఒన్‌టౌన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దొంగతనానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 14న పట్టణంలోని పన్నాల వారి వీధికి చెందిన గుడూరు సంపూర్ణ మార్కెట్‌లో పనులు చూసుకుని నాజరుపేటలోని కాంచన మాల బిల్డింగ్ మీదుగా తన ఇంటికి వెళుతున్న సమయంలో వెనుకగా ఇద్దరు వ్యక్తులు మోటారు వాహనంపై వచ్చి ఆమె అడ్డగించి ఆమె వద్ద ఉన్న బ్యాగును దొంగలించినట్లు కేసు నమోదైయింది. ఆ బ్యాగులో రూ.3వేలు నగదు, ఫోన్ ఉన్నట్లు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టిన క్రమంలో రజక చెరువు వద్ద అమ్మ హాస్పటల్ పక్కనే కోలా రత్నరాజు ఐతానగర్‌కు చెందిన వల్లెపు బ్రహ్మయ్యలు పాత నేరస్తులని బ్రహ్మయ్యది చీరాల కాగా ఐతానగర్‌లో నివాసం ఉంటున్నాడని వీరి ఇరువురూ కలసి దారి దోపిడిలకు, దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుండి 3వేలు నగదు, స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అదే విధంగా కొల్లూరు, చీరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో బైక్ దొంగతనాలు నమోదైన క్రమంలో ఆ వాహనాలను కూడా వారి వద్ద గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రత్నరాజుకు అనేక నేరాలతో రేపల్లె, తెనాలి, చేబ్రోలు ప్రాంతాల్లో కేసులున్నాయని వీరి ఇరువురూ కూడా పాత నేరస్తులేనని వీరిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సిఐ తెలిపారు. కాగా ఎంతో చాకచక్యంగా ముద్దాయిలను అదుపులోకి తీసుకున్న ఒన్‌టౌన్ సిబ్బందిని డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# 5కే రన్ సైకిల్ యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే శివకుమార్


**తెనాలి, జులై 22, ప్రభాత వార్త :** వెస్ట్‌బెరీ స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటుతూ శనివారం పట్టణంలో 5కే రన్ సైకిల్ యాత్రను ఏర్పాటు చేయగా వ్యవసాయ మార్కెట్ యార్డు సెంటర్‌లో ఎమ్మెల్యే శివకుమార్ లాంచనంగా 5కే రన్ ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి చినరావూరు పార్కు వరకు కొనసాగిన 5కే రన్‌లో తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు, మున్సిపల్



ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమానుద్దేశించి ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ధారుడ్యానికి అవసరమైన కార్యక్రమాలను వెస్ట్‌బెర్రీ పాఠశాల వారు ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. డిఎస్పీ బి.జనార్ధనరావు మాట్లాడుతూ సైకిల్ సవారీ ద్వారా శారీరక శ్రమతో దేహధారుడ్యం లభిస్తుందని అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం సైకిల్ సవారీ అన్నారు. పర్యావరణ కార్యక్రమంలో భాగంగా వెస్ట్‌బెర్రీ పాఠశాల చేపట్టిన 5కే రన్ పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని స్కూల్ యాజమాన్యం పర్యవేక్షించారు.

# మహిళ కడుపులోని 2.5 కిలోల కణిత తొలగింపు

**తెనాలి, జూలై 22, ప్రభాతవార్త:** మహిళ కడుపులోని 2.5 కేజీలకుపైగా బరువున్న భారీ కణితను తెనాలి జెవిఎం స్మారక వైద్యశాలలో డాక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శస్త్రచికిత్స చేసి తొలగించారు. వివరాలిలా ఉన్నాయి. వేమూరు మండలం పెరవలిపాలెంకు చెందిన కనకదుర్గ అనే మహిళ కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడుతూ ఉంది. ఇటీవల ఆమెను తెనాలిలో నెహ్రూరోడ్‌లోని జెవిఎం వైద్యశాలకు కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ప్రముఖ పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ జె.కోటినాగయ్య సతీమణి డాక్టర్ జె.వెంకటలక్ష్మి ఆ మహిళకు వైద్యనిర్ధారణ పరీక్షలుచేయగా కడుపులో కణిత ఉన్నట్టు తేలింది. దీంతో శస్త్రచికిత్స చేసి 2.5కిలోలకు పైగా బరువుకలిగిన కణితను



విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం మహిళ కోలుకుంటోందని, ఆరోగ్య పరిస్థితి క్షేమంగా ఉందని డాక్టర్ జె.వెంకటలక్ష్మి తెలిపారు. ఆపరేషన్ విజయవంతం పట్ల మహిళ కుటుంబసభ్యులు, బంధువులు డాక్టర్ వెంకటలక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు.

# చెట్లను పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడదాం

## జిల్లా అటవీ శాఖాధికారి రామచంద్రారావు

**కారంపూడి, జూలై 22 ప్రభాతవార్త:** చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా అటవీ శాఖాధికారి రామచంద్రారావు అన్నారు. శనివారం కారంపూడిలోని నల్లమల అటవీ ప్రాంతంలో చెట్లు పెరిగే విత్తనాలను అటవీ సిబ్బందితో కలిసి వెదజల్లారు. ప్రకృతి ప్రేమికుడు కొమెర అంకారావు (జాజి)ని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ చెట్లను నరకడం చట్టరీత్యానేరమని, చెట్లు అనేక ఔషదాలకు ఉపయోగపడతాయని అన్నారు. మానవాళికి చెట్లు చాలా ఉపయోగకరమని తెలిపారు. అనంతరం స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అడవులు



ఉపయోగాలు అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణం, అడవి జంతువులకు సంబంధించిన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అడవి ప్రాంతంలో ప్లాస్టిక్ సామాగ్రిని వేయడం వలన అనేక రకాల ఇబ్బందులు కలుగుతాయన్నారు. అడవి జంతువులను, సంపదను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. అడవి జంతువుల పట్ల భయపడాల్సిన అవసరం లేదన్నారు. వణ్యప్రాణి సంరక్షణ కింద రక్షణ కల్పిస్తామని అటవీ శాఖాధికారి రామచంద్రరావు తెలిపారు. అటవీ ప్రాంతంలో పులుల సంచారంపై నిఘా ఏర్పాటు చేసే సీసీ కెమెరాలు ఉన్నాయని, సమీప ప్రాంత ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పులులపై అటవీ ప్రాంతంలో జల్లెడ పడుతున్నామని, ఇటీవల గురజాలలో చిరుతపులి పులి సంచారం జరిగిందని, ఎలాంటి ప్రాణహాని జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఆంతోని బాల, డీఆర్వోలు హరికుమార్, సూరె నారాయణ, ఫారెస్ట్ గార్డులు అమీర్ జానీ, లక్ష్మానాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బైకును అపహరించిన గుర్తు తెలియని వ్యక్తులు

**మాచర్ల, జూలై 22 ప్రభాతవార్త:**

మాచర్ల పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వద్ద ఉంచిన బైకును అపహరించిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పట్టణంలోని సొసైటీ కాలనీలో గల సాయిబాబా ఆలయం వెనుక వైపు బజార్లో నివాసముంటున్న నక్కా లక్ష్మయ్య తన ద్విచక్ర వాహనాన్ని రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంటి ముందు నిలిపారు. అయితే రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆ ద్విచక్ర వాహనాన్ని అపహరించారు. దీనిపై లక్ష్మయ్య పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా గ్రామాలు అభివృద్ధి చేస్తాం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, జూలై 22 ప్రభాతవార్త:** ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా గ్రామాలు అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పేటసన్నిగండ్లలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన వారికి వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నాలుగేళ్ల కాలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం ఎదుగుదలను చూసి ప్రతిపక్షాలు ఓర్చులేక పోతున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే పీఆర్కేకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, సర్పంచ్ జవ్వాజి నాగేంద్రం, మండల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, కొంగర ఇందిరాదేవి, మాజీ సర్పంచ్ ఉన్నం గిరి, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బొమ్మిన అల్లయ్య, చోటా కరీమ్, చిన్ని, వాల్మీకి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



**ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో పార్టీలో చేరిక**

గ్రామానికి చెందిన టీడీపీ నేతలు తెలుగుదేశం పార్టీని వీడి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో వైసీపీలో చేరారు. గ్రామానికి చెందిన జొన్నలగడ్డ వెంకటేశ్వర్లుకు పీఆర్కే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి అండగా ఉంటామన్నారు.

# పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూలై 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో చేరిన వారికి సముచితస్థానం దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో వెల్దుర్తి మండలం రామచంద్రాపురంతండాకు చెందిన 25 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పీఆర్కే పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.



# గురజాలలో లోక్ అదాలత్

**గురజాల, జూలై 22 ప్రభాతవార్త:** పట్టణంలోని పదో అదనపు జిల్లా కోర్టులో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ అదాలత్‌లో రెండు మోటారు యాక్సిడెంట్ కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జానీబాషా, సీనియర్ న్యాయవాదులు సూర్యరాజు, కోట శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు, ప్రభుదాసు, చెన్నకేశవరావు, సుందర జ్ఞానమ్మ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమించి మోసం చేశాడంటూ యువతి ఆత్మహత్యాయత్నం

**గురజాల, జూలై 22 ప్రభాతవార్త:**

ప్రేమించి మోసం చేశాడంటూ యువతి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురజాల పట్టణంలో జరిగింది. పట్టణానికి చెందిన రేష్మాజ్యోతి, పేరుపోగు లోకేష్‌లు ఒకే వీధిలో ఉంటూ యేడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో శనివారం సాయంత్రం పురుగుల మందు తాగి రేష్మాజ్యోతి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబసభ్యులు యువతిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. బాధితురాలు చికిత్స పొందుతోంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది.

# జగనన్న సురక్ష ప్రజలకు రక్ష

**విజయపురిసౌత్, జూలై 22 ప్రభాతవార్త :** జగనన్న సురక్ష ప్రజలకు రక్ష అని మాచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు అన్నారు. శనివారం చింతలతండా గ్రామంలో జగనన్న సురక్షను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ కోటేశ్వరరావు, డిటి బత్తుల వాణి మాట్లాడారు. పొరపాటున ఎక్కడైనా సంక్షేమ పథకాలు అందనివారు ఉంటే వారికి అవసరమైన సర్టిఫికెట్లను జగనన్న సురక్షలో అందిస్తున్నామన్నారు. ఏ ఫీజు లేకుండా ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనునాయక్, ఎంపిటిసి సదావత్ సీత బుజ్జిబాయి, బూత్ కమిటీ మెంబర్ సక్రునాయక్, పెరుమాళ్ళ వెంకటరామయ్య, సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ పథకం సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొని ధృవపత్రాలు అందజేశారు.

# శానిటరీ సెక్రటరీ లక్ష్మీప్రసన్నకు సత్కారం

**సత్తెనపల్లి, జూలై 22 ప్రభాతవార్త :** శానిటరీ సెక్రటరీ లక్ష్మీప్రసన్నను మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎస్.పద్మావతిలు శుక్రవారం ఘనంగా సత్కరించారు. స్థానిక 17వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కౌన్సిలర్ తోట వెంకటేశ్వరరావు - సుధారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ సర్టిఫికెట్లు అవసరమైన వారికి రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తుందన్నారు. అదే విధంగా ఇంటి వరకు ప్రభుత్వ సేవలను అందించే కార్యక్రమం జగనన్న సురక్ష అన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ఉత్తమ సేవలను అందించిన శానిటరీ సెక్రటరీ తోటగిరి లక్ష్మీప్రసన్నను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సాంబశివరావు, కౌన్సిలర్లు ఆకుల రమేష్, శెట్టి ఆనంద్, సదనం హరి, తుమ్మల వెంకటేశ్వరరావు, బంటి మల్లికార్జునరావు, శిరిగిరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**పెదకూరపాడు, జూలై 22 ప్రభాతవార్త :**

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ వెలుగొండారెడ్డి అన్నారు. 75 తాళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం తాళ్లూరు వీధుల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు డెంగ్యూ వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెలుగొండారెడ్డి మాట్లాడుతూ తొలకరి వర్షాల కారణంగా రోగాలు వ్యాపించే అవకాశం ఉందన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. డయేరియా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధులు వస్తాయన్నారు. వేడి చేసి కాచిన నీటిని త్రాగాలన్నారు. దోమకాటు వలన వచ్చే వ్యాధుల నివారణ, ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దిలీప్, విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, ధనలక్ష్మి, అహ్మద్, సుభాషిణి, దేశమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం

**నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త :**

పట్టణంలోని భావన కళాశాలలో శనివారం విద్యార్థినులకు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ యు.రవిచంద్ర సూచనలతో దిశస్టేషన్ సి.ఐ. సుభాషిణి అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే నేరాల గురించి, చట్టాల గురించి తెలిపారు. సెల్‌ఫోన్ వలన కలిగే నష్టాలను తెలియజేశారు. ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువుకునే విద్యార్థినులు మాయమాటలను నమ్మవద్దన్నారు. ప్రేమ పేరుతో మోసపోవద్దన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. నేరం జరిగితే వెంటనే డయల్ 100కు, దిశయాప్‌కు కాల్ చేయాలని సి.ఐ. సుభాషిణి సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, చేకూరి కోటేశ్వరరావు, ఎస్.ఐ. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# తెలుగుదేశానికి 2024 ఎన్నికలే చివరి ఎన్నికలు

### : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశానికి రాబోయే 2024 ఎన్నికలే చివరి ఎన్నికలు అని, ఆ పార్టీ ఓడిపోవడం తథ్యమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. అదే విధంగా ఎన్ని కుట్రలు చేసినా నరసరావుపేట నియోజకవర్గ ప్రశాంతతను, ప్రజలను కాపాడుకుంటామని ఆయన తెలియజేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు రౌడీషీటర్ల కోసం పాపం కష్టపడుతున్నారని, వారిని చూస్తే జాలి కలుగుతుందన్నారు. రెండు రోజుల క్రితం కొబ్బరిచిప్పలు అమ్ముకునే బుద్ధిలేని బుద్దా వెంకన్న ప్రెస్‌మీట్ పెట్టి అవాకులు చవాకులు మాట్లాడారన్నారు. కాల్‌మని కేసుల్లో ఉన్న వెంకన్న కర్రలు తీసుకొని రావాలని, ఎదురెదురుగా తన్నుకుందామని బెజవాడ సంస్కృతిని ఇక్కడకు తీసుకువచ్చేందుకు సవాల్ చేయడం శోచనీయమన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పిల్లి అంటూ సంబోధించారని, ఒక్కసారి మాచర్ల వెళ్తే బుద్దా వెంకన్నకు ఏమైందో అందరికీ తెలుసునన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడులో వద్దని విజయవాడకే వస్తామని ఎమ్మెల్యే అన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులను ఎంతమంది వచ్చినా వారికి సమాధానం ఒక్కడినే చెప్తానన్నారు. ఎన్నిసార్లు అసత్యాలు, అబద్దాలు మాట్లాడినా, ప్రచారం చేసినా ప్రజలు నమ్మరని, నిజం ఎప్పుడు నిలిచే ఉంటుందన్నారు. పచ్చి అబద్దాలను ఆడుతున్న ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్రతో పాటు స్థానిక నాయకునికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఐపిఎస్‌లను ఏకవచనంతో అవమానకరంగా మాట్లాడటం వారి నీచ బుద్ధికి, వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



# ఓట్ల చేర్పులు మార్పులపై జాగ్రత్త వహించాలి : టిడిపి

**నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్ల చేర్పులు మార్పులపై జాగ్రత్త వహించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఎన్నికల బూత్ ఇన్‌ఛార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలతో సమావేశంలో పాల్గొన్నారు. బిఎల్‌ఓలు, వాలంటీర్లు ఏకపక్షంగా వ్యవహరిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. చనిపోయిన వారి ఓట్లను తొలగించాలన్నారు. దొంగ ఓట్ల నమోదులో అప్రమత్తంగా ఉండాలన్నారు. టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. అధికారపార్టీ అక్రమాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. పార్టీకి కష్టపడి పని చేసిన వారికి ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, కొట్టా కిరణ్, గూడూరు శేఖర్, కొవ్వూరి బాబు పాల్గొన్నారు.



# కోడి రామకృష్ణ ఫిల్మ్ అవార్డుకు బ్రహ్మానందం ఎంపిక

**నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త :** కోడి రామకృష్ణ ఫిల్మ్ అవార్డుకు పట్టణానికి చెందిన బొగ్గారపు బ్రహ్మానందం ఎంపికయ్యారు. ప్రముఖ దర్శకులు కోడి రామకృష్ణ జయంతిని పురస్కరించుకొని 2023కి అందజేస్తున్న ఫిల్మ్ అవార్డుకు ఆయనను నిర్వాహకులు ఎంపిక చేశారు. విశ్వజనని ఫౌండేషన్ పేరిట అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. సినీరంగ ప్రముఖుల చేతుల మీదుగా జూలై 23న అవార్డును అందజేయనున్నారు. ఈ సందర్భంగా బొగ్గారపు బ్రహ్మానందాన్ని పలువురు అభినందించారు.



# అమ్మవారి దేవస్థాన అన్నదానానికి సామాగ్రి అందజేత

**నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త :**

మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానానికి శనివారం అన్నప్రసాద వితరణకు రూ.60 వేల ఖరీదు చేసే సామాగ్రిని విరాళంగా అందజేశారు. కల్పతరువు చిట్స్ డైరెక్టర్ సంకటి సుబ్బారెడ్డి స్టీల్ టేబుల్స్‌ను అన్నప్రసాద వితరణకు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అన్నప్రసాద వితరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు సెమిస్టర్ -2 టెక్స్ట్ పుస్తకాల పంపిణీ

**నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త :**

మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం సెమిస్టర్-2 టెక్స్ట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, డిప్యూటీ డిఈఓ వేణుగోపాల్‌రావు, ఎంఈఓ ఏసుబాబు, ఎస్.నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల హెచ్‌ఎం టి.రవికాంత్, బాలికల పాఠశాల హెచ్‌ఎం ఎం.సులేఖ కార్యక్రమంలో పాల్గొని టెక్స్ట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సైనిక్ క్యాంప్‌కు ఎస్ఎస్ఎన్ విద్యార్థులు ఎంపిక

**నకరికల్లు, జూలై 22 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఏడుగురు ఎన్‌సిసి క్యాడెట్స్ 2023 తల్ సైనిక్ క్యాంప్‌కు, గ్రూప్ కాంపిటీషన్‌కు ఎంపికయ్యారు. వివరాలను మేజర్ బిఎస్ఆర్‌కె రాజు తెలియజేశారు. చీరాలలో ఈ నెల 11 నుండి 20వతేదీ వరకు జరిగిన ఇంటర్ బెటాలియన్ పోటీలలో గుంటూరు గ్రూపు నుండి వీరు ఎంపికయ్యారు. ఫైరింగ్ విభాగంలో ధూళిపాళ్ల నిఖిలేశ్వర్ గోల్డ్‌మెడల్ సాధించారు. దొండపాటి వెంకటేష్ సిల్వర్ మెడల్‌ను సాధించారు. అదే విధంగా కొమ్ముల వెంకటేష్ గోల్డ్‌మెడల్ సాధించగా అనంత రామారావు నాల్గవ స్థానాన్ని సాధించారు. మడకా పవన్‌కుమార్ గోల్డ్‌మెడల్‌ను సాధించగా ధూళిపాళ్ళ నిఖిలేశ్వర్ నాల్గవ స్థానాన్ని సాధించారు. సీనియర్ బాలికల విభాగంలో పల్లపు భార్గవి సిల్వర్ మెడల్‌ను, వి.సింధూర నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కల్నల్ చంద్రశేఖర్, సునీల్‌గౌతమ్ మెడల్స్ సాధించిన వారిని అభినందించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, కమిటీ సభ్యులు బత్తుల మురళి, పవన్, రామ్మోహన్‌రావు, లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ మల్లయ్య, సుధీర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.



# పోలీసుల అదుపులో ఉన్న ప్రభాకర్, శిరీషను విడుదల చేయాలి

**నరసరావుపేట టౌన్, జూలై 22 ప్రభాతవార్త :** విజయవాడలో పోలీసులు అరెస్ట్ చేసిన దుడ్డు ప్రభాకర్, ప్రకాశం జిల్లాలో అరెస్ట్ చేసిన శిరీషలను తక్షణమే విడుదల చేయాలని కెఎన్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఓహోంలో శనివారం వారి అరెస్ట్‌లకు నిరసన తెలియజేస్తూ నాయకులు కృష్ణ, వై.వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. మావోయిస్టులు పోలీసుల చేతుల్లో చనిపోతున్నారని, పోలీసులపై 302 కేసు నమోదు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించి అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఏళ్ల తరబడి జైళ్ళలో నాయకులను నిర్బంధించడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు చిన్నప్రసాద్, బ్రహ్మయ్య, జయమ్మ, సతీష్, రామయ్య, హనుమంతరావు, శ్రీను, అంజి, ఏడుకొండలు, సాంబయ్య, రామకృష్ణ, శిఖినం చిన్న, గోదా జాన్‌పాల్, రాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# చింతలచెరువు,కంభంపాడులో జగనన్న గ్రామ సభలు

**నూజెండ్ల, జులై 22, ప్రభాతవార్త:** మండలంలోని చింతలచెరువు, కంభంపాడు సచివాలయాల్లో జగనన్న సురక్ష గ్రామ సభలు శనివారం జరిగాయి. కార్యక్రమానికి తహశీల్దార్ మధుబాబు, ఎంపిడివో వీరభద్రాచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమ ప్రధానోద్ధేశ్యాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా అక్రమాలపై తెదేపా శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

**వినుకొండ, జులై 22, ప్రభాతవార్త:** నూజెండ్ల మండల తెదేపా ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం స్థానిక జీ.వీ గెస్ట్‌హౌస్ నందు శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అరాచక పాలన సాగనంపేందుకు ప్రతి తెదేపా నాయకుడు, కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెదేపా విజయం ఖాయమన్నారు. వైకాపా అక్రమాలపై తెదేపా శ్రేణులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. తెదేపా విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బొల్లాను సన్మానించిన మండల రిసోర్స్ కో ఆర్డినేటర్స్

**నూజెండ్ల, జులై 22, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు గతంలో సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్స్ విధులు నిర్వహించిన వారిని రాష్ట్ర ప్రభుత్వం మండల రిసోర్స్ కోఆర్డినేటర్స్‌గా నియమించడాన్ని హర్షిస్తూ స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూజెండ్ల మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, శావల్యాపురం కో ఆర్డినేటర్ గుండాల కోటేశ్వరరావు, వినుకొండ కో ఆర్డినేటర్ పి. ప్రభాకర్, ఈపూరు కో ఆర్డినేటర్ బొల్లా సుబ్బారావు, బొల్లాపల్లి కో ఆర్డినేటర్ మూడావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరుల ఆత్మగౌరవ దీక్ష

**సత్తెనపల్లి, జూలై 22 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కుమ్మరుల యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 27న విజయవాడలో కుమ్మరుల ఆత్మ గౌరవ దీక్ష జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆత్మగౌరవ దీక్ష కరపత్రాలను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నిరంకుశ ప్రభుత్వమని విమర్శించారు. చేతి వృత్తిదారులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఎటువంటి ప్రోత్సాహం లేక చేతి వృత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే కుమ్మరుల డిమాండ్లను నెరవేర్చాలని కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.



# మార్కెట్‌యార్డులో సబ్సిడీపై టమాటాలు

**సత్తెనపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

మార్కెట్‌యార్డులో సబ్సిడీపై టమాటాలను అందిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబూరావు అన్నారు. సబ్సిడీపై టమాటా పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ చలంచర్ల సాంబశివరావు, యార్డు సెక్రటరీ భాస్కరరెడ్డి హాజరయ్యారు. ఛైర్మన్ బాబూరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు టమాటాను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు రాష్ట్రమంత్రి అంబటి రాంబాబు కృషి చేశారని తెలిపారు. కేజీ రూ.50లకే యార్డులో అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.



# ప్రజా సంఘాల నిరసన

**పెదకూరపాడు, జూలై 22 ప్రభాతవార్త :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాయకులు బి.సూరిబాబు అధ్యక్షతన శనివారం మణిపూర్‌లో జరిగిన సంఘటనపై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల నుండి రెండు జాతుల మధ్య విద్వేషాలు జరుగుతుంటే బిజెపి సిఎం సింగ్ వాటిని అదుపు చేయలేకపోయారని ఆయన వెంటనే రాజీనామా చేయాలన్నారు. మైనార్టీలుగా ఉన్న మతస్తులపై మైతి అనే జాతి దారుణమైన దాడులకు, అత్యాచారాలకు పాల్పడిందన్నారు. మహిళలపై జరిగిన దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, మునగోటి శ్రీనివాసరావు, బైరాపట్నం రామకృష్ణ, బి.వెంకటేశ్వరరావు, ఎస్.రాజ్‌కుమార్, ఎస్.కె.రఫీ, సతీష్ పాల్గొన్నారు.



# ఈ-పంట నమోదుపై అవగాహన

**సత్తెనపల్లి, జూలై 22 ప్రభాతవార్త :** ఈ-పంట నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని మండల రెవిన్యూ అధికారి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తహశీల్దార్ ఎస్.సురేష్, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఏఎస్ఓ శివబాబు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఎకరం ఈ-పంట నమోదు చేయాలన్నారు. భూయజమాని అంగీకారంతో సాగుదారు కార్డులు పొందాలన్నారు. కౌలు రైతులు పంట సాగు పత్రం తీసుకుంటే ఈ-పంట నమోదు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.



# పత్తి రైతులకు శిక్షణ

**పెదకూరపాడు, జూలై 22 ప్రభాతవార్త :** పత్తి రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శాంతి శనివారం నిర్వహించారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన శిక్షణ నిర్వహించారు. సూపర్‌వైజర్ నిర్మలా కృష్ణ మాట్లాడుతూ ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులకు సూచనలు చేశారు. ప్రతి రైతు పంట భీమా చేయించుకోవాలన్నారు. ఇది నష్టం వాటిల్లితే ఎంతో ఆదుకుంటుందన్నారు. మిర్చి, పత్తి, మొక్కజొన్న, ప్రభుత్వం గుర్తించిన విత్తనాలు మాత్రమే వినియోగించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 'బ్రో' ట్రైలర్ రిలీజ్

తెలుగు సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, పవన్‌కళ్యాణ్ , సాయిధరమ్‌తేజ్ ద్వయం మొదటిసారి కలిసి నటిస్తున్న బ్రో చిత్రం కోసం జీ స్టూడియోస్‌తో చేతులు కలిపింది.. సముద్రఖని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు ఈసినిమా ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రోమోలు,టీజర్ కు విశేష స్పందన చూరగొన్నాయి.. విడుదల తేదీ దగ్గరపడటంతో ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఒకేసారి రెండు చోట్ల ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహించటం విశేషం.. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో,



హైదరాబాద్‌ని దేవీ థియేటర్‌లో ట్రైలర్ విడుదల కార్యక్రమాలు నిర్వహించారు.. అభిమానుల సమక్షంలో ఎంతో వైభవంగా జరిగిన ఈవేడుకల్లో సాయిధరమ్‌తేజ్, కేతికశర్మ, సముద్రఖని, థమన్, టీజీ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, ట్రైలర్ మిమ్మల్ని ఎంతగా అలరించిందో దానికి వందరెట్లు సినిమా అలరిస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా, కూలీగా ( తమ్ముడు చిత్రంలోని లుక్ ఆధారంగా) విభిన్న అవతారాల్లో కన్పిస్తుండగా, సాయిధరమ్‌తేజ్ ఎపుడూ అతని నుంచి పారిపోవటాఇకి ప్రయత్నిస్తాడు.



పవన్‌కళ్యాణ్ ఎంతో సరదాగా గడుపుతుండగా, సాయిధరమ్‌తేజ్ మాత్రం గందరగోళంగా కలవరపడుతున్నట్టు కన్పిస్తారు. వారు ఎపుడూ కలిసి ఎందుకు కన్పిస్తారని చాలా మంది ఆశ్చర్యపోతారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కేతికశర్మ, ప్రియాప్రకాష్ వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా, తనికెళ్ల భరణి, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, పృథ్వీరాజ్, నర్రా శ్రీను, యువలక్ష్మి, దేవిక, ఆలీ రెజా, సూర్య శ్రీనివాస్ ఇతర కీలకపాత్రల్లో నటస్తున్నారు.



## దసరాకు బాలకృష్ణ 'భగవంత్ కేసరి'

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ ' భగవంత్ కేసరి'.. దసరా సెలవుల్లో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉంది.. మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసినట్టుగా ఈచిత్రం అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.. రిలీజ్, లాంగ్ దసరా హాలిడేస్ సినిమాకు బిగ్ అడ్వాంటేజ్.. రిలీజ్ డేట్ పోస్టర్‌లో బాలకృష్ణ నడిచే వాల్కనోలా ఉన్నారు. రెండు చేతుల్లో రెండు గన్స్‌తో ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తున్నట్టు కన్పించారు.. యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈసినిమాలో హై యాక్షన్ ఉంటుంది.. అనిల్ రావిపూడి మార్క్ మంచి వినోదం, కుటుంబ భావోద్వేగాలు కూడ ఉంటాయి.. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.. భగవంత్ కేసరలో కాజల్ అగర్వాల్, శ్రీలీల, అర్జున్ రాంపాల్ ప్రధాపాత్రలు పోషిస్తున్నారు.

## ప్రేక్షకులకు ధన్యవాదాలు

యంగ్ ప్రామిసింగ్ హీరో అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మించిన హై ఓల్టేజ్ యాక్షన్‌థ్రిల్లర్ హిడింబ.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిం చింది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో ఈనెల 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. బాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈనేపథ్యంలో యూనిట్ థాంక్స్‌మీట్ నిర్వహించింది.. హీరో అశ్విన్‌బాబు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని విజయం వైపు తీసుకెళ్లిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కొత్తదనం ఉంటే మేం ఉన్నామని ప్రేక్షకులందరూ

'హిడింబ' థాంక్స్‌మీట్‌లో టీం



మమ్మల్ని బ్లెస్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రాన్ని ఫ్యామిలీ ఆడియెన్స్ కూడ ఎంజాయ్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.. డిస్ట్రిబ్యూటర్స్ చాలా హ్యాపీగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మకరంద్ దేశ్‌పాండే, హీరోయిన్ నందితా శ్వేత, దర్శకుడు అనిల్ కన్నెగంటి, నిర్మాత గంగపట్నం శ్రీధర్ తదితరులు మాట్లాడారు. ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు.




న్యూ ఫొటోలుక్ కేతిక శర్మ

## 'బేబి' హిట్ అవుతుందని మొదట్నుంచీ నమ్మా...

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కెన్ నిర్మించిన చిత్రం బేబి.. ఈచిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఈసినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ఈమూవీ ఈనెల 14న రిలీజై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ప్రస్తుతం ఈసినిమా బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షాన్ని కురిపిస్తోంది.. ఈ మూవీ సక్సెస్ సాధించటం పట్ల సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. హైదరాబాద్‌లోనే ఉండేవాడిని.. కొన్ని రోజులకు కాకినాడకు వెళ్లాను. అక్కడ ఇండిపెండెంట్ మ్యూజిక్ చేస్తుండేవాడిని,. నా మ్యూజిక్ అంటే సాయి రాజేష్‌గారికి ఇష్టం... నాతో పని చేస్తారా? అని ఓ సారి అడిగారు.. ఓకే అన్నాను.. కానీ నాతో పనిచేయటం కష్టంగా ఉంటుంది.. మీకు ఓకేనా అని సాయిరాజేష్‌గారు అడిగారు.. పర్లేదు సర్ అని అన్నాను. ఈ కథను కూడ ఆనల్‌లైన్‌లోనే విన్పించారు.. అలా మా జర్నీ మొదలైంది.. కష్టంగా ఉండే పాటలు ముందు చేద్దామని అన్నాను. ప్రేమిస్తున్నా పాటను ముందు కంప్లీట్ ఏశాం.. ఆ పాట సాయిరాజేష్‌గారికి బాగా నచ్చింది.. ఆ పాటను రెండు మూడు రోజుల్లోనే పూర్తిచేశాను. మెలోడీ పాటను చేయగలిగితే.. ఏ పాటనైనా కంపోజ్ చేయ గలమని నా నమ్మకం.. మాస్ పాటలోనైనా మెలోడీ ఉంటేనే ఎక్కువ రోజులు గుర్తుం టుందని నా అభిప్రాయం.. నా మ్యూజిక్ కు అల్లు అరవింద్ గారు, అల్లు అర్జున్‌గారు ఇచ్చిన కాంప్లిమెంట్స్ ఎప్పటికీ గుర్తుండి పోతాయి.. విజయ్ దేవరకొండగారు చెప్పిన మాట లు, నాని గారి మెసేజ్ నాకు స్పెషల్. ప్రతి సినిమాకు నా బెస్ట్ ఇచ్చాను.. కానీ ఈ సినిమా పెద్ద హిట్ అవ్వటంతో నా పేరు ఎక్కువగా విన్పిస్తోంది.. సాంగ్స్ చేస్తున్నపుడే రెండు మూడు ఆఫర్లు వచ్చాయి.. కానీ సినిమా రిలీజ్ అయ్యాక చూద్దామని అన్నాను. ఇపుడు పెద్ద ప్రొడక్షన్ కంపెనీల నుంచి కూడ ఆఫర్లు వస్తున్నాయి.. అల్లు అరవింద్‌లాంటి వాళ్లు కూడా అడుగుతున్నారు. (నవ్వుతూ).. మీరు నన్ను అడగటం ఏంటి.నేనే మీ చుట్టూ తిరగాలి కదా? అని అన్నాను. (మళ్ల నవ్వు). నాకు చదువు ఇంట్రెస్ట్ లేదు. మ్యూజిక్ నేర్చుకుంటాను అని ఇంట్లో చెబితే కాస్త భయపడ్డారు. కానీ బాగా ఎంకరేజ్ చేశారు. నాకు సంగీతంలో ఏఆర్ రెహ్మాన్, ఇళయరాజా, కీరవాణిగారు స్ఫూర్తి.. నేను ఎవ్వరి దగ్గరా అసిస్టెంట్‌గా పనిచేయలేదు.. ఈసినిమా హిట్ అవుతుందని నమ్మకం ఉంది.. అందులోరెండేళ్లుగా ఏ ప్రాజెక్టు కూడ కమిట్ అవ్వలేదు.. సాయిరాజేష్, ఎస్‌కెఎన్, ఆనంద్ తర్వాత ఈసినిమా మీద నాకే ఎక్కువ నమ్మకం ఉండేది.. ఈసినిమాకు ఫస్ట్ హీరో నేనే అని డైరెక్టర్‌గారు, నిర్మాత ఆనంద్, వైష్ణవి ఇలా అందరూ అన్నారు. కానీ నేను కాదు.. సాయి రాజేష్‌గారు అడగకపోతే నేను ఆ మ్యూజిక్ ఇచ్చే వాడిని కాదేమో.. దీనికి కారణం మాత్రం అయనే.. ఇంకా ఏసినిమాకు కమిట్ కాలేదు.. స్క్రిప్టులు వింటున్నాను..



## అపుడు రాజమౌళి... ఇపుడు శేఖర్ గంగనమోని..



తెలుగు చిత్ర పరిశ్రమలో అద్భుత చిత్రాలను అందించిన దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాతగా మారి తన ఆర్‌కె టెలీషో ప్రై.లి బ్యానర్‌పై శాంతి నివాసం సీరియల్‌తో ప్రముఖ దర్శకుడు రాజమౌళిని పరిచయం చేశారు.. ఇపుడు అదే బ్యానర్ 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాఘవేంద్రరావు మొదటిసారి చిత్ర నిర్మాణం చేపట్టే ప్రముఖ గాయని సునీత కుమారుడు ఆకాష్‌ను హీరోగా పరిచయం చేస్తూ సర్కారు నౌకరి.. సినిమాను నిర్మిస్తున్నారు.. ఈ చిత్రానికి గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. భావనా వళపండల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇటీవలే ఈచిత్రం నుంచి విడుదల చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసాంగ్‌లో చూపించిన మూవీ మేకింగ్ చూస్తే నిర్మాతగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు సినిమాలో పూర్తిగా ఇన్వాల్వ్ అయ సూచనలు ఇచ్చినట్టు తెలుస్తోంది.. ప్లెజెంట్ మూవీగా సర్కారు నౌకరి ని రూపొందించారు దర్శకుడు గంగనమోని శేఖర్.. ప్రస్తుతం తుది దశ పనుల్లో ఉన్న సర్కారు నౌకరి.. సినిమా త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈచిత్రంలో ఆకాష్, భావనా వళపండల్, తనికెళ్ల భరణి, మహాదేవ్, మధులత, సాయిశ్రీనివాస్ వడ్లమాని, మణిచందన, రాజేశ్వరి ముళ్లపూడి, రమ్య పొందూరి, త్రినాథ్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## ఆ విషయాన్ని 'సామజవరగమన' రుజువు చేసింది: నిర్మాత రాజేష్ దండా



యంగ్ హీరో శ్రీవిష్ణు హీరోగా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో వచ్చిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన.. అనిల్ సుంకర సమర్పణలో హాస్య మూవీస్ బ్యార్‌పై ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మించారు..జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించివిజయం అందుకుంది.. తాజాగా రూ.50 కోట్ల మార్క్‌ను దాటింది.. ఈసందర్భంగా నిర్మాత రాజేష్ దండా మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే.. సామజవరగమన.. మూవీ మంచి విజయం సాధించి రూ.50 కోట్ల క్లబ్‌లోకి వెళ్లటం ఆశ్చర్యపరిచింది.. మంచి కంటెంట్‌తో వస్తే చిన్న సిఇమా కూడ పెద్ద విజయాన్ని అందుకుంటుందని ఈచిత్రం రుజువు చేసింది.. వినోదం, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని చేసిన సినిమా ఇది.. నువ్వు నాకు నచ్చావ్, గీత గోవిందం లాంటి స్క్రిప్టు అని నమ్మకం పెట్టుకున్నాం.. మా నమ్మకం నిజమైంది. అన్ని భాషల నుంచి రీమేక్ కోసం అడుగుతున్నారు. తమిళ్‌లో మేమే ప్రొడక్షన్ చేయాలని అనుకుంటున్నాం.. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.. దర్శకుడు బౌండెడ్ స్క్రిప్టుతో 2020లో ఈ కథ చెప్పారు. చెప్పినపుడే చాలా నచ్చింది.. అనిల్‌గారికి కూడ కథ విన్పించాను.. ఆయనకీ నచ్చింది. అలా ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీసన బ్యార్ రెండు కలిసి ఈసినిమాను చేయటం జరిగింది. వాస్తవానికి ఈ కథ సందీప్ కిషన్‌గారితో చేయాలి..

## నారా రోహిత్ 19.. అనౌన్స్‌మెంట్

సినిమాల నుంచి కొంతకాలం విరామం తీసుకున్న హీరో నారా రోహిత్ కమ్‌బ్యాక్ ఇస్తున్నారు. కెరీర్‌ప్రారంభం నుంచి బాణం, సోలో, ప్రతినిధి,





అప్పట్లో ఒకడుండేవాడు.. వంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలను ఎంచుకుని చేసిన సినిమాలు, పాత్రల్లో వైవిధ్యం చూపించి ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు నారా రోహిత్... రోహిత్ తన కమ్‌బ్యాక్ మూవీ 'నారారోహిత్ 19' కోసం ఒక యూనిక్ కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారు. ఈనెల 24న ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నామి ప్రీలుక్ పోస్టర్ ద్వారా నిర్మాతలు అధికారికంగా అనౌన్స్‌చేశారు.. ప్రీ లుక్ పోస్టర్‌లో చేతిలో ఉన్న పేపర్ కట్స్‌నుచూపిస్తూ. రాసిన కోట్ సినిమాలో రోహిత్ పాత్రను సూచిస్తోంది.. వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ప్రముఖ తెలుగు దిన పత్రికల నుంచి వివిధ ఆర్టికల్స్ ఉన్న నెంబర్2ను కూడ గమనించవచ్చు.. ప్రీలుక్ పోస్టర్ క్యూరియాసిటీని కల్గిస్తోంది..

## హీరో నవదీప్ సమర్పిస్తున్న 'సగిలేటి కథ'

రవితేజ హాదాస్యం, నిషిక కోట నూతన నటీనటులు జంటగా రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం సగిలేటి కథ.. అందరికీ సుపరిచితుడైన హీరో నవదీప్ సి.-స్పేస్ సమర్పణలో, అశోక్ ఆర్ట్స్, షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా కలిసి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. రాయలసీమ ప్రాంతం నేపథ్యంలో ఒక గ్రామంలోని పాత్రల మధ్య జరిగే నాటకీయ ఘటనల ఆధారంగా ఆయా పాత్రల మనస్తత్వాలకు అద్దం పడుతూ, అన్ని రకాల భావోద్వేగాలను నిజాయితీగా తెరపై ఆవిష్కరింపజేసే ప్రయత్నం చేశారు.. గతంతో షేడ్ స్టూడియోస్ తమ షేడ్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌లో కనబడుటలేదు చిత్రాన్ని నిర్మించారు. ఎపుడు కొత్తవారికి అండగా ఉండే షేడ్ స్టూడియోస్ మరోకసారి నూతన నటీనటులు, సాంకేతిక బృందంతో కలిసి ఇపుడు రెండవ చిత్రంగా ఈ సగిలేటి కథను చక్కటి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో నిర్మించారు. ఈనెల 31న ఈచిత్రం ట్రైలర్ ను విడుదల చేయబో తున్నామని మేకర్స్ తెలిపారు.



# అమెరికాలో బియ్యం కొరత అల్లాడిపోతున్న భారతీయులు

**వాషింగ్టన్, జులై 22:** భారతీయులు ఎక్కడ ఉన్నా ప్రధానంగా తీసుకునే ఆహారం అన్నమే. ముఖ్యంగా దక్షిణ భారయుతీలు బియ్యాన్ని ఎక్కువగా తింటారు. అయితే మనదేశంలో బియ్యం నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. విదేశాల్లో ఉండే భారతీయులు కూడా ఎక్కువగా బియ్యాన్ని వండుకుని తింటారు. అమెరికాలో ఉన్న దాదాపు 90 శాతం మంది భారతీయులు అన్నమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. అయితే అలాంటి ప్రవాస భారతీయులకుఇప్పుడు కొత్త కష్టం వచ్చి



పడింది. బియ్యం కోసం సూపర్ మార్కెట్లకు ఎగబడిపోతున్నారు. దొరికిన వారు దొరికినన్ని బస్తాల బియ్యాన్ని తీసుకుని ఇంట్లో పెట్టుకుంటున్నారు. ఇందుకు మన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ప్రధాన కారణం. దేశంలో బియ్యం ఎగుమతులపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాస్మతి, ఉప్పుడు బియ్యం మినహా మిగతా ఏ రకమైన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయవద్దని నిర్ణయించింది. దేశంలో పెరుగుతున్న బియ్యం ధరలను అదుపు చేసేందుకు మోడీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణమే ప్రస్తుతం అమెరికాలో ఉన్న భారతీయులకు కొత్త తలనొప్పి తీసుకువచ్చింది. బియ్యం ఎగుమతిపై భారత్ విధించిన నిషేధంతో అమెరికాలోని ప్రవాస భారతీయులు ముందు జాగ్రత్తగా భారీగా బియ్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో వెంటనే సూపర్ మార్కెట్ల బాట పట్టారు. దీంతో అక్కడ గందరగోళం తలెత్తింది. ఒక్కక్కరు నెలలకు సరిపోయే బియ్యాన్ని ఇప్పుడే తీసుకువెళుతున్నారు. దీంతో కొన్నిచోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో సూపర్ మార్కెట్ల వద్ద జనం భారీగా బారులు తీరారు. దీంతో సూపర్ మార్కెట్ల యజమానులు ఆంక్షలు విధిస్తున్నారు. ఒక్కొక్కరికి కేవలం 5 బస్తాలే ఇస్తామని కొంత మంది చెబుతున్నారు. మరికొంతమంది మాత్రం ఒక్కరికి ఒకే బ్యాగ్ అని బోర్డులు పెడుతున్నారు. దీంతో ప్రవాస భారతీయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం కొరత ఏర్పడుతుందని భావించి ముందుగానే కొందామని వెళుతున్న ప్రవాస భారతీయులకు సూపర్ మార్కెట్లు షాక్ ఇస్తున్నాయి. ఇదే అదనుగా భావించిన సూపర్ మార్కెట్లు ఎన్నారైల నుంచి వస్తున్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటూ బియ్యం ధరలను అమాంతం పెంచేస్తున్నాయి. ఇప్పటివరకు 10 కిలోల బియ్యం ధర 18 డాలర్లు ఉండగా ప్రస్తుతం వాటిని 50 డాలర్లకు పెంచినట్లు కొందరు ట్వీట్లు చేస్తున్నారు. 15 డాలర్ల విలువ గల కిరాణా సామాన్లు కొంటేనే బియ్యం బ్యాగు కొనేందుకు అనుమతి ఇస్తూ కొత్త నిబంధనలు పెడుతున్నాయి. బియ్యం ధరలు, కొనుగోళ్లపై ఆంక్షలు, పెంచుతున్న ధరలపై అమెరికాలో ఉన్న భారతీయులు సోషల్ మీడియా ద్వారా పరిస్థితిని వెల్లడిస్తున్నారు. ఇందుకు సంబంధించి చాలా ట్వీట్లు చేస్తున్నారు.

# మణిపూర్‌లో ఆగని మారణకాండ



## మరో ఇద్దరు యువతులపైనా గ్యాంగ్‌రేప్
## ఇప్పటివరకూ ఆరువేల కేసులు, 40 వేలమంది నిరాశ్రయులు
## 200కు చేరిన మణిపూర్ మృతులు

**ఇంఫాల్, జులై 22:** మణిపూర్ హింసాకాండ రెండోరోజు కూడా యధేచ్ఛగా కొనసాగింది. పోలీసుల కళ్లెదుటే రెండుతెగలకు చెందిన వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడులకు దిగుతున్నారు.ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను విధ్వంసానికి గురిచేస్తున్నారు. మహిళల నగ్న ఊరేగింపు సంఘటనకు తోడుగా మరికొన్ని సంఘటనలు బయటపడుతున్నాయి. మరో ఇద్దరు యువతులను కూడా అత్యాచారంచేసి చంపివేసినట్లు తెలుస్తోంది. కారు ఢీకొట్టిన ప్రమాదానికి సంబంధించిన కేసులో పెద్దసంఖ్యలో వచ్చిన గ్రూపు మహిళలతోపాటే అక్కడకు చేరుకుని ఇద్దరు యువతులపైనా దాడిచేసి ఆపై అత్యాచారంచేసినట్లు ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. కాంగ్‌పోక్పి జిల్లాలో ఈ ఇద్దరు యువతుల సంఘటన వెలుగులోకి వచ్చింది. యువతుల వయసు 21, 24 ఏళ్లుగా ఉంటాయని తేలింది. కార్‌వాషింగ్ కేంద్రంలో వారుపనిచేస్తున్నారు. ఇంపాల్ తూర్పు జిల్లాలో 40 కిలోమీటర్ల దూరంలో కౌంగ్ మమంగ్ ప్రాంతంలో పనిచేస్తున్న వీరిని ఈడ్చుకుంటూ వెళ్లి హింసించి ఆపై అత్యాచారంచేసినట్లు తేలింది. ఈ గుంపులో వచ్చిన మహిళలే ఇద్దరు యువతులను అక్కడినుంచి లాక్కొని గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పురిగొలిపినట్లు కార్‌వాష్ కేంద్రంలో మరో యువకుడు తెలిపారు. గంటన్నరపాటు ఇద్దరు యువతులపైనా సామూహిక అత్యాచారంచేసినట్లు తేలింది. ఆతర్వాత వారిని బయటకు ఈడ్చుకుంటూ వచ్చి పక్కనే ఉన్న సామిల్ ప్రాంతంలో పడేసారు. వారి దుస్తులు చిరిగిపోయాయి. జుట్టుపట్టి లాక్కుంటూ వెళ్లడంతో వారి జుట్టుకూడా రాలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. యువతుల్లో ఒకరి తల్లి సైకుల్ పోలీస్‌స్టేషన్‌లో మే 17వ తేదీనే ఫిర్యాదుచేసినట్లు తేలింది. ఆమెచేసిన ఫిర్యాదునుత ర్వాత పోరోంపట్‌పోలీస్‌స్టేషన్‌కు బదలాయించారు. వారి మృతదేహాలు ఇప్పటికీ కనిపించలేదు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని ఆమె తల్లి వాపోయింది. మణిపూర్ హింసలో ఇప్పటివరకూ మృతిచెందిన వారి సంఖ్య 200కు పెరిగింది. ఇదే పోలీస్‌స్టేషన్‌లోనే ఇద్దరు మహిళలనున నగ్నంగా ఊరేగించిన ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. మణిపూర్ హింసకు సంబంధించి ఇప్పటివరకూ ఆరువేలకేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ పోలీసులు స్టేషన్ల వారీగా విభజించి పరిశీలనచేస్తున్నారు. వివిధ చట్టాలకింద సెక్షన్లకిందక ఏసులునమోఎదుచేసారు. ఆయుధచోరీ, అరాచకం, దోపిడీ, హత్యలు, మహిళలపై హింస వంటివి ఉన్నాయి. మణిపూర్ హింసకారణంగా సుమారు 40 వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు. 200 మందివరకూ చనిపోయినట్లు తెలుస్తోంది. మైన్మార్‌కు సరిహద్దులోనే రాష్ట్రం ఉంది. కుకీ గిరిజన తెగ గిరిజనేతర తెగతో ఘర్షణలకు దిగుతోంది. మైతీకులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఈ హింస మొదలయింది. 32 లక్షల మంది జనాభా ఉన్న రాష్ట్రంలో హింసను అణిచి వేసేందుకు వేలాది మందిని ఆ ప్రాంతాలకు పంపించి నప్పటికీ ఎక్కడా హింస చల్లారినట్లు కనిపించడం లేదు.



## రూ.2 కోట్లు చెల్లించాలి: పరువు నష్టం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ!

**న్యూఢిల్లీ, జులై22:** పరువు నష్టం కేసులో తెహల్కా పత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ తరుణ్ తేజ్‌పాల్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెహల్కా పత్రిక, తరుణ్‌తేజ్‌పాల్‌తో పాటు మరో ఇద్దరు పాత్రికేయులు రెండు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. 2002లో మేజర్ జనరల్ ఎంఎస్ అహ్లూవాలియాకు పరువు నష్టం కేసు వేశారు. రక్షణరంగానికి సంబంధించిన కొనుగోలు ఒప్పందంలో అహ్లూవాలియా మధ్యవర్తిగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డారంటూ 2001లో తెహల్కా పత్రిక కథనాన్ని ప్రచురించింది. ఈ కేసుకు సంబంధించి వాదనలు విన్న కోర్టు రూ.రెండు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. అలాగే ఈ తీవ్రస్థాయి అవినీతి ఆరోపణలతో అహ్లువాలియా ప్రతిష్ట దారుణంగా దెబ్బతిన్నదని వాఖ్యానించింది. ఆయనపై వచ్చిన వార్తలు తప్పని తేలినప్పటికీ ఆయన అనుభవించిన వేదనను మాత్రం నయం చేయలేమంటూ పేర్కొంది.

## బొగ్గు రవాణా కుంభకోణంలో ఇడి కస్టడీకి మహిళా ఐఎఎస్

**రాయ్‌పూర్, జులై 22:** ఛత్తీస్‌ఘర్ ఐఎఎస్ అధికారిణి రాణు సాహును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టుచేసింది. మనీలాండరింగ్ అభియోగాలపై ఆమెను అరెస్టుచేసినట్లు ప్రకటించింది. బొగ్గు సుంకం కుంభకోణంలో ఐఎఎస్ అధికారిణి అవినీతికి పాల్పడ్డారని, నిధులను బదలాయించారన్న అభియోగాలున్నాయి. వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా ప్రస్తుతం ఉన్న ఆమెను అరెస్టుచేసిన ఇడి అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. విచారణకోసం ఆమెను మూడురోజులపాటు ఇడి కస్టడీకి కోర్టు అనుమతించింది. ఆ రాష్ట్రంలో వరుసగా కుంభకోణానికి సంబంధించి రెండోఐఎఎస్ అధికారి అరెస్టు అయ్యారు. కేంద్ర దర్యాప్తుసంస్థ ఆమె నివాసాల్లో దాడులుచేసిన తర్వాత ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. శనివారం ఉదయమే ఇడి అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. మూడురోజుల కస్టడీకి ఇచ్చారని ఇడి న్యాయవాది సౌరభ్ పాండే తెలిపారు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జిఅజయ్‌సింగ్ రాజ్‌పుత్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. రాయ్‌ఘర్, కోర్బా కలెక్టర్‌గా ఉన్న కాలంలో బొగ్గుసుంకం వసూళ్లకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈసొమ్ముతోనే ఆమె స్థిరాస్తులు 5.52కోట్లమేర కొనుగోలుచేసినట్లు ఇడి గుర్తించింది.



ఇడి అధికారులు ఆమెను 14రోజుల కస్టడీకి కోరినా కోర్టు మాత్రం కేవలం 25వరకూ మాత్రమే కస్టడీకి అనుమతించింది. అవాస్తవ ఆరోపణలపై సాహును అరెస్టుచేసారని ఆమె కౌన్సెల్ ఫైజల్ రిజ్వీ అన్నారు. దర్యాప్తు ఏజెన్సీకి పూర్తిగా సహ కరించారని, ఆమెకు అక్టోబరు, జనవరిల్లో సమన్లు జారీచేసినప్పుడల్లా హాజరయ్యారని గుర్తుచేసారు. అయితే సాహు ఆస్తులను జప్తు చేసినవి ఆమె తల్లిదండ్రులకు చెందినవని తేలింది. ఈ ఆస్తులను 2019కి ముందునుంచే వారికి ఉన్నాయని, ఇడి మాత్రం అవినీతిసొమ్ముతోకొన్నారని ఆరోపిస్తోందన్నారు. ఆమెపై కేసులు రాజకీయంగా నమోదయినవేనని ఆరోపించారు. అంతేకాకుండా ఇడికస్టడీకి పంపించవద్దని ఆమె కోర్టును అభ్యర్థించారు. 2010 ఛత్తీస్‌ఘర్‌కేడర్ ఐఎఎస్ అధికారి అయిన సాహు ప్రస్తుతం వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఉన్నారు. అంతకుముందు ఆమె బొగ్గు నిల్వలు అధికంగా ఉండే కోర్బా, రాయ్‌ఘర్ జిల్లాలకు కలెక్టర్‌గా పనిచేసారు. అంతకుముందు సమీర్ విష్ణోయిని కూడా అరెస్టు చేసారు. అక్రమంగా టన్నుకు 25 రూపాయలు సుంకం విధించడంద్వారా భారీ సొమ్ము అవినీతికి పాల్పడ్డారని ఇదొక పెద్ద కుంభకోణం అని ఇడి వాదిస్తోంది. సీనియర్ అధికారులు, వ్యాపార వేత్తలు, రాజకీయ నాయకులు, దళారులు అనేకమంది ఉన్నారని ఇడి చెప్తోంది. ఇప్పటి వరకూ ఈ కేసులో ఇడి 10 మందిని అరెస్టుచేసింది. అలాగే అక్రమ మద్యం కేసును కూడా విచారిస్తోంది. ఈకేసులో రాయ్‌పూర్ మేయర్ ఐజాజ్ ధేబర్ సోదరుడు అన్వర్ ధేబర్, మార్కెటింగ్ కార్పొరేషన్ ఎండి అరుణపతి త్రిపాఠి మరో ముగ్గురినిఅరెస్టుచేసింది. రెండువేల కోట్ల విలువైన లిక్కర్ స్కామ్‌లో మనీలాండరింగ్ జరిగిందని ఇడి ఆరోపిస్తోంది.

## రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసిన ప్రధాని మోడీ

**జైపూర్, జులై 22:** మణిపూర్ సంఘటనపై వ్యాఖ్యలుచేసిన రాజస్థాన్ మంత్రిని వెంటనే తొలగించిన ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై ఆ ఎమ్మెల్యేకూడా తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గెహ్లోత్ తనవద్ద ఉన్న హోంశాఖను మరొక సమర్థుడైన ఎమ్మెల్యేకు కేటాయించాలంటూ ఎద్దేవాచేసారు. దీనితో ముఖ్యమంత్రి గెహ్లోత్ ఏకంగా ప్రధానిపైనే గురిపెట్టి విమర్శలు సంధించారు. రాష్ట్ర పర్యటనలో రాజస్థాన్‌పై ప్రధానిచేసిన వ్యాఖ్యలు తమ రాష్ట్రప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లయిందని అన్నారు. మణిపూర్‌పై వ్యాఖ్యలుచేసిన ఎమ్మెల్యేలను మంత్రివర్గంనుంచి తొలగించడంతో ఆ మంత్రికూడా ఘాటుగా స్పందించారు. హోంశాఖను ముందు సీఎం వదిలేయాలని డిమాండ్‌చేసారు. దీనిపై సిఎం చేసిన వ్యాఖ్యలకు ధీటుగా కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. కాంగ్రెస్ బాస్, ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై మంత్రివర్గంనుంచి తొలగించిన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సాకుగా తీసుకున్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి మణిపూర్ ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్రంలో అత్యాచారాలుపెరిగాయని, సుమారు వందకుపైగా సంఘటనలు జరిగాయని అంగీకరించారని, అలాగే నాలుగువేలకుపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లుచెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానినరేంద్రమోడీమాట్లాడుతూ రాజస్థాన్,ఛత్తీస్‌ఘర్, మణిపూర్‌రాష్ట్రాల్లో శాంతిభద్రతలు పరిరక్షణకు గట్టిచర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో ఏంజరుగుతోంది. 140 కోట్ల ప్రజలు సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశంగా చెప్పారని ఎన్నికలకోసం రాష్ట్రాల్లో పర్యటిస్తున్న మోడీ హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను మాత్రం సందర్శించడంలేదని, రాజకీయ ప్రయోజనాలకోసమే అల్లర్లను రెచ్చగొడుతున్నారన్నారు. మంత్రివర్గం నుంచి తొలగించిన ఎమ్మెల్యే రాజేంద్రసింగ్ గుధాఅసెంబ్లీలో మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలను ప్రస్తావిస్తూ రాష్ట్రంలోకూడా మహిళలపై లైంగిక హింస పెరుగుతోందని, ముఖ్యమంత్రి తన హోం శాఖను మరొక సమర్థుడైనవారికి కేటాయించాలని సూచనలుచేసారు. ముఖ్యమంత్రి అసెంబ్లీకి రారని, ప్రశ్నలకు జవాబివ్వరని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రంలో మన ఆడబిడ్డలకు భద్రత లేదని, ముందు వారి భద్రతకు కృషిచేయాలని గెహ్లోత్‌కు సూచించారు. తనను తొలగించినా లేక జైలులోపెట్టినా అదే మాట్లాడతానని చెప్పారు.



రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్

## భారీ కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** కాంగ్రెస్ నేతృత్వంలో గల యూపిఎ పాలనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వం స్కామ్‌లతో బ్యాంకింగ్ రంగాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. ఆ కుంభకోణాల కారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్యాంకులు మళ్లీ కోలుకున్నాయని ఇప్పుడు ఈ రంగం మరింత బలోపేతమైందని చెప్పారు. రోజ్‌గార్‌మేళలో భాగంగా శనివారం మరో 70 వేలకు మందికి పైగా ప్రధాని మోడీ వర్చువల్‌గా నియామక పత్రాలు అందచేశారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. గత యుపిఎ హయాంలో బ్యాంకింగ్ రంగం తీవ్రంగా నాశనమైంది. గత ప్రభుత్వాలు పాల్పడిన అతిపెద్ద కుంభకోణాల్లో ఫోన్ బ్యాంకింగ్ స్కామ్ ఒకటి. ఇది బ్యాంకింగ్‌వెన్నుముక విరిచేసింది అని మోడీ విమర్శించారు.



ఫోన్‌బ్యాంకింగ్‌తో ఆ ప్రభుత్వం రూ.వేల కోట్ల రుణాలను వారికి అనుకూలంగా ఉన్న కొందరు శక్తిమంతమైన నేతలు, కుటుంబాలకు మంజూరు చేయించింది. ఆ రుణాలు తిరిగి రాలేదు. దీంత ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలను చవిచూశాయి. నిరర్థక ఆస్తులు విపరీతంగా పెరిగాయి అని మోడీ ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్యాంకింగ్ రంగంలో దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా తెలిపారు. బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, చిన్న బ్యాంకులను విలీనం చేయడం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచడంతో ఈ రంగం కోలుకోందన్నారు. తమ ప్రభుత్వం చేపట్టాన చర్యలతో ఇప్పుడు బ్యాంకులు రికార్డు లాభాలు నమోదు చేస్తున్నాయన్నారు. ముద్రా స్కీమ్ వంటి పథకాలతో పేద, అసంఘటిత రంగ కార్మికులకు రుణాలు అందుతున్నాయన్నారు.

## ప్రత్యక్ష సాక్షి లేకపోతే నేరానికి గల కారణమే కీలకం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 22:** ఒకనేరం జరిగితే దాన్ని నిరూపించడానికి ప్రత్యక్ష సాక్షులు లేని సమయంలో కనీసం ఆ ఘటనను ప్రేరేపించడానికి కారణాన్నైనా రుజువు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నాటి హత్య కేసులో దోషిగా తేలిన ఓ వ్యక్తితన శిక్షను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి తన మేనల్లుడిని హత్య చేశారంటూ 2008లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధుల నుంచి ఇంటికి తిరిగివసునతన్న తన మేనల్లుడిని అతడి స్నేహితుడు దాడి చేసి చంపేశాడని తాను ఘటనస్థలికి వెళ్లేసరికి నిందితుడు పారిపోయాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఘటనాస్థలంలో ఆయుధం దొరికింది. కేసు నమోదు చేసి పోలీసులు మృతుడి స్నేహితుడుని అరెస్టు చేశారు. ఆ తర్వాత విచారణ చేపట్టిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు అతడిని దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీనిపై ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది ఈ కేసులో మృతుడి మామ చెప్పిన వాంగ్మూలాన్ని నమ్మలేం.



నేరారోపణకు అది సరైన ఆధారం కాదు. ఈ కేసులో నేరాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరు. సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పుడు నేరానికి గల కారణం కీలకంగా మారుతుంది. దాన్ని ప్రాసిక్యూషన్ నిరూపించాలి. ఇక మృతుడికి నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు. అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నిరూపించాలి. ఇక మృతుడికి, నిందితుడికి మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని సాక్షులు చెప్పారు అని ధర్మాసనం తెలిపింది. ఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన ఆయుధం కారణంగా అతడు చనిపోలేదని పోస్ట్‌మార్టం నివేదికలో తేలినట్లు ధర్మాసనం గుర్తించింది. నిందితుడు ఏ కారణం లేకుండా తన స్నేహితుడిని ఎందుకు చంపుతాడన్నది ప్రాసిక్యూషన్ రుజువు చేయలేదు అని కోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తున్నట్లు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## రాజస్థాన్ రాజకీయాల్లో పెను తుఫానుగా మణిపూర్ ఘటన , మంత్రికి ఉద్వాసన

**జైపూర్, జులై 22:** ఈ యేడాది చివరలో ఎన్నికలు జరగనున్న వేళ రాజస్థాన్‌లో రోజురోజుకు రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే సొంత పార్టీలో సచిల్ పైలట్ వర్గంతో అంతర్గత పోరు ఎదుర్కొంటున్న సిఎం అశోక్ గెహ్లోట్ తాజాగా ఓ మంత్రిని పదవి నుంచి తొలగించారు. మణిపూర్ ఘటనపై రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు నిరసనలు తెలిపారు. అదే సమయంలో కలగచేసుకున్న మంత్రి రాజేంద్ర గుడా రాజస్థాన్‌లోనే మహిళలకు రక్షణ లేదని అలాంటి వారు మణిపూర్ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మణిపూర్ ఘటనలపై మాట్లాడే కాంగ్రెస్ నేతలు రాజస్థాన్‌లో జరుగుతున్న ఘటనలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని సొంత పార్టీ నేత అనడంతో రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే రాజేంద్రగుడాను మంత్రి పదవి నుంచి సిఎం అశోక్ గెహ్లోట్ తొలగించారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని వ్యాఖ్యలు రాజస్థాన్ ప్రజల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని మండిపడ్డారు. అదే సమయంలో రెండున్నర నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా ప్రధాని స్పందించలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌లో అంత హింస జరిగితే కొన్ని సెకన్లలో మాత్రమే మోడీ మాట్లాడారని అందులో కూడా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అంటూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పేరు చెబుతూ రాజకీయం చేశారని విమర్శించారు. ఇలాంటి ప్రధానమంత్రిని తానెప్పుడూ చూడలేదని ఆక్షేపించారు.

## సుదీర్ఘకాలం పనిచేసిన మూడో సిఎంగా నవీన్ పట్నాయక్



**భువనేశ్వర్, జులై 22:** దేశంలో అత్యధిక పర్యాయాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన మూడో ముఖ్యమంత్రిగా ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రికార్డు సాధించారు. వరుసగాఐదోసారి ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకూ సిక్కిం సిఎం పవన్ కుమార్ చామ్లింగ్ అత్యధిక కాలం సిఎంగాపనిచేసారు. అలాగే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు కూడా అత్యధిక పర్యాయాలు సీఎంగాపనిచేసారు. 1994నుంచి సిక్కింకు ముఖ్యమంత్రిగా పవన్‌కుమార్ 2019 వరకూ కొనసాగారు. సిక్కిం డెమక్రటిక్ ఫ్రంట్‌కు అధ్యక్షుడుగా కూడా పవన్‌కుమార్ పనిచేసారు. ఆయనే వ్యవస్థాపక అధ్యక్షుడుగా ఉన్నారు. అదేవిధంగా శ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రిగామార్క్సిస్టు పార్టీ నాయకుడు కమ్యూనిస్టు కార్యకర్త జ్యోతిబసు సుదీర్ఘకాలం పనిచేసారు. 1977 నుంచి 2000వ సంవత్సరం వరకూ జ్యోతిబసు ఏకధాటిగా ముఖ్యమంత్రిగాపనిచేసారు. భారత కమ్యూనిస్టుపార్టీకి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరిగాపనిచేసిన జ్యోతిబసు తన వామపక్ష సిద్ధాంతాలతో బెంగాల్‌ను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పాలించారు. ఇపుడు ఒడిశాముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కూడా మూడో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఐదుసార్లుముఖ్యమంత్రిగా కొనసాగిన పట్నాయక్ రాష్ట్రంలో బిజెడి ప్రతిష్టను ఇనుమడింపచేసుకుంటూ రాష్ట్రావసరాలకే ప్రాధాన్యం ఇస్తూ కొనసాగారు. ముఖ్యమంత్రిగా పట్నాయక్ 23 ఏళ్ల 138 రోజులపాటు ముఖ్యమంత్రిగాపనిచేసారు. బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసును కూడా అధిగమించారు. అయితే సిక్కింనుంచి ఎన్నికైన పవన్ కుమార్ చామ్లింగ్ 24 ఏళ్ల 166 రోజులపాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు. భారత దేశంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ముఖ్యమంత్రుల జాబితాలో ఇపుడు నవీన్‌పట్నాయక్‌కూడా చేరారు. బిజెపితో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూనే నవీన్ అవసరసమయాల్లో బిజెపికి బయటినుంచి మద్దతిస్తూ ప్రాధాన్యం ఇచ్చారు.

## అదుపు తప్పి చెరువులో పడిపోయిన బస్సు 17 మంది మృతి, మరో 12 మందికి తీవ్రగాయాలు

**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని జలఖాతిసదర్ ఉపజిల్లా ప్రాంతంలోని ఛాద్రకాంద ప్రాంతంలో రోడ్డుపై వెళుతున్న బస్సు పక్కనే ఉన్న చెరువులోకి పడిపోవడంతో 17 మంది చనిపోయారు. మరో 12 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు మైనర్లు, ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. బరిషాల్ ప్రాంతానికి చెందిన బస్సు హండారియా ఉపజిల్లానుంచి పిరోజ్‌పూర్‌ప్రాంతానికి వెళుతోంది. మార్గమధ్యంలో బస్సు అదుపు తప్పడంతో చక్రాలు రోడ్డుచివరికి వెళ్లిపోయి బస్సు ఒరిగిపోవడంతో చెరువులో పడిపోయింది. శనివారం ఉదయం 9.55 గంటలకు ఈప్రమాదంజరిగింది. ప్రమాదానికి ముందు ఒక ఆటోరిక్షాకు సైడ్ ఇచ్చేందుకు యత్నించాడని, దీనితో అదుపు తప్పి



చెరువులోపడిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు గాయాలపాలయ్యారు. వీరందరిని ఝలఖాతి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చెరువులోనుంచి మృతదేహాలనుప్రస్తుతం వెలికితీస్తున్నారు. బషర్ స్మృతి పరిభన్‌కు చెందిన ఈ బస్సు 60 నుంచి 70 మందితో వెళుతున్నట్లు తేలింది. ఇప్పటివరకూ 13 మృతదేహాలను వెలికితీసారు. మరో నలుగురు ఆసుపత్రిలో చనిపోయినట్లు జిల్లాసివిల్ సర్జన్ డా.జహీరుల్ ఇస్లామ్ తెలిపారు. ఈప్రమాదంతో ఖుల్నా, జలఖతి హైవేపై ట్రాఫిక్‌ను మూసివేసారు. దీనితో ఇరువైపులా వందలాది వాహనాలు చిక్కుకుపోయాయి.

## కోర్టు అనుమతిలేకుండా మాలిక్‌ను తెచ్చినందుకు నలుగురు సస్పెన్షన్

**న్యూఢిల్లీ,జులై 22:** జమ్ముకాశ్మీర్ లిబరేషన్‌ఫ్రంట్ ఛైర్మన్ యాసిన్‌మాలిక్‌సుప్రీంకోర్టులో హాజరు అయిన సంఘటనకు సంబంధించి ఢిల్లీ జైళ్లశాఖ నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసింది. వీరిలో ఒక డిప్యూటి సూపరింటెండెంట్‌కూడా ఉన్నారు. ఢిల్లీలోని తీహార్‌జైలులో జీవితఖైదు శిక్షను మాలిక్ అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. మాలిక్ హటాత్తుగా క్రిక్కిరిసిన కోర్టురూమ్‌లో హాజరుకావడంపై జైలు అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఉగ్రవాదులకు నిధుల సమీకరణ, సాయం కేసులో అత్యంతభద్రత కలిగిన తీహార్‌జైలులో జీవితఖైదుశిక్షను అనుభవిస్తున్నారు. కోర్టు అనుమతి లేకుండా మాలిక్‌ను




జైలు నుంచి బయటకు తీసుకురావడంపై జైలు అధికారులు నలుగురినీ సస్పెండ్‌చేసారు. కోర్టు హాలులోకి ప్రవేశించి మాలిక్ అందరినీ ఆశ్చర్యపరిచారు. డిఎస్‌పితోపాటు ఇద్దరు ఎఎస్‌పిలు, ఒక హెడ్ వార్డర్‌ను అప్పటికప్పుడు సస్పెండ్‌చేసారు. బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించినందుకుగాను వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. డిఐజి రాజీవ్‌సింగ్ ఈ సంఘటనపై విచారణనిర్వహిస్తారని ప్రకటించారు. మూడురోజుల్లో జైళ్లశాఖ డిజిపికినివేదిక అందించాల్సి ఉంటుంది. హైరిస్క్ ఉన్న నిందితులను కోర్టురూమ్‌లోకి అనుమతించేముందు కోర్టు అనుమతులు అవసరమని సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా వాదించారు. అయితే కోర్టు బెంచ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్‌దత్తాలు మాట్లాడుతూ కోర్టు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అలాగే తనకేసును మాలిక్ వాదించుకునేందుకు కూడా కోర్టు ఎలాంటి ఉత్తర్వులివ్వలేదని వెల్లడించారు. 1989లో కేంద్ర మంత్రిమ ఉఫ్తీ మహ్మద్‌సయీద్‌కుమార్తె రుబైయా సయీద్‌ను కిడ్నాప్‌చేసిన కేసులో సిబిఐ చేసిన అప్పీలు కేసులో వాదించేందుకు మాలిక్ సుప్రీంకోర్టుకు వచ్చాడని తేలింది.అయితే కోర్టు మాలిక్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని బెంచ్‌స్పష్టంచేసింది. దీనితో బాధ్యతారాహిత్యం కింద ముందు నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసారు.

## బంగ్లాదేశ్‌లో దుర్గా విగ్రహాలధ్వంసం - నిందితుడి అరెస్టు

**ఢాకా, జులై 22:** బంగ్లాదేశ్‌లోని బ్రహ్మాన్‌బరియా జిల్లాలో హిందూ దేవాలయాన్ని ఒక 36 ఏళ్ల వ్యక్తిధ్వంసంచేసాడు. మూడురోజులక్రితమే ఈసంఘటన జరిగినా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనితో స్థానిక హిందూ మతస్థుల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. నియామట్‌పూర్‌దుర్గా మందిరంలోని విగ్రహాలను ధ్వంసంచేసారు. ఖలీల్‌మియాగా నిందితుడిని గుర్తించారు. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు రంగ ప్రవేశం చేసి పోలీసులకు సహకరించి నిందితుడిని వెంటాడిపట్టుకున్నారు. జిల్లా ఎసనఈప వమ్మద్ శకావత్ హుస్సేన్ నిందితుడు మియాను అరెస్టుచేసినట్లు వెల్లడించారు. ఈ దుశ్చర్యకు కారణాలు దర్యాప్తులో వెల్లడి అవుతుందన్నారు. నిమత్‌పూర్ సర్వజనీన్ దుర్గా మందిర అధ్యక్షుడు జగదీష్ దాస్‌మాట్లాడుతూ హటాత్తుగా జరిగిన ఈ విధ్వంసం స్థానికుల్లో తీవ్ర ఉద్రిక్తతలను రేకెత్తించిందని చెప్పారు. నిమట్‌పూర్‌గ్రామంలో తన సోదరి ఇంటికి ఖలీల్‌మియా వచ్చాడని, స్థానికులతో వాగ్వాదం జరిగిందని, క్రమేపీ వివాదంపెరిగి చివరకు విగ్రహాలను ధ్వంసంచేసేస్థాయికి వెళ్లిందని,మందిరంలో విగ్రహాలను ధ్వంసంచేసాడని తెలిపారు.

## ఆహారోత్పత్తుల గిడ్డంగులపై రష్యా బాంబుల వర్షం

**మాస్కో, జులై 22:** ఐక్యరాజ్యసమితిమధ్యవర్తిత్వంతో కుదిరిన ధాన్యం ఒప్పందంనుంచి వైదొలిగిన రష్యా ఉక్రెయిన్‌రేవుపట్టణాలపై విరుచుకుపడింది. ముఖ్యంగా ఒడెసా నగరంలో ఎగుమతికి సిద్ధంగా ఉన్న ఆహారధాన్యాల గిడ్డంగులే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. శత్రువు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నదని ఉక్రెయిన్ రక్షణశాఖప్రకటించింది. ధాన్య ఒప్పందానికి సంబంధించిన మౌలిక సదుపాయాలనే లక్ష్యంగాచేసుకుందని ఉక్రెయిన్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధంలో పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని రష్యా సైనికదళాల సమర్థతను ఎప్పటికప్పుడు విమర్శిస్తున్న రిటైర్డ్ భద్రతా అధికారి ఇగోర్‌ను మాస్కో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై ఉగ్రవాద ఆరోపణలు నమోదుచేసారు. ఇగోర్ చెచెన్ వేర్పాటువాదులకు వ్యతిరేకంగా రష్యా గతంలోజరిపిన యుద్ధాల్లో పాల్గొన్నారు. సైన్యం నుంచి రిటైర్ అయిన తర్వాత వాగ్నర్ ముఠా అధినేత ప్రిగోజిన్‌లాగే ప్రత్యేక కిరాయి సైన్యం ఏర్పాటుచేసారు. ఈ ముఠా 2014లో క్రిమియా ఆక్రమణల్లో పాల్గొంది.



# మీ పరువుకు పవన్ ఏం నష్టం చేశారు?

## సిఎంజగన్‌ను ప్రశ్నించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ మీద పరువు నష్టం కేసు వేయడానికి ఆయన మీ పరువుకు నష్టం వాటిల్లే దారుణమైన వ్యాఖ్యలు ఏమిచేశారు జగన్ మోహన్‌రెడ్డిగారని ట్విట్టర్ ద్వారా గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. గడచిన నాలుగున్నరేళ్ళలో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మీరు ఏమి పరువు మిగిల్చారో చెప్పండి జగన్‌గారని ప్రశ్నించారు. రాజధాని ఏదో చెప్పుకోలేక...పరిశ్రమలు లేక ఉద్యోగాల కోసం పరాయి రాష్ట్రాలకు వెళ్తున్న దుస్థితికి తీసుకొచ్చినందుకు రా ష్ట్ర ప్రజలు అవమానంతో వేయాలి మీ మీద పరువునష్టం దావా.... ప్రత్యేక హోదా తెస్తామని గొప్పలు చెప్పి ఢిల్లీ తలదించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచనలకుగురిచేసినందుకు మీ మీద ఆంధ్రప్రదేశ్ ప్రజలు వేయాలి పరువునష్టం... అధికారంలోకి వచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి ఇప్పుడు లిక్కర్ సేల్స్ పెంచి... లిక్కర్ ద్వారా వచ్చే ఆదాయంతో 25 సంవత్సరాల పాటు రీపేమెంట్ చేస్తామని బ్యాంకర్లకు చెప్పి 25 వేల కోట్లరూపాయలు అప్పుగా తెచ్చుకున్నారు.. మీ మాటలు నమ్మి దగాపడ్డ తెలుగింటి ఆడపడుచులు వేయాలి మీ మీద పరువునష్టం... 62 ఏళ్ళుగా మచ్చలేని చరిత్రకల్గిన మార్గదర్శి అంతాచట్టబద్ధమని కోర్టు తీరు ్వ ఇచ్చ్ మీకు మొట్టికాయలు వేసింది. మీరు రాజకీయ కక్షతో వేధింపులకు గురైన మార్గదర్శికస్టమర్లు వేయాలి మీ మీద పరువునష్టం.. శ్రమనే పెట్టుబడిగా నమ్ముకుని జీవనం సాగిస్తున్నా ఆటో రిక్షా కార్మికుల నుండి పోలీసుల నుండి భారీ ఫైన్‌లు, పెట్రోల్ డీజిల్ భారంతో వాపోతున్నా ఆటోరిక్షా కార్మికులు వేయాలి మీ మీద పరువునష్టం.... మీరు ఇసుకను వ్యాపారంగా మార్చడం వలన ఇసుక భారంతో సరైన ఉపాధి దొరక్క సుమారుగా 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. ఉపాధి కోల్పోయిన కార్మికులు వేయాలి మీ మీద పరువునష్టం... మన పక్క రాష్ట్రాలు ప్రాజెక్టులతో కళకళ లాడుతుంటే...గెలిచిన తొలి సంవత్సరంలోనే పోలవరం పూర్తిచేస్తామని చెప్పి, తెలుగుదేశంపార్టీ హయాంలో జరిగిన పనులకు మించి అంగుళం కూడా ముందుకు కదల్లేదు.. మీరు రాష్ట్రానికి చేసిన ద్రోహానికి వేయాలి మీ మీద పరువునష్టం... అమ్మఒడి ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ.15 వేలు చొప్పున జమ అవుతాయని మీరు ప్రకటించం, తర్వాత 13 వేలకు కుదించి ఇప్పుడుకొంత మంది ఖాతాలకు మాత్రమే 9 వేలు మాత్రమే జమచేసి పథకానికి తూట్లుపొడిచి మీ మాటలు నమ్మి మోసపోయిన విద్యార్థుల తల్లులు వేయాలి మీమీద పరువునష్టం...విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒక్కమాట మాట్లాడకుండా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల కుటుంబాల జీవితాలతో ఆడుకున్నదుకు ప్లాంట్‌ఉద్యోగులు వేయాలి మీ మీద పరువునష్టం... పార్లమెంట్‌లో వైజాగ్ రైల్వేజోన్ కోసం పోరాడతాం...వైజాగ్ రైల్వేజోన్‌సాధిస్తామని ప్రగల్భాలు పలికి ఢిల్లీకి వెళ్ళి కేసుల భయంతో మెడలు వంచిన మీ మీద రాష్ట్ర ప్రజలు వేయాలి పరువునష్టం... అప్పు పుట్టక కొన్నిసార్లు ప్రభుత్వ ఉద్యోగస్తులకు కూడా ఒకటో తేదీ జీతాలు ఇవ్వలేని పరిస్థితిని రాష్ట్రాన్ని తీసుకొచ్చినందుకు వేయాలి మీమీద పరువునష్టం...అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అధోగతిపాలుచేసి ఇప్పుడేమో వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు ప్రజల వ్యక్తిగత వివరాలనున వాలంటీర్ల ద్వారాసేకరించడాన్ని ప్రశ్నిస్తే పవన్‌కళ్యాన్ మీద పరువు నష్టం కేసు పెట్టడానికి మీకుసిగ్గుగా అనిపించలేదా? అని ఇవన్నీ చూస్తే ఎవరి మీద పరువునష్టం దావా వేయాలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచించుకుని సిగ్గుపడాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు.

# అమరావతిలో ఇళ్ల నిర్మాణానికి సిఎం జగన్ శంకుస్థాపన

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,జూలై22,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతికి జీవం పోసే దిశలో ఏపీ సీఎం జగన్ అడుగులు వేస్తున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.ఇప్పుడు సీఆర్డీడీ పరిధిలోని అమరావతి భూములో నిబంధనల పరిధిలో సుమారు 50వేల మందికి ఇళ్ళ నిర్మాణానికి సీఎం జగన్ శ్రీకారం చూడతారన్నారు.ఈ నెల 24న సీఎం జగన్ చేతుల మీదుగా ఇప్పటికే పేదలకు కేటాయించిన ఇళ్ళ స్దలాల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా రాజధాని ప్రాంతంలో ఇళ్ళ పేదల నిర్మాణాలకి శంకుస్దాపన జరుగుతుందని చెప్పారు.ఆరు నెలల్లో ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు.ఈ 24వ తేదిన ఉదయం 9.30గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి కృష్ణాయపాలెం హౌసింగ్ లేఅవుటుకు చేరుకుంటారు.అక్కడ వన మహోత్సవంలో సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు,అనంతరం ఆయన శంకుస్దాపన కార్యక్రమంలో పాల్గొంటారు.అక్కడే నమూనా ఇంటిని పరిశీలిస్తారు.అనంతరం వెంకటపాలెం చేరుకుని లబ్దిదారులకు ఇంటి పత్రాల పంపిణీ కోసం ఏర్నాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.ముఖ్యమంత్రి పాల్గొనే లేఅవుట్ ప్రాంతం.,మోడల్ హౌస్,బహిరంగ సభ ప్రాంతాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా న్యాయసంబంధమైన అంశాలను పరిశీలించిన మీదటనే ఇళ్ళ నిర్మాణం జరుగుతుందన్నారు.ఇక్కడ కొత్త గా 25 ఊర్లు ఈ ప్రాంతంలో రాబోతున్నాయన్నారు.అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సీఎం జగన్ సంకల్పించినట్లు తెలిపారు.

ఆరు నెలల్లో ఊళ్ళు వస్తాయి, పాఠశాలలు,డిజిటల లైబ్రరీలు లాంటివి వస్తాయని తెలిపారు. ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా అన్ని సౌకర్యాలతో కొత్త ఊళ్ళు రాబోతున్నాయన్నారు. పేదల నివాసానికి అనువుగా అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ ఇళ్ళ నిర్మాణంతో రూ.10కోట్లు సంపద ఏర్పడుతుందన్నారు.

అమరావతి ఇళ్ళ నిర్మాణానికి శంకుస్దాపన జరుగుతున్న నేపథ్యంలో లబ్దిదారులు బంధువులను,స్నేహితుల ఇంటింటికి వెళ్ళి బొట్టు కాటుక పెట్టి ఆహ్వానిస్తున్నారు.

# వ్యవసాయ పద్ధతుల అమలులో రాష్ట్రం ప్రథమస్థానం

## - పులివెందులలో ప్రసంగించిన వ్యవసాయమంత్రి గోవర్ధన్‌రెడ్డి

**పులివెందుల, జూలై 22, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో రైతే శాస్త్రవేత్త అని, ప్రకృతి వ్యవసాయం ద్వారా బంజరు భూములను బంగారు భూములుగా మార్చవచ్చని, ప్రకృతి సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులు ఉండాలని, అప్పుడే మంచి జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మొదటిస్థానంలో ఉందని, ప్రజల ఆకలి తీర్చే రైతాంగానికి, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న మన రాష్ట్రంలో రైతు స్వర్ణయుగం సాగుతోందని ఆయన పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని ఏపీకార్ల్ ప్రాంగణంలో రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు పరిశోధన కోర్సు అకాడమిక్ మొదటి బ్యాచ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడులతో అధిక ఉత్పాదకతను పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఆ దిశగా ప్రకృతి వ్యవసాయంను రాష్ట్రంలో విస్తృతం చేయడం జరుగుతోందన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం ఒక వ్యవసాయ పరిశోధనా కేంద్రం కావాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఈ ఆకాంక్షకు రైతుసాధికార సంస్థ కార్యరూపాన్ని ఇస్తోందన్నారు. 2030 నాటికి ప్రపంచానికి ఆహార కొరత లేకుండా తీర్చాలనే యూనిసెఫ్ లక్ష్యాన్ని అధిగమించేందుకే రైతులను శాస్త్రీయంగా విద్యావంతులను చేయడం జరుగుతోందన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులను పూర్తిగా తగ్గించి సహజమైన ఎరువులను వాడటం వల్ల పర్యావరణ సహిత ఆరోగ్యమైన దిగుబడులను ఉత్పత్తి చేయడం ఈ రైతు శాస్త్రవేత్త కోర్సు ముఖ్య ఉద్దేశం అన్నారు. సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణ ఇవ్వడంతో పాటు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి అవగాహన పెంపొందించడం, ఇత రాష్ట్రాలు, ఇతర దేశాల్లో అమలు చేస్తున్న పలు సహజసిద్ధ సాగుబడి పద్ధతులను పరిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ప్రకృతి వ్యవసాయ పరిశోధ నలకు, వ్యవసాయ విజ్ఞానానికి మూల బిందువుగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించారన్నారు. జర్మనీ, భారత ప్రభుత్వాల సమ న్వయంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఏకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ (ఐజీజీఏఏఆర్ఎల్) సంస్థ ఈ అంశంలో ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. రైతుల పరిశోధన, విజ్ఞానానికి ఈ అకాడమీ ఒక వేదికగా మారడమే కాకుండా లాభదాయక, ప్రకృతి వ్యవసాయ సాగు నమూనాల రూపకల్పన, పర్యావరణహిత ప్రకృతి వ్యవసాయంలో విధానపరమైన మార్పులు తీసుకురావడంతో పాటు ప్రకృతి వ్యవసాయాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వ్యాపింపచేసేందుకు ముఖ్య కేంద్రంగా పనిచేస్తుందన్నారు. నాలుగేళ్ల వ్యవధి కలిగిన ఈ ప్రత్యేక కోర్సులో రైతు శాస్త్రవేత్తలకు నాలుగు విధాలా శిక్షణ ఇస్తారన్నారు. ప్రతి గ్రామాన్ని వాతావరణం తట్టుకునే గ్రామంగా అభివృద్ధి చేయడం ఈ కోర్సు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ అకాడమీ ద్వారా తొలి రెండేళ్లలో 1000మంది రైతు శాస్త్రవేత్తలను తయారు చేసి ఆ తరువాత ప్రతి ఏటా మూడు వేల మంది రైతు శాస్త్రవేత్తలను తయారు చేయడం రైతు సాధికార సంస్థ లక్ష్యమని తెలిపారు. ఐజీకార్ల్ ప్రాంగణంలో ఏపీ మైక్రో



క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ఇరిగేషన్ పథకం ద్వారా సూక్ష్మసేద్యం, ఉద్యానపంటల సాగునీటి సదుపాయం కోసం దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందిన రైతులకు సూక్ష్మసేద్య పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు మంత్రి గోవర్ధన్‌రెడ్డిని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇ.తిరుపాల్‌రెడ్డి, ఉద్యాన సలహాదారు శివప్రసాద్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పురపాలిక ఛైర్మన్ వరప్రసాద్, రైతు సాధికార సంస్థ సీఈవో రామారావు, జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు, ఏడీఏ అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువలో జారిపడి లస్కర్ శ్రీనివాసరావు మృతి

## మృతదేహం కోసం గాలింపు

**అంబాజీపేట,జూలై 22, ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల లాకుల పంట కాలువలో జారిపడి లస్కర్ మృతి చెందాడు.చెందాడు. ఎగువున కురుస్తున్న భారీ వర్షాలకు వరదనీరు పోటెత్తడంతో ప్రధాన పంట కాలువలు వేగంగా ప్రవహిస్తున్నాయి. అమలాపురం సబ్ డివిజన్ కొత్తపేట సెక్షన్‌లో బాగమైన ముక్కామల లాకుల వద్ద విధి నిర్వహణలో ఉన్న లస్కర్ కుదుపూడి శ్రీనివాసరావు (58) లాకులకు అడ్డుగా ఉన్న చెత్తను తొలగించే ప్రయత్నం కాలుజారి పంటకాలువలో కొట్టుకుపోయాడు.గత పన్నెండేళ్ళుగా శ్రీనివాసరావు లస్కర్‌గా విధులు నిర్వహిస్తున్నాడని అధికారులు,స్థానికులు, రైతులు తెలిపారు.సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న గోదావరి మధ్యమ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కటికతల బులిరాజు,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవీన్‌కుమార్‌లు లాకుల వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కొత్తపేట, ముక్కామల-కొత్తపేట ప్రధాన పంటకాలువలపై ఉన్న లాకులను క్రిందకు దింపించి నీటి ప్రవాహ వేగంను తగ్గించారు. నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది జరిపిన గాలింపు చర్యలో బాగంగా లాకులకు సమీపంలోనే శ్రీనివాసరావు మృతదేహం లభ్యమైంది. మృతుడు శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.సంఘటనా స్థలాన్ని పి.గన్నవరం సీఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్సై ఎ.చైతన్యకుమార్‌లు పరి శీలించారు. శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఎస్సై చైతన్యకుమార్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తామని తెలిపారు. ఎంపీపీబండారు మల్లిబాబు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

# కుళ్లిన విత్తనాలకు హిమాలయ మినరల్ వాటర్ పోసినా అవి మొలకెత్తవు

## : ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త** కుళ్ళిన విత్తనాలను విష బీజాలుగా చల్లి, అవి మొలకెత్తి లాభదాయక పంటను ఇస్తాయని ఆశపడుతోంది టిడిపి. హిమాలయా మినరల్ వాటర్ పోసినా అవి మట్టిని చీల్చుకుని మొలకెత్తవు. విత్తనమే విషపూరితమైతే పంట గురించి ఆశించడం అత్యాశే కదా అని విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద లిక్కర్ పట్టివేత

**జగ్గయ్యపేట, జూలై 22, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఆంధ్రాకు అక్రమంగా రవాణాచేస్తున్న తెలంగాణా లిక్కర్‌ను చెక్‌పోస్టు అధికారులు పట్టుకున్నారు. జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామానికి చెందిన ఏ గోపాలరావు (గోపి) అనే నిందితుడు తెలంగాణా నుండి 90 ఎంఎల్, 180 ఎంఎల్ పేరు మోసిన కంపెనీ బ్రాండ్ల లిక్కర్ 127 సీసాలను హోండా యాక్టివా వాహనంలో శుక్రవారం రాత్రి తరలిస్తుండగా వాహనాలు తనిఖీచేస్తున్న అధికారులకు పట్టుబడ్డాడు. వాహనాన్ని, లిక్కర్ సీసాలను స్వాధీనపర్చుకుని నిందితుడు గోపీని అదుపులోకి తీసుకుని జగ్గయ్యపేట ఎస్ఈబి కార్యాలయానికి తరలించారు.

# వైష్ణవాలయాల్లో గోదామాతకు తిరునక్షత్ర విశేష అలంకరణ

**జగ్గయ్యపేట, జూలై 22, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని వైష్ణవాలయాల్లో గోదామాత తిరునక్షత్ర విశేష పూజలు, అర్చనలు, అలంకరణలు వైభవంగా నిర్వహించారు. శనివారం తిరునక్షత్రం పురస్కరించుకుని శ్రీభూగోదా సమేత చెన్నకేశవస్వామి ఆలయం, విజయవాడ రోడ్‌లోని రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక పీఠంపై గోదామాతను నిలిపి పాలు, తేనే, పలు సుగంధ ద్రవ్యాలతో అర్చకులు అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించారు. తులసీ మాలలతో, పుష్పాలతో స్వామివారిని, అమ్మవార్లను అలంకరించి కర్పూర హారతులు అందించారు. అలాగే పట్టణంలోని శ్రీరంగనాయకస్వామి వారి ఆలయం, శ్రీవరదరాజస్వామి వారి ఆలయం, బలుసుపాడు రోడ్‌లోని స్వయంభూ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం, సీతారామపురములోని శ్రీశేషాచల వేంకటేశ్వరస్వామి వారి ఆలయాల్లో కూడా అభిషేకాది అర్చనలు, అలంకరణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని, అమ్మవార్లను సేవించారు.



# మంత్రి అమర్నాధ్‌తో సున్నింగ్ కంపెనీ ప్రతినిధుల భేటీ

## - నెల్లూరులో రూ. 300 కోట్లతో పరిశ్రమల ఏర్పాటుపై చర్చ

**విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త** చైనాలో ప్రపంచంలోనే అతిపెద్ద టెలికామ్యూనికేషన్ ఎక్విప్మెంట్ కర్మాగారమైన సున్సింగ్ కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో స్థానిక సరూ ్ఖట్స్ హోస్‌లో శనివారం భేటీ అయ్యారు. ఈ పరిశ్రమ వివిధ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తోంది ఇప్పుడు ఈ పరిశ్రమ యాజమాన్యం మనదేశంలో తమ కార్యకలాపాలను ప్రారంభించబోతోంది. దీనికి సంబంధించి కంపెనీ ఇండియాస ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్ట్టర్ రాము గుంజర్ల వివరాలను తెలియజేశారు. నెల్లూరు లోని సుమారు 200 కోట్ల రూపాయల పెట్టుబడితో భారతదేశంలోనే అతి పెద్దదైన 4,500 టన్నులు డైకాస్టింగ్ మిషన్ ఏర్పాటు చేయనుందని తెలియజేశారు. దీని ద్వారా టెస్లా కంపెనీకి బస బార్లనున తయారు చేయనున్నామని చెప్పారు.

ఇందులోసుమారు వేయి మందికి ఉద్యోగ అవకాశాలను కలి ్పంచబోతోందని అలాగే టెలి కమ్యూనికేషన్ రంగానికి చెందిన మైటెక్ కంపెనీని వంద కోట్లతో ఇక్కడ ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలియజేశారు. వీటికి సంబంధించి సున్నింగ్ కంపెనీ గ్రూప్ సీఈవో యాంగ్ జాంగ్‌వు బిజినెస్ డైరెక్ట్టర్ మార్క్ కంపెనీ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మార్క్ కంపెనీ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్ట్టర్ రాము గుంజర్ల తదితరులు మంత్రి అమర్నాధ్‌తో చర్చలు జరిపారు. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాల సహకరింస్తుందని మంత్రి అమర్నాధ్ వీరికి హామీ ఇచ్చారు.

# సిఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్లు సిఎం లక్ష్యం

## మహాయజ్ఞంలా పేదలకు ఇళ్ల నిర్మాణం

## అన్నిసౌకర్యాలతోపాటు రోడ్లు, పార్కులు, స్కూల్స్

## 24న కృష్ణాయపాలెంలో సిఎంచే శంకుస్థాపన,

## వెంకటపాలెంలో భారీ బహిరంగ సభ

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 24న తుళ్లూరు మండలం వెంకటపాలెంలో నిర్వహించన్ను బహిరంగసభకు హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లను శనివారం రాష్ట్రప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, మురుగుడు హనుమంతరావు, లేళ్ల అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, చంద్రగిరి ఏసురత్నం, సిఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్సీ ఆరిఫ్ హాఫీజ్, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, అప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, జిడిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, తాడికొండ నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి సురేష్‌కుమార్ పరిశీలించారు. సిఎం జగన్ తొలుత మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో శంకుస్థాపనచేసే లేఅవుట్లను ముందుగా పరిశీలించి, అందులో నిర్మిస్తున్న మోడల్ హౌస్‌ను, పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం వెంకటపాలెంలోని బహిరంగ సభ ప్రాంగణం వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశ్యారు.. అనంతరం వెంకటపాలెంలో నిర్వహించనున్న బహిరంగ సభా వేదిక వద్ద ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు.. ఈనెల 24న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకోనున్నామన్నారు. సిఆర్డీఏ ప్రాంతంలో పేదలకు ఇళ్లను ఇవ్వాలనేది సిఎం ఉద్దేశ్యమన్నారు. పేదలకు కట్టించే ఇళ్లను ఒక మహాయజ్ఞంలా చేపట్టటం జరిగిందని తెలిపారు. దాదాపు 30 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రైవేటు స్థలాలను పేదలకు పంపిణీ కోసం కొనటం జరిగిందన్నారు. సిఆర్డీఏ పరిధిలో నివాసం ఉండేందుకు మంచి రహదారులు, అంతర్గత రోడ్లు, మౌలిక సదుపాయాలతో అందంగా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. అన్ని సౌకర్యాలతో ఆరోగ్యకరమైన వాతావరణంలో పేదలు సొంత ఇల్లు కట్టుకుని ఉండటానికి అనువుగా బృహత్ ప్రణాళిక రూపొందించటం జరుగుతుందన్నారు. ఇది పేదలు, దళితులు, వెనుకబడిన వారి సంక్షేమం కోసం చేపట్టబడిందన్నారు. ఇందువల్ల పేదలకు సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. అన్ని సౌకర్యాలతో విశాలమైన రోడ్లు, పార్కులు, స్కూల్స్ ఏర్పాటు చేసి పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వటం జరుగుతుందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం కూడ పేదలకు ఇలాంటి



మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. మంత్రులు జోగిరమేష్, మేరుగ నాగార్జున,ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు జంగా, మురుగుడు జడ్పీచైర్‌పర్సన్ క్రిస్టినా తదితరులు

సౌకర్యాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు. రానున్న రోజుల్లో 50వేల ఇళ్ళు, కుటుంబాలు ఏర్పడతాయని, 25 ఊళ్లు వస్తాయని, వేలాది కుటుంబాలతో కాలనీలు కళకళలాడుతూ ఉంటాయన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, సిఎం జగన్ పేదల పక్షాన పోరాటం చేసి పేదలకు ఇల్లు కట్టిస్తామనే మాటను నిజం చేస్తూ చరిత్రలో నిలిచిపోయే విధంగా 50వేల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ అక్కాచెల్లెమ్మలు సుమారు రెండు లక్షల మంది నివాసం ఉండేవిధంగా ఈ నెల 24న ఇళ్ల నిర్మాణాలకు సిఎం శంకుస్థాపన చేయబోతున్నారని తెలిపారు.

# 2024 ఎన్నికల్లో మాదిగలకు ఎంపి, ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి: మాదిగల జెఎసి డిమాండ్

**తిరుపతి,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలకు మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంటే, రానున్న 2024 ఎన్నికల్లో పార్టీలన్నీ జనాభాప్రాతిపదికన మాదిగలకు ఎంపి,ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని తిరుపతిలో మాదిగల జెఎసి డిమాండ్ చేసింది. మాదిగల ఓట్లను ఎన్నికల సమయంలో అన్ని రాజకీయపార్టీల నేతలు ఓట్లుగా వాడుకుంటున్నారని, అయితే ఆ తరువాత పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. శనివారం తిరుపతిలోని అంబేద్కర్ భవన్‌లో మాదిగ జెఎసి ఛైర్మన్ పి.సుబ్బయ్య అధ్యక్షతన అఖిలపక్షం సమావేశం జరిగింది. కాంగ్రెస్, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన,ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని 15మాదిగ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి విభాగం రాష్ట్ర కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ,మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం కోశాధికారి టి.దాస్, అంబేద్కర్ భవన్ ఉపాధ్యక్షుడు మాసారపు గోపి, నాయకులు తిరుమలేశు, చిరంజీవి, గంగులయ్య, అత్తూరి ముని రామయ్య, గంగాధరం, పనబాకం వాళముని, ఆదయ్య సంయుక్తంగా తమతమ ప్రసంగాల్లో తమకు రాజకీయంగా న్యాయం కావాలని కోరారు. ఇప్పటివరకు మాదిగలకు జరిగింది ఒక ఎత్తయితే 2024 ఎన్నికల్లో జరగబోయేది మరో ఎత్తని అన్నారు మాదిగలకు సముచిత స్థానం ఇవ్వకుంటే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒకటే మాదిగలకు, మాదిగ ఉపకులాలలకు సంబంధించిన సముచిత స్థానం ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి విభాగం రాష్ట్ర కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు గుర్తుచేశారు.

# భర్త మర్మాంగాలపై బ్లేడుతో దాడి చేసిన భార్య

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో ఓ భర్త ప్రవర్తనపై ఆగ్రహించిన అతని రెండో భార్య దారుణమైన నిర్ణయం తీసుకుంది.మొదటి భార్య ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూస్తున్నాడంటూ ఏకంగా భర్త మర్మాంగాలను బ్లేడ్‌తో గాయపరిచింది. నియోజకవర్గ ంలోని చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన కోట ఆనంద్‌బాబుకు గతంలో వివాహమైంది. అయితే ఆమెతో మనస్పర్థలు రావడంతో విడిపోయి, ఇదేళ్ళ కింద వరమ్మను రెండో పెళ్లి చేసుకున్నాడు.ప్రస్తుతం ఆనంద్‌బాబు తన రెండవ భార్యతో కలిసి స్థానిక అయ్యప్ప నగర్‌లో నివసిస్తున్నారు. గత రాత్రి ఆనంద్ తన మొదటి భార్య వీడియోలు ఇన్‌స్టాగ్రామంలో చూస్తున్నాడు. అర్ధరాత్రిదాటినా భర్త సెల్‌లో ఇన్‌స్టాగ్రామ్ చూస్తుండటంతో భార్య వరమ్మ అతనిపై మండిపడింది. అతనిచేతిలో సెల్‌లాక్కొనిచూడగాఅందులో ఆనంద్ బాబు తన మొదటి భార్య వీడియోలు చూస్తున్న విషయాన్ని గుర్తించింది.అతన్ని నిలదీసింది. వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. భార్యపై చేయి చేసుకున్నాడు ఆనంద్,దాంతో ప్రతిఘటించి వరమ్మ. ఉన్నట్లుండి వరమ్మ తీవ్ర ఆగ్రహంతో ఆనంద్‌బాబు మర్మాంగాలను గాయపరిచింది.ఈ ఘటనలో తీవ్ర గాయపడిన ఆనంద్‌బాబు నందిగామ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు.అతని పరిస్దితి ఆందోళనకరంగా ఉండటంతో విజయవాడ జీజీహెచ్‌కు తరలించారని బంధువులకు సూచించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నందిగామ పోలీసులు నమోదు చేసుకున్నారు.అనంతరం చందర్లపాడు పోలీసు స్టేషన్‌కు బదిలీ చేసారు.ఈ కేసు పూర్వాపరాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తుది దశలో డోన్-గుంతకల్లు డబ్లింగ్.. విద్యుదీకరణ..

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు-డోన్‌ల మధ్య డబ్లింగ్, విద్యుదీకరణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. కేంద్రరైల్వేమంత్రిత్వశాఖ గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో 401 కిలోమీటర్ల డబ్లింగ్, విద్యుదీకరణ పనులను చేపట్టేందుకు 2016- 17 ఆర్థిక సంవత్సరంలో రూ.3, 631లను మంజూరుచేసింది. దీంతో గుంటూరు డివిజన్ పరిధిలోని నల్లప్పాడు-సోమిదేవి పల్లిల మధ్య డబ్లింగ్, విద్యుదీ కరణ పనులు పూర్తికాగా, గుంత కల్లు డివిజన్ పరిధిలో డోన్- గుంతకల్లు చేపట్టిన డబ్లింగ్, విద్యుదీకరణ పనులు తుది దశకు చేరుకున్నాయి.2021-22 ఆర్థిక సంవత్సరంలో ఎద్దులదొడ్డి- మద్దికెరల మధ్య 11.7 కి.మీ.లలో మద్దికెర-మల్లప్పగేట్‌ల మధ్య డబ్లింగ్, విద్యుదీకరణ పనులు పూర్తికాగా, తాజాగా మల్లప్పగేట్- గుంతకల్లు మధ్య 4.5కి.మీల మధ్య ద్వైయాంశిక (బైడైరెక్షన్) నూతన రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు.

# ధర్మవరం గేట్ ఆర్‌యుబి మాస్టర్‌ప్లాన్

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ధర్మవరం గేట్ రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) మాస్టర్ ప్లాన్ (రోడ్డు మ్యాప్) ఇది. గుంతకల్లు-ఆలూరు తొలి రహదారిలో నాటి గుతకల్లు-బెంగుళూరు/తిరుపతి మీటర్ గేజ్ మార్గంలో గుంతకల్లు పట్టణంలో కి.మీ. నెంబర్ 278/20-22 వద్ద ఏర్పాటు చేసిన ఎల్‌సి నెంబర్ 157ను రైల్వే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలు సంయుక్తంగా, రాబోయే రోజుల్లో పెరిగే జనాభా, రద్దీ, పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ధర్మవరం గేట్‌ను రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి)గా నిర్మించేందుకు నిర్ణయించాయి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఏకాభిప్రాయంతో రూపొందిన ఈ రోడ్ మ్యాప్ పై రైల్వేకి చెందిన ఆరుగురు ఇంజినీర్లు, మున్సిపాలిటీకి చెందిన మరో నలుగురు ఇంజినీర్లతోపాటు రైల్వే అధికారులు,

మున్సిపల్ కమిషనర్‌లు తమ ఆమోదాన్ని తెలియజేస్తున్న సంతకాలు చేశారు.

# విశాఖలో దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ రంగ సంస్థల సమావేశం

**విశాఖపట్నం, జూలై 22 ప్రభాతవార్త** సదరన్ రీజనల్ పవర్ కమిటీ (ఎస్ఆర్‌పిసి) 47వ సమావేశాన్ని రెండు రోజుల పాటు విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో నిర్వహించారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాలలో పెట్టెపెట్టిన విద్యుత్ రంగ అభివృద్ధి కోసం 47వ ఎస్ఆర్‌పిసితో సమావేశంతో పాటు 45వ టెక్నికల్ కోఆర్డినేషన్ కమిటీ




సమావేశాలను 21, 22 తేదీల్లో ఏపీ పవర్ యుటిలిటీస్ (ఏపీ ట్రాన్స్‌కో అండ్ ఏపి డిస్కమ్‌లు) ఆతిథ్యంలో ఎస్ఆర్‌పిసి నిర్వహించింది. ప్రస్తుతం ఈ ప్రాంతీయ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ నుంచి రాష్ట్ర ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఏపీ ట్రాన్స్‌కో సిఎండి కమిటీ ప్రస్తుత చైర్మన్ కె.విజయానంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఆర్‌పిసి మెంబర్ సెక్రెటరీ అసిత్ సింగ్, ఎస్ఆర్ఎల్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌పి కుమార్, ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ కె వి ఎన్ చక్రధర్‌బాబు, ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండిలు పృథ్వీతేజ్ ఇమ్మడి కె సంతోషరావు, జె జె జనార్దన్ రెడ్డి ఎస్ఆర్‌పిసి ఉన్నతాధికారులు దక్షిణాది నుంచి ఏపీ తెలంగాణ, తమిళనాడు కేరళ, కర్ణాటక పుదుచ్చేరికి చెందిన విద్యుత్ రంగ సంస్థలు పీజీసీఐఎల్ ఎన్‌టిపిసి ఎన్ఎల్‌సి సంస్థలతో పాటు ఎస్ఆర్‌ఎల్‌డిసి, ఎన్‌ఎల్‌సి, ఎన్‌టిపిసి ఎల్ హెచ్ ఎన్ సిపిఎల్, జెఎస్‌డబ్ల్యుఎస్ కే, ఎన్‌ఈఎల్ మొదలైన జనరేటింగ్ కంపెనీలు కూడా సమావేశంలో పాల్గొన్నాయి. దక్షిణాది ప్రాంత విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో స్థిరమైన గ్రిడ్ అనుసంధానానికి తక్కువ ఖర్చుతో సులభతరంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎస్ఆర్‌పిసి కలిగి ఉంది. దక్షిణ ప్రాంతంలోని నైరుతి రుతుపవనాలు ఆలస్యం కారణంగా అన్ని రాష్ట్రాల్లో ఈ ఏడాది మే జూన్ నెల్లలో ఒక రోజులో అత్యధిక పీక్ డిమాండ్ గరిష్ట వినియోగాన్ని నమోదు చేసినప్పటికీ గరిష్ట వినియోగాన్ని నమోదు చేసినప్పటికీ వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించే విధంగా విద్యుత్ సరఫరా చేసి దక్షిణ ప్రాంతీయ గ్రిడ్ సామర్థ్యాన్ని నిరూపించిన నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహణ ప్రాముఖ్యతను సంతరించుకుంది కార్యక్రమంలో ముందుగా ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీరాజ్ ఇమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనుసరిస్తున్న విద్యుత్ రంగ అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు ఇందులో భాగంగా నెట్వర్క్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఆదేవిధంగా ఏపీఈపీడీసీఎల్‌లో అమలుచేస్తున్న ఉత్తమ పద్ధతులు బిల్లింగ్ విధానం విద్యుత్ బిల్లుల వసూళ్ల కోసం అమలు చేయబడిన ఆధునిక సాంకేతిక పద్ధతులను వాటి పురోగతిని ప్రతినిధులకు వివరించడం జరిగింది. ఆదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరాకు ఖర్చు చేసే మొత్తాన్ని విద్యుత్ పంపిణీ సంస్థలకు రైతుల ద్వారా బదిలీ చేయడానికి ఏర్పాటు చేసిన డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకం అమలు తీరును కూడా ప్రతినిధులకు వివరించారు. విద్యుత్ రంగ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ చేపట్టిన కార్యక్రమాలను ప్రతినిధులు అభినందించారు. ఈ సమావేశం దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ వ్యవస్థ నిర్వహణ వాణిజ్యపరమైన కార్యకలాపాలను పనితీరును ప్రభావితం చేసే సాధారణ సమస్యలపై దృష్టి సారించడానికి వాటి పరిష్కారం కోసం పరస్పరం సహకరించుకోవడంతోపాటు అవసరమైన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకొనేందుకు ఆదేవిధంగా దక్షిణ గ్రిడ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎస్ఆర్‌పిసి ఎస్ఆర్ఎల్‌డిసి సంస్థల నుండి అవసరమైన సలహాలు పొందేందుకు వేదికగా నిలిచింది.

# వృత్తిపరమైన జ్ఞానం సమాజ అభివృద్ధికి తోడ్పడాలి

## దేశానికి అమూల్యమైన సంపద యువత - రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



**తిరుపతిరూరల్, జూలై 22 ప్రభాతవార్త:** పశువైద్య విద్యార్థులు వృత్తిపరమైన జ్ఞానాన్ని నిరంతర సమాజ అభివృద్ధికి జీవితకాల బాధ్యతగా పశువైద్య విద్యార్థులు తీసుకోవాలని ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. దేశానికి అమూల్యమైన సంపద యువత అని, దేశ భవిష్యత్తుకు మార్గాలగిరి శక్తి యువతకే ఉందన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం 2023లో దేశ వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 31వ స్థానంలో నిలిచిందన్నారు. అధ్యాపకులు రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాలకు "సింగిల్ విండో" అవుట్‌లెట్‌లుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. శనివారం శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం 12 స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్, వర్సిటీ కులపతి హోదాలో పాల్గొన్నారు, ముఖ్యఅతిథిగా కేరళ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.ఆర్ శశీంద్రనాథ్ పాల్గొని కాన్వకేషన్ రిపోర్టును శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ వి.పద్మనాభరెడ్డి సమర్పించారు. ఈ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవంలో పాల్గొనడం సంతోషమని, కాన్వకేషన్ అనేది విశ్వవిద్యాలయంలో అకడమిక్ ఈవెంట్‌లో ఒక భాగమని తెలిపారు. విద్యార్థుల మేధోపరమైన, విద్యాపరమైన అన్వేషణను వారి వృత్తిపరమైన విజయాలను కుటుంబం, స్నేహితులు, శ్రేయోభిలాషులతో జరుపుకోవడానికి ఇది ఒక చిరస్మరణీయ వేదిక అన్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో మీరు నేర్చుకున్న మీ వృత్తిని గౌరవంగా, పశువైద్య నీతి సూత్రాలను అనుగుణంగా వృత్తిపరమైన జ్ఞానం నిరంతర సమాజ అభివృద్ధిని జీవితకాల బాధ్యతగా తీసుకోవాలన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ (జి) అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహ సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపరచడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం భారత పౌరుల విధిగా పేర్కొన్నారు. ఒక దేశం యొక్క గొప్పతనాన్ని, దాని నైతిక పురోగతిని దాని జంతువులను చూసే విధానాన్ని బట్టి అంచనా వేయవచ్చు, అన్న మహాత్మాగాంధీ మాటలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవ-జంతు సంబంధాలు హరప్పా నాగరికత నాటివని, పశువుల పెంపకం అనేది ప్రాచీన భారతదేశంలోని శతాబ్దాల నాటి అమూల్యమైన ఈ సాంప్రదాయం పెంపుడు జంతువులతో ముడిపడి ఉన్నాయని, జంతువుల పట్ల అహింసను ప్రభోదించి బుద్ధుడు, మహావీరు కంటే ముందు మౌర్యుల సామ్రాజ్యం ఎంతో (క్రీ.పూ.322-232)లో పశుపోషణ గొప్ప పురోగతిని సాధించిందనేది చరిత్ర చెబుతుందని తెలిపారు. మొదటి పశువైద్యశాలలు అశోకుని హయాంలోనే ఉండేవన్నారు. మనదేశం ప్రధానంగా వ్యవసాయ దేశమని, పాతరోజులలో వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి ఎక్కువగా ఉండేదన్నారు. ప్రధానంగా ఆవుపేడ, గోమూత్రాన్ని ఎరువు, పురుగు మందులుగా ఉపయోగించడం, పొలాలను దుక్కిదున్నడానికి ఎద్దులను ఉపయోగించడం వల్ల సేంద్రియ ఆహార ధాన్యాలు పండేవన్నారు. ఆవు పాలు, ఆవు నెయ్యి, ఆవు పెరుగు, ఆవు మూత్రం, ఆవు పేడతో కూడిన "పంచగవ్య" అనే గొప్ప ఔషదాన్ని "ధన్వంతరి" ఋషి తయారు చేసినట్లు చెబుతారన్నారు. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా కూడా 1998 నుండి ఒక మంచి కార్యక్రమంగా "పంచగవ్య" వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రారంభించిందని, వ్యాధుల నుండి మన రోగ నిరోధకత శక్తి, మన శ్రేయస్సు, మన జీవనోపాధి, సేంద్రియ, పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన, తక్కువ ధర, నాణ్యమైన దిగుబడి వ్యవసాయం, కాలుష్య రహిత వాతావరణం వంటివి చాలా వరకు మన పశువులపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. పాడి పరిశ్రమ దేశంలోని మహిళలకు దాదాపు 50శాతం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందన్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 18.8శాతం మంది ఉపాధిని కల్పిస్తుందని, ఇది గ్రామీణ సమాజంలో మూడింట రెండువంతుల మందికి జీవనోపాధి అన్నారు. ఆర్థిక వ్యవస్థలో పశుపోషణ జిడిపికి 25.6 శాతంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఒకటిగా ఉందన్నారు. భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో 3వస్థానం, పౌల్ట్రీ, మాంసం ఉత్పత్తిలో 6వ స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంపొందించటానికి, పాడి రైతులను స్వయం సమృద్ధి చేడటానికి, గ్రామీణ మహిళలతో నిర్వహించబడుతున్న పాల సహకార సంఘాలను ప్రోత్సహించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమూల్‌తో ఎంఓయు కుదుర్చుకున్నందుకు చాలా సంతోషిస్తున్నట్లు తెలిపారు. అలాగే టిటిడి ఆవు ఆధారిత సహజ వ్యవసాయానికి మద్దతు ఇస్తుందన్నారు. దేవతలకు నైవేద్యాలు, భక్తులకు ప్రసాదాలు తయారు చేయడంతో సహా దాని మొత్తం అవసరాల కోసం సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా టిటిడి చర్యలు చేపడుతుందన్నారు. ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవంలో 222 బివిఎస్సీ, 37 బి.టెక్ (డైరీ టెక్నాలజీ), 102 పి.జి., 5 పి.హెచ్.డి. డిగ్రీలతో పాటు ప్రతిభకనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు 35 బంగారు పతకాలు, 2 రజత పతకాలు, 1 క్యాష్ బహుమతి, అధ్యాపకులకు అవార్డులను అందించారు. ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయ స్నాతకోత్సవములో వి.సి. ప్రొఫెసర్ వి.పద్మనాభరెడ్డి, మేనేజ్మెంట్ బోర్డు సభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం ఎంతో రాజ్యాధికారం అంతే

## 'మనరాజ్యం' పార్టీ వ్యవస్థాపకులు దాసరి చెన్న కేశవులు

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్త** ఓటింగ్ శాతం ఎంతో అంతే రాజ్యాధికారం లక్ష్యంగా "మనరాజ్యం" పార్టీ పనిచేస్తుందని పార్టీ వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు దాసరి చెన్నకేశవులు అన్నారు. శనివారం గాంధీనగర్ జింఖనా గ్రౌండ్‌లో జరిగిన భారి బహిరంగ సభలో ఆయనమాట్లాడుతూ మనరాజ్యం పార్టీ అధికారంలోకి వస్తే సంపూర్ణంగా రాజ్యాంగ హక్కులను అమలు చేస్తామని అన్నారు. మన దేశంలో పేదవాళ్లు పేదవాళ్లుగా, ధనికులు ధనికులుగా ఉన్నారని, ఆంధ్రప్రదేశ్‌లో రెండు కుటుంబాలు అధికారం కోసం కొట్టుకుంటూ ఉంటే ఆ రెండు కులాలకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన సంక్షేమ పథకాలను రద్దు చేసి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 49వేల కోట్లు దారిమళ్లించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనన్నారు. 2024లో మన రాజ్యం స్థాపించడం ఖాయమని ఇదే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పూలే లక్ష్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

క్రైస్తవులపై దాడులు కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కాదని అది కుట్ర అని ఆయన అన్నారు.

మనరాజ్యం స్థాపన కోసం చిత్రం ట్రైలర్ విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు గర్నెపూడి బ్రహ్మయ్య, జాతీయ కార్యదర్శి లేగల సాయి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, జై ఆంధ్ర జై బాబు, డాక్టర్ విశ్వ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి ఆకారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ అంతర్ రాష్ట్ర బదలీలను నిర్వహించాలి: పీఆర్‌టీయూ టీఎస్

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు ఉద్యోగులు, ఉపాధ్యాయుల అంతర్ రాష్ట్ర బదలీలు జరగలేదని.. వెంటనే అంతర్ రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదలీలను చేపట్టాలని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజించబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు బదలీ కోరుకున్న ఉద్యోగులు గత 9 సంవత్సరాల నుంచి అనేక ప్రయత్నాలు చేస్తూ అంతర్ రాష్ట్ర ఉద్యోగ బదలీల కొరకు ఎదురు చూస్తున్నారని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రం విడిపోయి 9 సంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు తమకు అంతర్ రాష్ట్ర బదలీలు చేపట్టడం లేదని.. త్వరగా అంతర్ రాష్ట్ర బదలీలను చేపట్టేలా చూడాలని ఉద్యోగులు,

ఉపాధ్యాయులు తమ సంఘానికి విజ్ఞప్తి చేస్తున్నారని వారు తెలిపారు. అంతర్ రాష్ట్ర బదలీలకు సంబంధించి రాష్ట్రం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుతో మాట్లాడి ఉద్యో గులు, ఉపాధ్యాయుల అంతర్ రాష్ట్ర బదలీల సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతామని. తప్పకుండా అంతర్ రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదలీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆరోగ్య మహిళకు విశేష స్పందన

## 20 వారాల్లో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్

## ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదే శాల మేరకు ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. 20 వారాల్లో రాష్ట్రంలో 1.85 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలోనే లక్షణాల ఆధారంగా వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు. గడచిన 20 మంగళవారాల్లో మొత్తం 1,85,492 మంది మహిళలు స్క్రీనింగ్ పూర్తి చేసుకొని సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేయడం జరిగిందన్నారు. వారానికి సగటు ఓపీ 65 నమోదుకాగా.. క్లినిక్‌కు వచ్చిన 25 శాతం మంది మహిళలకు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవం అయిన మార్చి 8న తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళా క్లినిక్స్ ప్రారంభించగా, జూన్ 14 నుంచి మిగతా 9 జిల్లాల్లోని 172 కేంద్రాల్లో ప్రారంభమైంది. మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 272 ఆరోగ్య మహిళా క్లినిక్స్ సేవలందిస్తున్నాయి. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన క్లినిక్స్‌లో పూర్తిగా మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది ఉండి సేవలు అందిస్తారు. 8 రకాల వైద్య పరీక్షలను అందించడం జరుగుతుంది. వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేయడం, వైద్యం అందించడం జరుగుతంది. వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేయడం, వైద్యం అందించడంతోపాటు ఉన్నతస్థాయి వైద్యం అవసరం ఉన్న వారిని సమీపంలోని రిఫెరల్ సెంటర్ అయిన పెద్దాసుపత్రికి తీసుకెళ్లి వైద్యం, సేవలు అందేలా చూస్తున్నారు. మమ్మోగ్రాం, అల్ట్రాసౌండ్, కొలనోస్కోపీ, క్రియోథెరపీ, పాప్ స్మిమర్, బయాప్సీ వంటి పరీక్షలు అవసరమైన వారికి చేస్తున్నారు.

మహిళల సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మహిళ క్లినిక్స్ ప్రారంభించామని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్య బారిన పడుతుంటారని అన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకొని ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్య ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు చెప్పుకోవడం, ఇష్టం లేక కొందరు వ్యాధి లక్షణాలపై అవగాహన లేక మరికొందరు, వ్యయ ప్రయాసలు ఓర్చే పరిస్థితి లేక మరికొందరు ఇబ్బంది పడుతుంటారని అన్నారు. ఇప్పుడు అలాంటి వారు ఆరోగ్య మహిళా కేంద్రాలలకు వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పొందుతున్నారని మంత్రి తెలిపారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అమ లు చేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని.. మహిళలందరూ ఆరోగ్య మహిళా క్లినిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు.

# గుండ్లవాగు తూముల మరమ్మతుకు చర్యలు

## నీటిపారుదల శాఖ గోవిందరావుపేట డిఇఇ

**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి వద్ద నిర్మించిన గుండ్లవాగు ప్రాజెక్టు రెండు ప్రధాన కాలువల ద్వారా 4500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తున్నామని నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ వార్త జిల్లా ట్యాబ్లాయిడ్‌లో గుండ్ల వాగు తూములను సందర్శించి బిజెపి నాయకులు ఇచ్చిన వార్త కథనంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన సుధీర్ఘ వివరణ విడుదల చేశారు. గత సీజన్‌లో రైతుల పంటలు కాపాడటానికి గేట్స్‌కి అత్యవసరంగా వెల్డింగ్ చేయించామని నీరు లీకేజీ అనేది అవాస్తవం అని ఆయన అన్నారు. గుండ్లవాగు తూములను రిపేర్ చేయించడం కోసం మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారిని సంప్రదించడం జరిగిందని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెకానికల్ డివిజన్ వారు సిబ్బందితో పరిశీలించడం జరిగిందని తెలిపారు. గేట్‌లను పరిశీలించిన వారు గేట్‌లను పూర్తిగా రీ డిజైన్ చేయాల్సి ఉందని, వాటికోసం పాత గేట్ డ్రాయింగ్స్ పరిశీలించాల్సి ఉందని తెలియజేశారని పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ రీ ఆర్గనైజేషన్ తర్వాత డ్రాయింగ్స్ కొన్ని వేరే డివిజన్‌లు చేరడం వల్ల వాటిని పరిశీలిస్తున్నామని వివరించారు. గుండ్ల ప్రాజెక్టుకు ఉన్న రెండు కాలువలల్లో ఎడమ కాలువ 3000 ఎకరాల ఆయకట్టుతో 7 కి.మీ దూరం మరియు కుడి కాలువ ద్వారా 1500 ఎకరాల ఆయకట్టుకు 4 కి.మీ దూరం కలదని, మొత్తం రెండు కాలువల ద్వారా 4 వేల 500 ఎకరాల కు సాగునీరు అందిస్తున్నామని డీఈఈ వివరించారు.

# లైసెన్స్ లేకుండా ప్రమాదకర ఔషధాలు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు



లైసెన్స్ లేకుండా ప్రమాదకర ఔషధాలు విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితులు.

**హైదరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** మెడికల్ షాప్‌లలో విక్రయించాల్సిన ప్రమాకర ఔషధాలను ఇద్దరు వ్యక్తులు ఎలాంటి లైసెన్స్ లేకుండా ఒక ఆసుపత్రి సమీపం లో అమ్ముతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 29 లక్షల రూపాయలకు పైబడిన ఔషధాలు జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. కర్మాన్‌ఘాట్‌కు చెందిన పోకల రమేష్ (43) అనే వ్యక్తి రియల్ ఎస్టేట్‌లో మోసపోవడంతో తన బావమరిది అయిన పూర్ణచందర్‌తో కలిసి ప్రమాదకరమైన ఔషధాలను తమకు పరిచయం వున్న వారికి అమ్మాలని నిర్ణయించాడు. గతంలో పూర్ణ చందర్ కల్తీ కల్లులో వాడే అల్ప్రాజోలం అనే మాత్రలను అక్రమంగా విక్రయించిన కేసులో అరెస్టయ్యాడు. ఇతనికి ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో పలు ఔషధ విక్రయ సంస్థలతో పరిచయం వుంది. ఈ పరిచయం ద్వారా రమేష్ తన అనుచరుడైన పెద్ద అంబర్‌పేట్‌కు చెందిన బి.రాఘవ రెడ్డి (55)తో కలిసి మెడికల్ షాప్‌లలో మాత్రమే విక్రయించాల్సిన ఔషధాలను అక్రమంగా తమకు తెలిసిన వారికి అమ్మసాగారు. ఈ క్రమంలో వీరికి హైదరాబాద్‌కు చెందిన లక్ష్మణ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన నదీం, ఢిల్లీకి చెందిన అరుణ్ చౌదరిలు సహకరించారు. నదీం, అరుణ్ చౌదరిలు ఉత్తరప్రదేశ్, ఢిల్లీల నుంచి ఎలాంటి అనుమతులు, తగిన పత్రాలు లేకుండానే ప్రమాదకర ఔషధాలను రమేష్ బృందానికి అమ్మేవారు. కాగా వీరి గోల్‌మాల్ కార్యకలాపాలపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ, పశ్చిమ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలోని పోలీసు బృందం, డ్రగ్స్ కంట్రోల్ బోర్డు అధికారులతో కలిసి మలక్‌పేట్‌లోని ఓ ఆసుపత్రి వద్ద నిఘా వుంచగా రమేష్, రాఘవ రెడ్డిలు దొరికిపోయారు. మిగతా వారు పారిపో యారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు నిందితుల నుంచి 29 లక్షల 72 వేల 850 రూపాయల పలు రకాల ఔషధాలను జప్తు చేశారు.

# ములుగు కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే సీతక్క

**ములుగు, జూలై 22, ప్రభాతవార్త :** ఇటీవల నూతన జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క కలెక్టర్ కార్యాలయంలో మరా ్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను పుష్పగుచ ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాశ్, ములుగు ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండబోయిన రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు బోయిని రాజు,యూత్ కాంగ్రేస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను జయప్రదం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 22, ప్రభాతవార్త:** ఆగస్టు 7వ తేదీన తిరుపతిలో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం దోమలగూడలోని బీసీ భవన్‌లో మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి సారిగా విద్యారంగంలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తున్నట్లు అప్పటి వి.పి.సింగ్ ప్రభుత్వం ప్రకటించిన రోజైన ఆగస్ట్ 7ను బీసీ మండల్ డేగా వ్యవహరిస్తూ ప్రతి సంవత్సరం జరిగే మండల్‌డేను పురస్కరించుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలలో అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసారి అఖిల భారత జాతీయ 8వ మహాసభను తిరుపతిలో నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి అనేక అంశాలపై సమావేశం లో చర్చించటం జరుగుతుందని పేర్కొన్నారు. 29 రాష్ట్రాల నుండి వేలాది మంది బీసీలు ఈ మహాసభకు హాజరవుతారని వెల్లడించారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీకుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏసు దుర్గయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు మణిమంజరి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం, బీసీ జనసైన్యం అధ్యక్షులు సింగం నగేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, విద్యార్థి సంఘం నాయకులు రావులకోల్ నరేష్ ప్రజాపతి, నరసింహనాయక్, మాదేశి రాజేందర్, సమతాయాదవ్, తారకేశ్వరి, నాగరాజుగౌడ్, పాలకుర్తి కిరణ్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొల్లాపూర్ బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్,జులై 22 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నుంచి భారీగా శనివవారం కాంగ్రెస్‌లోకి నాయకు లు కార్యకర్తలు చేరినారు. మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు తరలి వచ్చినారు. జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీపన గండ్ల రైతు సమన్వయ సమితి అధ్య క్షుడు యెట్టం కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి, దేవినేనిపల్లి సర్పంచ్ కొండాల్‌రావు, బిఆర్ఎస్ మండల నాయకులు చిదంబర్‌రెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనపై దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి

## వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన నిరుద్యోగులు, ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ తెచ్చుకున్నారని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరవీరుల బలిదానాలపై ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన కెసిఆర్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకుంటున్నాడు. రెండోసారి అధికారంలోకి వచ్చినా కుక్కతోక వంకర అన్నట్లుగా కెసిఆర్ తన దుర్బుద్ధిని ప్రదర్శించారు. ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాల్లో మట్టికొట్టారు. తెలంగాణ ఏర్పడిన తొలి నాళ్లలో ఇంటికో ఉద్యోగమిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఊదరగొట్టే మాటలు మాట్లాడారన్నారు. తొమ్మిది సంవత్సరాలలో ఇంటికో ఉద్యోగం లేదు, నిరుద్యోగ భృతి లేదన్నారు. పైగా తన కుటుంబానికి మాత్రమే పదవులు అప్పగిస్తూ లెంగాణ తల్లికి తీరని అన్యాయం చేశారన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి లక్ష ఉద్యోగాలు భర్తీచేస్తామని చెబుతూ నిరుద్యోగులను నిండా ముంచుతున్నాడన్నారు. డిగ్రీలు, పీజీలు చదివిన యువతకు కొలువులు రాక, అప్పులు చేసి, ఆస్తులు అమ్మి కోచింగ్ సెంటర్‌లలో శిక్షణ పొందిన నిరుద్యోగులు కూడా లక్షల్లో ఉన్నా రన్నారు. వారందరి జీవితాలను బుగ్గిపాలు చేసిన పాపం కెసిఆర్‌దే అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయరా దొరా? అని ప్రశ్నించిన యువతపై అక్రమ కేసులను బనాయించిన ఘనత కూడా కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. కెసిఆర్ నియమించిన బిశ్వాల్ కమిటీ లక్షా 91వేల ఉద్యోగాలు ఖాళీగాఉన్నాయన్నారు.

## కోహ్లీని కలిసి డిసిల్వ తల్లి భావోద్వేగం

**ట్రినిడాడ్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీకి ప్రపంచ వ్యాప్తంగా కోట్లలో ఫ్యాన్స్ ఉన్నారు. కోహ్లీని చూసేందుకే ఫ్యాన్స్ ఎంతోమంది వస్తారు. వెస్టిండీస్‌లోపర్యటిస్తున్న భారత్‌జట్టులో కోహ్లీని కలిసేందుకు వెస్టిండీస్ వికెట్‌కీపర్ తల్లి వచ్చి ఒక్కసారిగా ఉబ్బితబ్బిబ్బయిపోయింది. రెండో రోజు ఆటపూర్తయిన తర్వాత భారత ఆటగాళ్లు హోటల్‌కు వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా డిలిల్వా తల్లి కోహ్లీని కలిసారు. చాలాసేపటినుంచి విరాట్‌ను కలిసేందుకు ఎదురుచూసిన ఆమె కోహ్లీనిచూడగడానే భావోద్వేగానికి లోనయింది.

వికెట్‌కీపర్ డిసిల్వ తల్లి కూడా కోహ్లీకి వీరాభిమాని. డిసిల్వ మాట్లాడుతూ మా అమ్మ విరాట్‌నుచూసేందుకు మ్యాచ్‌కు వస్తున్నానని చెప్పింది. ఒక్కసారిగా షాక్‌అయ్యానని కానీ మా అమ్మ విరాట్‌ను చూసేందుకు వస్తున్నదనిగుర్తించినట్లు డిసిల్వా చెప్పాడు. కోహ్లీ రెండో రోజు మ్యాచ్‌ముగిసిన



తర్వాత హోటల్‌కువెళుతుండగానే డీసిల్వ తల్లికనిపించింది. ఆమెను చూడగానే కోహ్లీ ఆమెను హత్తుకుని ఆత్మీయంగా మాట్లాడాడు. విరాట్‌ను హత్తుకుని డిసిల్వ తల్లి ఒకింత భావోద్వేగానికి గురయింది.

ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. తాను కోహ్లీని చూసేందుకు ఇక్కడకు వచ్చానని, ఆతడిని కలవడం ఇదే మొదటిసారి అని మంచి మనసున్న వ్యక్తి అని నా కొడుకు డిసిల్వ కూడా విరాట్‌నుంచే నేర్చుకుంటాడని ఆమె ఆకాంక్షించింది.

## ఆట



## డ్రాగా ముగిసిన మహిళల వన్డేసిరీస్

**మీర్పూర్:** బంగ్లాదేశ్‌లోపర్యటిసుప్తన్న భారత మహిళల జట్టు గెలిచే మ్యాచ్‌లో బోల్తాపడింది. సిరీస్‌ను గెలిచేచోట మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో డ్రాగా ముగించింది. ఆ స్థాయికి తగిన ప్రదర్శన చేయలేక వన్డే సిరీస్‌ను గెలవలేకపోయింది. వంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్ మూడో వన్డేలో స్వల్పలక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. చివరిలో స్వల్ప వ్యవధిలోనే వికెట్లు కోల్పోయి విజయానికి అడుగుదూరంలో నిలిచి మ్యాచ్‌ను టై చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 225 పరుగులుచేసింది. ఆ ఓపెనర్ ఫర్జానా హక్ 107, మరో ఓపెనర్ షమీమా సుల్తానా 52 అర్ధసెంచరీతోరాణించారు. భారత బౌలర్లలో స్నేహ్‌రాణా రెండు, దేవికా వైద్య ఒక వికెట్‌తీసారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. 32 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయింది. ఈదశలో స్మృతి మంధాన 59, హర్లీన్ డియోల్ 77 పరుగులతో రాణించింది. ఇద్దరూ మూడో వికెట్‌కు 107 పరుగులుజోడించారు. జట్టుస్కోరు 139 వద్ద మూడో వికెట్‌గా మందాన వెనుదిరిగింది. ఆ తర్వాత వచ్చిన హర్మన్‌ప్రీత్‌కౌర్ 14పరుగులేచేసి క్రీజును వదిలింది. అయితే టీమిండియా స్కోరు 171/4గా ఉన్న సమయంలో వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. అప్పటికే భారత జట్టు విజయానికి కావాల్సింది 55 పరుగులే. అయితే వర్షం తర్వాత మ్యాచ్‌లో వరుస వికెట్లు నష్టపోయింది. తొమ్మిది ఫోర్లతో 77 పరుగులుచేసిన హర్లీన్ డియోల్ జట్టు స్కోరు 191 వద్ద రనౌట్ అయింది. ఆవెంటనే దీప్తిశర్మ కూడా పెవిలియన్ బాటపట్టింది. 46 ఓవర్లుముగిసేసరికి భారత్ 216/6తో నిలిచింది. ఆ నాలుగు వికెట్లు చేతిలో ఉండటం విజయానికి కావాల్సింది పది పరుగులేకావడం క్రీజులో జెమీమా రోడ్రిగ్స్ ఉండటంతో శిబిరం విజయంపై ధీమా ఉంది. కానీ ఈదశలో బంగ్లాదేశ్ అద్భుతంగా పుంజుకుంది. రబేయా ఖాన్‌వేసిన 47వ చివరి బంతికి అమంజోత్‌కౌర్ పది పరుగులతో ఔట్ అయింది. నహీదా అక్తర్‌వేసిన తర్వాత ఓవర్‌లో స్నేహ్‌రాణా, దేవికా వైద్య డకౌట్ అయ్యారు. మ్యాచ్ ఆతిథ్య బంగ్లాదేశ్ చేతికి వెళ్లిపోయింది. 217 పరుగులకు టీమిండియా 9 వికెట్లు నష్టపోయింది. విజయానికి మూడు పరుగులు అవసరం కాగా తొలిరెండు బంతులకు రెండు సింగిల్స్ వచ్చాయి. మూడో బంతికి మేఘనా క్యాచౌట్ కావడంతో బంగ్లాదేశ్‌చేసిన 225 పరుగులవద్దే భారత్ ఆలౌట్ అయింది. 34 పరుగుల వ్యవధిలోనే చివరికి ఆరువికెట్లు నష్టపోయింది. ఈమ్యాచ్‌ను వన్డేసిరీస్‌ను గెలిచే ఛాన్స్ వదులుకోవాల్సి వచ్చింది. సూపర్‌ఓవర్ లేకుండానే అంపైర్లు మ్యాచ్‌ను టైగా ప్రకటించారు. టి20 సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న భారత వమిళాజట్టు వన్డేసిరీస్‌ను 1-1తో డ్రాచేసుకుంది.

### ఎమర్జింగ్ ఆసియా టోర్నీలో

## పాక్ వర్సెస్ భారత్ ఫైనల్స్



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియా కప్‌ఓ 2023 సెమీఫైనల్‌లో గెలిచి భారత్‌ఏజట్టు ఫైనల్‌కు వచ్చింది. ఈటోర్నీలో సెమీఫైనల్ మ్యాచ్‌తో కలిసి నాలుగు మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించింది. తొలిమ్యాచ్‌లో యుఎఇపై ఎనిమిదివికెట్లు, రెండో మ్యాచ్‌లో నేపాల్‌పై తొమ్మిది వకిఎట్లతేడాతో గెలిచింది. లీగ్‌దశలో చివరిదైన మూడో మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింద. ఆ తాజాగా జరిగినసెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది. ఇపుడు కొలంబో వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను 51 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన బంగ్లాఏజట్టు భారత్‌ను బ్యాటింగ్‌కు పిలిచింది. గత మ్యాచ్‌లో అజేయ సెంచరీతోమెరిసిన సాయిసుదర్శన్ బ్యాటింగ్‌ను ప్రారంభించి అదే ర్యాలీ కొనసాగించలేక పోయాడు. జట్టుస్కోరు 29పరుగులవద్దనే సాయిఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ 34 పరుగులతో పర్వాలేదనిపించాడు. అయితే తర్వాత వచ్చిన బ్యాటర్లలో కెప్టెన్‌యశ్‌ధుల్‌మినహా 667 పసరుగులు చేసాడు. ఆతడు మినహా ఎవ్వరూ రాణించలేకపోయారు. లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ జట్టు తనసత్తాఉ చూపించలేకపోయింది. 34.2 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌట్ అయింది. అర్ధసెంచరీతోరాణించిన ఏజట్టు కప్టెన్ యశ్‌ధుల్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది.



## రీఎంట్రీకి సిద్ధమవుతున్న క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయి రికవరీ అవుతున్న కీలక ఆటగాళ్ల మెడికల్ ఫిట్‌నెస్ అప్‌డేట్‌ను బిసిసిఐ సేకరించింది. జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎల్‌రాహురల్, శ్రేయస్ అయ్యర్, రిషబ్‌పంత్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించింది. బుమ్రా, ప్రసిద్‌లు పూర్తిగా కోలుకున్నారని, బౌలింగ్‌కూడా ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. బెంగళూరులోని ఎన్సీయే మెడికల్ టీమ్ వీరి ఫిట్‌నెస్‌ను నిర్ధారిస్తుందని బిసిసిఐ తెలిపింది. గత ఏడాది డిసెంబరులో రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ ప్రస్తుతం రికవరీ అవుతున్నాడు. 8నెలలుగా క్రికెట్‌కు దూరం అయిన పంత్ ఇపుడు వేగంగా కోలుకుంటున్నాడు. ఎన్సీయేలోని క్రికెట్ అకాడమీలో ఉన్న 25 ఏళ్ల పంత్ బ్యాటింగ్ వికెట్‌కీపింగ్‌చేస్తున్నట్లు తెలిపింది. ఆతని కోసం ప్రత్యేకంగా సిద్ధంచేసిన స్ట్రెంత్, ఫ్లెక్సిబిలిటీ, రన్నింగ్‌ప్రోగ్రామ్‌ను పంత్ ఫాలో అవుతున్నాడు. ప్రపంచకప్‌నాటికి మైదానంలోకి రాగలడా అన్నదే సందేహం. ఇక పేస్ హార్స్‌గా పేరున్న బుమ్రా పూర్తిగా కోలుకున్నట్లేనని బిసిసిఐ చెపుతోంది. రోజుకు ఎనిమిదినుంచి పది ఓవర్లుప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది. ఐర్లాండ్ సిరీస్‌నాటికి బుమ్రాను సిద్ధంచేయాలనిచూస్తోంది. తొడకండరాలగాయంతో ఐపిఎల్ సీజన్‌నుంచి వెళ్లిపోయిన కెఎల్‌రాహుల్ సర్జరీ తర్వాత ఇపుడు ఎన్సీయేలో ఉన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేస్తున్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో రాహుల్ అవసరం ఎక్కువ ఉన్నందునఆతడి ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టింది. ఇక బుమ్రాతోపాటు ప్రసిద్‌కృష్ణ కూడా పూర్తిస్థాయిలో కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బౌలింగ్‌ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపింది.

## రెండోటెస్ట్ మూడోరోజు వర్షం అంతరాయం

### 352 పరుగుల ఆధిక్యంతో టీమిండియా

**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్‌తోజరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్‌మూడో రోజుకు వర్షం అంతరాయం కలిగించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరకుగులకు ఆలౌట్ అయింద. ఆ దీనితో ఆతిథ్య జగ్టు బ్యాటింగ్‌కు దిగింద. ఆ ఓవర్‌నైట్ స్కోరు 86/1తో మూడోరోజు ఆటను కొనసాగించింది. క్రీజులో బ్రాత్‌వైట్(37) మెకంజీ(14)పరుగులతో క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం విండీస్ 352 పరుగుల వెనుకంజలో ఉంది. ఉనద్కత్ బౌలింగ్‌లో విజృంభిస్తున్నాడు. విండీస్ బ్యాటింగ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు 20నిమిషాలు ముందుగానే లంచ్‌బ్రేక్‌ప్రకటించారు. మెకంజీ ఔట్ అయిన సమయంలోనే వర్షం రావడంతో ఆటగాళ్లు మైదానం వీడారు. ప్రస్తుతం ఆతిథ్యజట్టు రెండు వకిఎట్ల నష్టానికి 117 పరుగులుచేసింది. 321 పరుగులు వెనుకంజలో ఉంది. అరంగేట్రం మ్యాచ్‌లోనే ముకేశ్‌కు తొలి వికెట్ దక్కింది. 14 పరుగుల వ్యక్తిగత ఓవర్‌నైట్‌స్కోరుతో బ్యాటింగ్‌చేస్తున్న మెకంజీ 32 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. ముకేష్ వేసిన 52వ ఓవర్‌లో నాలుగోబంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌కు క్యాచౌట్ అయ్యాడు. ముకేష్‌కుమార్ వేసిన 48వ ఓవర్ మెయిడిన్ అయింది. 49వ ఓవర్‌లో సిరాజ్‌వేసిన బంతి నోబాల్ కావడంతో అదనంగా నాలుగు పరుగులొచ్చాయి.

## గరిష్టస్థాయికి బియ్యం ధరలు

**న్యూఢిల్లీ, జులై 22:** ప్రపంచంలో అతిపెద్ద బియ్యం సరఫరాదారుగా ఉన్న భారత్ పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచేందుకు ఎగుమతులను నిషేధించింది. ఈ కారణంగా ప్రపంచంలోని చాలా దేశాల్లో బియ్యం ధరలు ఆకాశాన్నంటాయి. ముఖ్యంగా అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఈ ప్రభావానికి గురయ్యాయి. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో 40శాతం వాటా కలిగి ఉన్న ఇండియా ఎగుమతులను నిలిపివేయడంతో ధరలు గరిష్టస్థాయికి చేరాయి. ఒక మెట్రిక్ టన్ను ధరలు కనిష్టంగా 50 డాలర్లు నుంచి 100 డాలర్లు ఎక్కువ ఉండవచ్చని సింగపూర్‌కు చెందిన అంతర్జాతీయ వ్యాపార సంస్థల్లో ఒక వ్యాపారి వెల్లడించారు. కాగా ఈ ధరలు ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది ముమ్మందు తెలియాల్సి ఉందని మరొకరు అభిప్రాయపడ్డారు. బియ్యం ఎగుమతులను నిషేధించాలని భారతదేశం తీసుకున్న నిర్ణయం ప్రపంచ గోధుమ మార్కెట్‌లో బలమైన లాభాలను తీసుకువస్తోంది. ఈ కారణంగానే గోధుమ ధరలు కూడా ఈ వారంలో 10 శాతం కంటే ఎక్కువ పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచంలోని దాదాపు 3 మిలియన్‌ల కంటే ఎక్కువ మంది వరి మీద ఆధారపడి జీవిస్తున్నారు. సుమారు 90 శాతం నీటి ఆధారంగా పెరిగే ఈ పంట దాదాపు ఎక్కువ భాగం ఆసియా ఖండంలో ఉత్పత్తవుతుంది. ఇక ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఎగుమతిదారు అయిన థాయ్‌లాండ్, కొత్త ఒప్పందాలపై సంతకం చేయడానికి ముందు ధరలను తెలుసుకోవడానికి సరఫరాదారులు వేచి ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే చాలా దేశాల్లో బియ్యం ధరలు అమాంతం పెరుగుతున్నాయి. వియాత్నం, సింగపూర్ వంటి దేశాల్లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.



## గూగుల్ ఉద్యోగుల జీతాల జాబితా లీక్ !

**వాషింగ్టన్, జులై 22:** ప్రపంచంలో ఎక్కువ శాలరీలు అందిస్తున్న సంస్థల్లో ఒకటి గూగుల్. చాలా మందికి ఈ విషయం తెలిసే ఉంటుంది. అయితే ఇప్పుడు తాజాగా లీక్ అయిన ఒక డేటా ప్రకారం, గూగుల్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్యాకేజ్ వంటి వివరాలు వెల్లడయ్యాయి. దీని గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం. నివేదిక ప్రకారం సంస్థ తన ఉద్యోగుల సగటు వేతనం 2022లో సుమారు 2,79,802 డాలర్లు అని తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఒక్కో ఉద్యోగి సుమారు రూ.2.30 కోట్లు వేతనంగా పొందుతున్నట్లు తెలిసింది. అదే సమయంలో 2022లో గరిష్ట ప్రాథమిక జీతం 7,18,000 డాలర్లుగా ఉంది. ఇండియన్ కరెన్సీ ప్రకారం ఇది సుమారు రూ.5.90 కోట్లు. అంటే ఉద్యోగి గరిష్ట వార్షిక వేతనం సుమారు రూ.6 కోట్లు వరకు ఉంటుంది. గూగుల్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఎక్కువ జీతం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఇంజినీరింగ్ మేనేజర్, డైరెక్ట్ సేల్స్ ఇలా మొదలన వారు ఉన్నారు. ఎక్కువ శాలరీ తీసుకున్న ఉద్యోగులు ఇంజినీరింగ్ మేనేజర్ రూ.3.28 కోట్లు, ఎంటర్‌ప్రైజ్ డైరెక్ట్ సేల్స్ రూ.3.09కోట్లు, లీగల్ కార్పొరేషన్ కౌన్సిల్ రూ.2.62 కోట్లు, సేల్స్ స్ట్రాటజీ రూ.2.62 కోట్లు, యుఎక్స్ డిజైన్ రూ.2.58 కోట్లు, గవర్నమెంట్ అఫైర్స్ అండ్ పబ్లిక్ పాలసీ రూ.2.56 కోట్లు, రీసర్చ్ సైంటిస్ట్ రూ.2.53 కోట్లు, క్లౌడ్ సేల్స్ రూ.2.47కోట్లు, ప్రోగ్రాం మేనేజర్ రూ.2.46 కోట్లుగా ఉన్నాయి.




## రెండేళ్లలో ఇథనాల్ కలిసిన పెట్రోల్: ప్రధాని



**గోవా, జులై 22:** భారత్ ఈ యేడాది నుంచి 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను విడుదల చేయడం ప్రారంభించిందని, 2025 నాటికి దేశం మొత్తానికి అందుబాటులోకి తేవడమే తమ లక్ష్యం అని ప్రధాని నరేంద్రమోడీ శనివారం తెలిపారు. గోవాలో జరిగిన జి20 ఎనర్జీ. మినిస్టీరియల్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. సాంకేతిక అంతరాలను తగ్గించి, ఇంధన భద్రతను ప్రోత్సహించడంతో పాటు సరఫరా మార్గాలను మరింత మెరుగుపరచాలని మోడీ అన్నారు. గత 9 సంవత్సరాలలో 190 మిలియన్లకు పైగా కుటుంబాలను ఎల్‌పిజితో అనుసంధానం చేశాము. 2015లో ఎల్‌ఇడి లైట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశాం. సౌర, పవన విద్యుత్‌లో గ్లోబల్ లీడర్‌గా భారతదేశం ఉంది అని ప్రధాని మోడీ అన్నారు. ఈ నెల ప్రారంభంలో కేంద్ర పెట్రోలియం మంత్రి హార్‌దీప్ సింగ్ పూరి కూడా 2025 నాటికి దేశం మొత్తం ఈ20 పెట్రోల్‌ను రిటైల్ చేసే ప్రత్యేక ఇంధన స్టేషన్‌లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ20 ఇంధనం అనేది పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలిగి ఉండే మిశ్రమం. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం 2013-14లో 1.53 శాతం నుంచి మార్చి 2023 నాటికి 11.2 శాతానికి పెరిగిందని హార్‌దీప్ సింగ్ అన్నారు.

## భారత్ కంపెనీల్లో తగ్గిన పిఇ పెట్టుబడులు

**ముంబై, జులై 22:** భారత్ కంపెనీల్లో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ కేపిటల్ పెట్టుబడులు (పిఇ, విసి) ప్రస్తుత యేడాది తొలి ఆరు నెలల్లో 23శాతం మేర తగ్గి 27.5 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. విలువపరంగా చూస్తే గతేడాది ద్వితీయ ఆరు నెలల కాలంలోని పెట్టుబడులు 20.6 బిలియన్ డాలర్లతో పోలిస్తే 33శాతం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది తొలి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడులు 35.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వివరాలను పరిశ్రమ మండలి అయిన ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేటివ్ కేపిటల్ అసోసియేషన్ (ఎవిసిఎ), కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా విడుదల చేశాయి. ఈ యేడాది మొదటి ఆరు నెలల్లో పిఇ, విసి పెట్టుబడుల లావాదేవీలు క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే సంఖ్యాపరంగా 44 శాతం తగ్గాయి. మొత్తం 427 లావాదేవీలు నమోదయ్యాయి. మొత్తం మీద పిఇ, విసి పెట్టుబ డుల ధోరణి సానుకూలంగానే ఉందని, ముఖ్యంగా స్టార్టప్‌ల్లోకి పెట్టుబడులు తగ్గినట్లు ఇవై పార్ట్‌నర్ వివేక్ సోని తెలిపారు. పిఇ, విసి సంస్థలు ఈయేడాది ఆరు నెలల్లో 10.2 బిలియన్ డాలర్లను సమీకరించాయి. ఇది రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులకు మద్దతుగా నిలుస్తుందని ఈ నివేదిక తెలిపింది. నెలవారీగా చూస్తే పిఇ, విసి పెట్టుబడుల విలువ జూన్‌లో 3.1బిలియన్




## ఇన్ఫోసిస్‌పై జీతాలు, లేఆఫ్‌ల ఎఫెక్ట్!

**ముంబై, జులై 22:** కరోనా మహమ్మారి భారతదేశంలో వ్యాపించినప్పటి నుంచి ఐటి పరిశ్రమ ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంది. ఈ ప్రభావం ఇప్పటికి కూడా అలాగే ఉండడం విశేషం. కొన్ని కంపెనీలు ఇప్పటికీ తమ ఉద్యోగుల వేతనాలను పెంచకపోగా, మరికొన్ని సంస్థలు ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. తాజాగా 'ఇన్ఫోసిస్' ఈ ఆర్థిక సంవత్సరం త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఇందులో చాలా మంది ఎంప్లాయీస్ సంస్థను వీడి వెళ్లినట్లు తెలిసింది. నిజానికి కరోనా తగ్గుముఖం పట్టిన తర్వాత ఐటి సంస్థలు కొంత ఊపిరి పీల్చుకోగలుగుతున్నాయి. ఈ కారణంగానే స్వల్ప లాభాలను పొందగలుగుతున్నాయి. ఇన్ఫోసిస్ నికర లాభం, ఆదాయం వంటివి మునుపటి కంటే కూడా కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ 2023 ఏప్రిల్-జూన్ సమయంలో ఏకంగా 6.940 మంది ఉద్యోగులు కంపెనీ నుంచి వెళ్లినట్లు నివేదికలు చెబుతున్నాయి. కాగా ప్రస్తుతం సంస్థలో 3,36,294 మంది ఉన్నట్లు తెలిసింది.

## వాణిజ్యం

## నాలుగో వారంలోనూ పెరిగిన చమురు ధరలు

**న్యూఢిల్లీ, జులై 22:** చమురు ధరలు 2శాతం పెరిగి వరుసగా నాలుగో వారంలో లాభాలను నమోదు చేశాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర 1.8శాతం పెరిగి బ్యారెల్ 81.07 డాలర్ల వద్ద స్థిరపడింది. దీంతో వారానికి 1.2శాతం లాభాన్ని నమోదు చేసింది. అయితే రాబోయే నెలల్లో చమురు సరఫరా పరంగా తీవ్ర కొరతను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రైస్ ఫ్యూచర్ గ్రూప్ విశ్లేషకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా సముద్ర కారిడార్ ఒప్పందం నుంచి రష్యా వైదొలిగినప్పటి నుంచి సరఫరా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికే ఆహార ఎగుమతుల విషయంలో విపత్కర పరిస్థితులు వచ్చే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ధాన్యం మార్కెట్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇది చమురు ఉత్పత్తులతో మిళితం చేయబడిన ఇథనాల్, జీవ ఇంధనాల సరఫరాను దెబ్బతీస్తుంది. రష్యా గ్రెయిన్ కారిడార్‌ను మూసివేయడం వల్ల చమురు, ఇతర వస్తువుల ఎగుమతులకు ప్రమాదాలు పెరుగుతాయని కూడా అన్నారు.



## 30 బీమా కంపెనీలపై ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ దర్యాప్తు

**న్యూఢిల్లీ, జులై 22:** ఇటీవల గుజరాత్‌లో బయటపడిన జీఎస్‌టి రిజిస్ట్రేషన్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో వేలాదిమంది అక్రమంగా ఐటి రిఫండ్ పొందినట్లు ఆదాయ శాఖ అధికారులు గుర్తించారు. తాజాగా మరో భారీ పన్ను ఎగవేతను గుర్తించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) ప్రకటించింది. దేశంలో ఆపరేట్ చేయపడుతున్న 30 కంపెనీలపైన విచారణ జరుగుతున్నట్లు డిజిజిఐ అధికారి ఒకరు తెలిపారు. ఇవికాక ఇప్పటివరకు సుమారు 11,140 అక్రమ జీఎస్‌టి రిజిస్ట్రేషన్స్ గుర్తించినట్లు, వాటిపై చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. మొత్తం 60వేల ఎంటిటిలకు ఈ స్కాంలో భాగమైనట్లు చెప్పారు. తమ దర్యాప్తులో 15వేల కోట్ల బోగస్ క్లైమ్స్ కూడా గుర్తించినట్లు పేర్కొన్నారు.

బీమా కంపెనీలపై డిజిజిఐ విచారణ జరుపుతోంది. వాటిలో 15 సంస్థల్లో ఇప్పటికే దర్యాప్తు పూర్తిచేసింది. అయితే ఇటీవల వరకు జరిపిన ఇన్వెస్టిగేషన్లో దాదాపు 3,500 కోట్ల మేర ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ వ్యత్యాసాన్ని గుర్తించినట్లు పేర్కొంది. మిగిలిన 15 కంపెనీలకు నోటీసులు పంపే పనిలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ సహా 15 కంపెనీలు 2,350 కోట్లు జీఎస్‌టి ఎగవేసినట్లు నివేదించింది. వీటి నుంచి 700 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది. ఈ అవకతవకల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థలు కూడా ఉన్నట్లు పేర్కొంది. అయితే వాటి పేరును మాత్రం వెల్లడించలేదు. జీఎస్‌టి ఎగవేత విషయంలో దాదాపు 6 ఆన్‌లైన్ గేమ్




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14